
కీర్తనలు

# రామ భజనామృతము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్ధికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్ధులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖



మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

This book is published with the Financial Assistance of
TIRUMALA TIRUPATI DEVASTHANAMS
under their scheme aid to publish religious books



# శ్రీరామ భజనామృతము

శ్రీమతి చలువాది సరోజినిరత్నం

# శ్రీ రామ భజనామృతము

# SRIRAMA BHAJANAMRUTHAM

రచన : శ్రీమతి చలువాది సరోజిని రత్నం

Authoress : Smt. CHALUVADI SAROJINI RATNAM

ముఖచిత్రంలో :

రచయిత్రి ప్రతిదినం పూజించు పంచలోహ విగ్రహములు:

శ్రీరాముడు, సీత లక్ష్మణుడు, హనుమంతుడు.

ప్రచురణ : ఆగస్టు, 1988

Publicatfon : AUGUST, 1988

ప్రతులు : 1000

సర్వస్వామ్యములు : రచయిత్రివి

ప్రతులకు (For Copies) :

Smt. C. SAROJINI RATNAM
C/o. Dr. C. V. S. Ratnam and Associates (P) Ltd.,
Room 309, III Floor, Blue Cross Chambers,
No. 11, Infantry Road Cross,
BANGALORE - 560 001, INDIA.

వెల : Rs. : 10/-
U. S. DOLLARS : 3 .$

ముద్రణ : VASAVI PRINTERS
TENALI - 522 201 A. P. India.



అంకితము :

మా జలపేట్ల శ్రీరాములవారికి

## ఒక మాట.....

### శ్రీ రామ భజనామృతము

శ్రీరాముని భజించి తరించిన వ్యక్తులు ఎందరో ఉన్నారు. ఆ భజన లోని అమృతము అటువంటిది. అది ఏ విధంగా ఉంటుందో వారికి ఫలితమేమిటి అనే అభిలాష ఆలోచన అందరికీ ఉంటుంది. ఆ అమృతాన్ని మాకందించు ఔదార్యమే పట్టుదల పట్టితే చాలా ఆనందదాయకమైనది. ఈ భజనామృతములో దొరికే ఆనందం శాంతి మరి ఎక్కడ దొరుకును! శ్రీ.రామ నామ మహిమ అటువంటిది. రామ నామము స్మరించి స్మరించి స్మరించాలనే ఉంటుంది.

శ్రీరాముని భజించి కీర్తించి ఆయన గుణ గణముల పొగడి స్మరించి నర్తనచేసి చేతనైన విధములుగా శ్రీరాముని తలచి పొందే ఆనందం వర్ణించుట కష్టము. శ్రీరాముని స్మరించుటకు ఈ భజనలు మూలాధారము. రాగతాళములతో భజనలు పాడిన ఇంకా పాడాలని ఉంటుంది. శ్రీరామ స్మరణ ఎన్నో సార్లు చేయ గలుగుదాము. శ్రీరామ స్మరణ చేయగా చేయగా కలిగే ఆనందమే ఈ అమృతము.

ఈ భజనలలో రామాయణము లోని సన్నివేశాలు ఎన్నో వర్ణించబడినవి. కౌసల్య శ్రీ.రాముని పుట్టు బిడ్డగా పొందిన భాగ్యము ఎంతో ఆనందమైనది. దశరథునికి తక్కువ ఆనందమేమీ లేదు.

శ్రీరామచంద్రుడు సత్యపాలుడైనాడు. ఈ విధముగా స్వామి ఎంత మంచికి ఆనందపడుతాడు! భక్తపాలుడై కరుణాకటాక్షుడై సత్యస్థాపన చేసి అందరి మనస్సులను మారగొట్టినాడు శ్రీరాముడు. సీతారాములకు లాలిపాటలు ఉన్నవి. ఈ పుస్తకములో మంగళ హారతులు ఉన్నవి. హనుమంతునికి శ్రీరామునిపై ఉండు భక్తి ఎన్నోవిధములుగా వర్ణించబడినది. శబరమ్మ, గుహరాజు, విభీషణుడు, చిన్న ఉడుత, పక్షులు, క్రిమి కీటకాలు, ప్రపంచములో అన్ని జీవులు శ్రీరాముని భజించినట్లుగా వర్ణించబడినవి. ప్రతి భజనలోను భక్తి భావము నిండి ఉన్నది భక్తితో శ్రీరాముని భజించిన కలు ఆనందమే అమృతము.

ఈ భజనలు శ్రీరామచంద్రుడు వ్రాయించినవి, ఇప్పటికి 1200 అయినవి. ఈ పుస్తకములో 501 మాత్రమే ఉన్నవి. నా రాముడు వ్రాయించేవరకు వ్రాస్తాను వీటిని అందరూ పాడి శ్రీరాముని కృపతో కృతార్థులు కావాలని నా ఆశ. శ్రీరామచంద్రుడు ఇచ్చిన శక్తితో వ్రాయబడినది ఈ భజనామృతము.

నాకు అన్నివిధాల ప్రోత్సాహమిచ్చినవారు నా భర్త
శ్రీ చలువాది సుబ్బరత్నం గారు
వారికి నా హృదయపూర్వక అనేక నమస్కారములు

డాక్టరు K. రాజారాం వారి తండ్రి డాక్టరు N. కృష్ణస్వామి గార్లు నన్ను ఇంకా ఇంకా వ్రాయుమని ఉత్సాహ పరచినారు. వీరు మా వైద్యులు. వీరితో సరదాగా రెండు భజనలు చదివి వినిపించాను చాలా ఆనందపడి చాలా పాటలకు రాగాలువేసి పాడారు వీరికి నా హృదయపూర్వక అభినందనలు.

ఈ పుస్తకానికి బొమ్మలువేసి అందముగా దిద్దిన
నా కుమార్తె చి॥ పసుమర్తి శోభారాణికి నా ఆశీర్వచనములు

శ్రీ N.C. మూర్తిగారు నా భజనలు చదివి 100 భజనలకు రాగ తాళములమర్చి శ్రీరామనవమి పండుగలోను ఇంకా కొన్నిచోట్ల పాడి ప్రేక్షకులను ఆనందపరచినారు వీరికి ఆనందం తెలియపరుస్తూ నమస్కారములు.

ఈ భజనామృతము పూర్తిగా చదివి వాటిలోని అమృతాన్ని మారగాని ఆనందపడి వాటికి మెరుగులుదిద్దిన వారు శ్రీ వెన్నాప్రగడ తిరుపతిరావు గారు. వీరు ఈ పుస్తకాన్ని అందరికి పరిచయము చేసి నారు. వీరికి నా కృతజ్ఞతలు.

శ్రీమతి జ. వీణాదేవిగారు శ్రీరామ భజనామృతమును పూర్తిగా చదివి ఈ గ్రంధాన్ని భక్తులకు మార్గదర్శిగా ఆనందపడినారు. వీరికి నా హృదయపూర్వక అభినందనములు.

ఈ పుస్తకానికి ఆర్థిక సహాయము చేసిన శ్రీ తిరుమల-తిరుపతి దేవస్థానమువారికి నా కృతజ్ఞతలు.

అందంగా ఈ పుస్తకాన్ని రూపొందించిన శ్రీ వాసవి ప్రింటర్స్ తెనాలి వారికి నా ధన్యవాదాలు.

వెంగుళూరు
అగస్టు 1988

చలువాది సరోజినిరత్నం

## వాచవి.....

"శ్రీరామానంద మోక్ష మార్గం" అనే లఘుగీతి కావ్య రచయిత్రిగా ఆంధ్రసాహితీ లోకానికి పూర్వ పరిచితురాలైన శ్రీమతి వలువాది సరోజినీ రత్నంగారు, ఇప్పుడు "శ్రీరామ భజనామృతం" ద్వారా వాగ్గేయకారిణిగా తమ స్థానాన్ని పునర్నవీకరించు కొంటున్నారు

వాగ్గేయ కారులందరి లోనూ సాధారణంగా సంగీతం, సాహిత్యం, భక్తి అనే దివ్యస్రవంతుల త్రివేణి సంగమం కనిపిస్తూఉంటుంది శాస్త్రీయములైన సంగీత సాహిత్యాల్లో ఈ రచయిత్రికి అంతగా ప్రవేశం లేదనే చెప్పాలి, ఐనా అశిక్షితమూ, సహజ సంప్రాప్తమూ అయిన సంగీత సాహిత్య ప్రతిభ ఈమె గారి రచనలో గుర్తించగల వారికి ఎంతోకొంత కనిపించకపోదు. ఇకపోతే ఈమెగారి రచనల్లో ప్రధానంగా కనిపించేది భక్తి. రామనామం పట్ల ఈమెగారికి గల భక్తి సంగీత సాహిత్య శక్తులకు మించినదిగా వ్యక్తమవు తున్నది. రామనామ సంకీర్తన ఈమె గారికి ఉచ్ఛ్వాస నిశ్వాసాలలాగే సహజంగానూ నిరంతరాయం గానూ సాగుతూఉండే జీవన వ్యాపారం, కనుకనే రామభజన కీర్తన ఈమె గారి హృదయ సరోజం నుండి పరిమళంలాగా అప్రయత్నంగానే ఆవిష్కృతమవుతూ ఉంటుంది,

అందుచేతనే పలికించెడువాడు రామప్రభువు, అని ఈమెగారి నమ్మకం. ఆహార నిద్రల లాగే రామనామ కీర్తన ఈమె గారికి నిత్య జీవన చర్యల్లో ఒకటై పోయింది. ఆ విధంగా ఇప్పటికి వేయికి పైగానే శ్రీరామ భజన కీర్తనలు ఈమె గారు పాడుకొన్నారు. వాటిలో ఒక 500 మాత్రమే ఇప్పుడు సహృదయులకు సమర్పించు కొంటున్నారు. వీటి వెనుకగల భక్తి మకరంద మాధుర్యాన్ని సహృదయ మధుపాలు గుర్తించగలరు; ఆస్వాదించి ఆనందించగలరు.

తమ శ్రీమతిగారిలో నిక్షిప్తమైఉన్న సృజనాశక్తికి ప్రోత్సాహ దోహదం అందించి, ప్రచురణ ప్రచారవ్యాప్తులు కల్పించటంలో శ్రీ రత్నంగారికి గల శ్రద్ధ, ఉత్సాహం ప్రశంసనీయాలు.

శ్రీమతి సరోజినీ రత్నంగారి మిగిలిన రచనలు కూడా త్వరలోనే వెలుగును చూడగలవని ఆశిస్తున్నాను

డా॥ చెన్నాప్రగడ తిరుపతిరావు
ప్రధాన కార్యదర్శి,
విద్యాసంవర్ధనీ పరిషత్తు, బెంగుళూరు
మరియు
విశ్రాంతాంధ్రోపన్యాసకుడు,
బెంగుళూరు విశ్వవిద్యాలయము

బెంగుళూరు
ఆగస్టు, 1988

## భక్తుల మార్గదర్శి శ్రీరామ భజనామృతము

అప్పటికీ యిప్పటికీ భారతీయులచే ప్రమాణ గ్రంథంగా అంగీకరింపబడిన భగవద్గీతలో శ్రీకృష్ణపరమాత్ముడు ఆయా వ్యక్తుల మనస్తత్వాల ననుసరించి ఆచరణయోగ్యములైన మార్గాలు జ్ఞాన, విజ్ఞాన, భక్తి మొదలగు యోగములు ప్రబోధించినాడు. అందులో మన కందుబాటులో ఆచరణయోగ్యమైన యోగము భక్తియోగము. దానినే అనుసరించి శ్రీమతి సరోజినిరత్నంగారు " శ్రీరామ భజనామృతము " రచించారు.

బుద్ధిలో నాటుకుపోయిన వాసనలను పారద్రోలుటకు మనస్సు ఒక సాధనం. మనస్సు అనే ద్వారం గుండా విషయ వాంఛలను ఆహ్వానించవచ్చును. లేదా రామనామము అనే అమృత తత్వాన్ని లోనికి ఆహ్వానించ వచ్చునని రచయిత్రి ఉద్దేశ్యం స్పష్టంగా గోచరిస్తున్నది. మనస్సు బాహ్యముఖంగా వ్యవహరించి చంచలం కాకుండా అంతర్ముఖమై బుద్ధి నాశ్రయించడానికి ఈమె "భజన" ఒక సాధనమని ఉద్దేశ్యపడినారు. అది రామనామ జపామృతంగా ఒక గొప్ప వరం పొందేరు. దానిని పదిమందికి పంచియివ్వే ఉద్దేశ్యంతో రామానామాన్ని భజనరూపంలో తమ కలంనుండి కాదు తన హృదయ కుహరంనుండి వెలువడించారేమోననిపిస్తుంది. పదిమందికి లభ్యంకావాలనే వాంఛవలన శులభశైలి ఎన్నుకోవడం జరిగివుండవచ్చు. ఒక తపస్సులాంటిదిది.

నిజానికి రామాయణం ఎక్కడ ఎప్పుడు ఎలా జరిగిందో చరిత్రకారులు యిప్పటికీ ఖచ్చితంగా చెప్పలేక పోతున్నారు. ఐతే యిది వివిధ దేశాల్లో వివిధరకాలుగా చెప్పబడినదనడానికి ఆధారాలున్నాయి పాటలుగా పాడుకుంటూవున్న ఈ రామాయణాన్ని వాల్మీకి ఒకఆకారం తెచ్చి ఆదికావ్యంగా రచించి ధన్యుడయినాడు. అప్పటినుండి యిప్పటి వరకు రామాయణం కోకొల్లలుగా రచించబడినది. రాజకీయవేత్త రాజకీయంగాను, విజ్ఞానవేత్త విజ్ఞానాన్ని తీసుకుంటే శ్రీమతి రత్నం గారు భక్తిని మాత్రం తీసుకొన్నారు. హంస నీటినివిడిచి క్షీరాన్నే గ్రహిస్తుందట !

శ్రీరాముని అనంతునిగా ఈమె పలుమార్లు పేర్కొన్న దాన్నిబట్టిచూస్తే రామ నామ గానమనే నావలో అనంతానికే పయనం సాగించినట్లనిపిస్తుంది ! రామ నామాన్ని కేంద్రంగా తీసుకొని దాని చుట్టూ మిగతాపాత్రలను బొంగరాల్లా త్రిప్పి రామాయణాన్ని భజనల రూపంలో మన కందించినారు. అంతులేని విశాలహృదయుని స్తుతించి అనంత శక్తిప్రవాహాన్ని గుప్తంగా వ్యక్తీకరించారు. సరోజాక్షుని సరోజ దళముల పలుమార్లు పూజించినట్లు పేర్కొనటంలో కూడా తత్వం యిమిడి వుంది. తీరని ఆశాపాశాల బురదలో నుండి ఉద్భవించిన ఆత్మపుష్పాలు అవి నీకే అంకితం సుమా ! అని రచయిత్రి చెప్పకనే చెప్పినట్లుంది. అందుకే కోర్కెల ఆశాపాశాల నుండి విడువడి కైవల్యాన్నికోరి తద్వారా శాంతి సన్మార్గంగుండా శాశ్వతానందాన్ని పొందడం రచయిత్రి ఉద్దేశ్యమని స్పష్టంగా తెలుస్తూవుంది.

నీ అంతరంగమే ఆలయం నిత్యం చేరవేసి అని పలికి తనని ఒప్పుకుంటూ బాహ్యా ముఖమైన మనస్సును అంతర్ముఖంగా చేసి ...ద్రితో సమన్వయపరచి మోక్షము ప్రసాదించుమని కోరడం లేదు యోగి తన అస్తిత్వాన్ని కోల్పోయి రామ నామ అనంత వాహినిలో కలిసి పోవాలనే కోరుకుంటున్నారు. సర్వావస్థలలోనూ అంటే (...గా జాగ్రత్ నిద్ర, సుషుప్తి అయి పురుషుడు) శాంతి నొసగమని కోరి తంలో గాయత్రి మంత్రంయొక్క సమూహ తత్వాన్ని రామనామ జపా ధారంతో చెప్పుతున్నారేమో! అనిపిస్తుంది.

ఎందరినో ప్రోచిననీకు నాపై దయరాదా అనడంలో ఆమెలోని ఆర్తి. నిష్కల్మషంగా చేసిన పూజలో పుణ్యం భజనలో తన్మయత్వం భజనలో తన్మయత్వం. కీర్తనలో ముక్తిమార్గం పాడటంలో శాంతి ఆనందం లభిస్తుందని ఆమె ఎంతో చక్కగా తేటతెలంగా వివరించారు ఎవరొచ్చినా నీ పాదాలు వదలననటంలో ఆమె అమాయకపు పట్టుదలతోపాటు నిశ్చలభక్తి గోచరిస్తున్నది. తిన్నగా హృదయమందిరంలోనికి శ్రీరాముని ఆహ్వానించటంలో నా హృదయం నీకు తప్ప వేరు మద మాత్సర్యాదులకు తావులేదు సుమా అని నివేదించుకొంటున్నారామె.

పాటలో తన్మయత్వం, నాట్యంలో ఆనందం, భజనలో మనః శాంతి, పూజలో పుణ్యం, హారతిలో ఆనందం! స్మరణలో సౌఖ్యం... అయా వివిధ రకాల ఆరాధనలోని ఫలితాలని ఎంతో సున్నితంగా చెప్పటం రచయిత్రికే చెల్లింది. అలాగే జపమువేసి పరమపద మడిగెద

నని సాష్టాంగముచే ఆత్మ సమర్పణ చేసు, స్మరించి శాంతి, భజించి భక్తి పూరించి పరమానందము పొందగానే కొనియాడి దైవత్వమే పొందగల నని ధీమాగా చెబుతూ రచయిత్రి ఆడంబరం లేక ఆరాధనా విధా నాల్లో అర్థాన్ని అందరికీ అర్థమయ్యేలా వాడుకభాష శైలిలో చక్కగా చెప్పారు. రచయిత్రి హృదయ కుహరం నుండి వెలువడిన రామ నామ భజనామృతమనే నిర్మల ప్రవాహం, మాలిన్యాన్ని కడిగివేయగా అనుభవించిన అమృత తత్వాన్ని పఠితులకి అందివ్వే ఉద్దేశ్యమే రచయిత్రి శ్రీరామ భజనామృత సారం. పదిమంది సంయోగముచే ఏ కార్యమైనా తపస్సే.... సుమా అని రచయిత్రి మనకు చెబుతున్నా రేమో అనిపిస్తుంది. ఈ భజనలు మనసారా పఠించి, మననం చేసి అంత ర్ముఖంచేసి బుద్ధిలో నిలుపుకొని ఆచరించగల వాలని రచయిత్రి అభిప్రాయం.

బెంగుళూరు,
అగస్టు, 1988

జి. సీతాదేవి

శ్రీ



శ్రీ గణేశా సిద్ధివినాయక విఘ్నహంత విఘ్నేశ్వర॥
గౌరీతనయా ఏకదంత మూషికవాహన నమస్కారం॥
ఆదిదైవమా విద్యాధిపతి గజముఖరాయ లంబోదర॥
పత్రిపూజిత భక్ష్యప్రియ మూషకవాహన నమస్కారం॥
నేతి నైవేద్య కుడుములు సేవిత నాట్యరాయ గణనాయక॥
బిల్వపూజిత సరోజ పూజిత మూషిక వాహన నమస్కారం॥

# శ్రీ రా మ భ జ నా మృ త ము

## భ జ న

శ్రీరామ జయ శ్రీరామ రఘుకులనందన శ్రీరామ

1. బ్రహ్మాండ నాయక శ్రీరామ భద్రాద్రివాస శ్రీరామ
2. సూర్య వంశోద్ధార శ్రీరామ సుగుణాలవాల శ్రీరామ
3. దశరధ నందన శ్రీరామ ధర్మసంస్థాపక శ్రీరామ
4. కౌసల్యాతనయ శ్రీరామ కృపాసాగర శ్రీరామ
5. అయోధ్యపాల శ్రీరామ ఆనందప్రదాయక శ్రీరామ
6. విశ్వామిత్ర ప్రియ శ్రీరామ విశ్వనాథ శ్రీరామ
7. శిష్టరక్షక శ్రీరామ శుభప్రదాత శ్రీరామ
8. లక్ష్మణాప్రియ శ్రీరామ లోకోద్ధారక శ్రీరామ
9. దుష్టశిక్షక శ్రీరామ దయామయుడ శ్రీరామ
10. తాటకమర్దన శ్రీరామ తాపసరక్షక శ్రీరామ ॥శ్రీరామ॥
11. అహల్యా ప్రార్థిత శ్రీరామ అనురాగదాయక శ్రీరామ
12. ధనస్సు విరచిన శ్రీరామ దశ సంపూజిత శ్రీరామ
13. మైథిలి మోహించిన శ్రీరామ మహారాజువైన శ్రీరామ
14. భార్గవజేత శ్రీరామ బ్రహ్మాండమేలిన శ్రీరామ
15. కైకేయి ప్రియ శ్రీరామ కృపానిధివి శ్రీరామ
16. ఋషుల రక్షించిన శ్రీరామ రఘుకులోత్తమ శ్రీరామ
17. పితృవాక్యపాల శ్రీరామ ప్రతిదిన సంస్తుత శ్రీరామ
18. అరణ్యవాస శ్రీరామ ఆపద్బాంధవ శ్రీరామ

19. గుహరాజ సేవిత శ్రీరామ! గుణఖనిరాయ శ్రీరామ
20. భరత ప్రాణా శ్రీరామ భక్తులనిధివి శ్రీరామ ॥శ్రీరామ॥
21. పాదుకల నొసగిన శ్రీరామ పట్టాభిషిక్తుడ శ్రీరామ
22. దండకారణ్య వాసా శ్రీరామ ధర్మపాలక శ్రీరామ
23. కాకాసుర రక్షక శ్రీరామ కరుణావాలా శ్రీరామ
24. విరాధనాశక శ్రీరామ విశ్వపాలక శ్రీరామ
25 అగస్త్యానుగ్రహా శ్రీరామ ఆనందనిలయ శ్రీరామ
26. సుతీక్ష్ణభక్త శ్రీరామ సర్వవ్యాపక శ్రీరామ
27. శూర్పణఖా ప్రియ శ్రీరామ శాంతస్వభావ శ్రీరామ
28. ఏక పత్నీవ్రత శ్రీరామ ఏకోవాచక శ్రీరామ
29. లేడిని చంపిన శ్రీరామ లోకకళ్యాణ శ్రీరామ
30. సీతాన్వేషక శ్రీరామ సత్యధర్మ శ్రీరామ ॥శ్రీరామ॥
31. జటాయు ప్రార్థిత శ్రీరామ జగమెల్ల పొగడిన శ్రీరామ
32. శబరీపూజిత శ్రీరామ శాంతి బోధించిన శ్రీరామ
33. హనుమత్సేవిత శ్రీరామ హృదయానంద శ్రీరామ
34. వాలిసంహార శ్రీరామ విజ్ఞాన ఘనుడవు శ్రీరామ
35. సుగ్రీవునేలిన శ్రీరామ సంరక్షకుడవు శ్రీరామ
36. తారా ప్రార్థిత శ్రీరామ తత్వం బోధించిన శ్రీరామ
37. ఆంజనేయుని మెచ్చిన శ్రీరామ ఆలింగమిచ్చిన శ్రీరామ
38 విభీషణరక్ష శ్రీరామ విశ్వపాల శ్రీరామ
39. శివుని పూజించిన శ్రీరామ శత్రుసంహార శ్రీరామ
40. ఉడుత భజించిన శ్రీరామ ఉత్సాహమిచ్చిన శ్రీరామ ॥శ్రీరామ॥
41. సముద్రుడు స్మరించిన శ్రీరామ సుగుణాల నిధివి శ్రీరామ
42. సులోచన జపించిన శ్రీరామ సత్యపాలక శ్రీరామ

43 దశముఖమర్దన శ్రీరామ దయామయుడవు శ్రీరామ
44. మండోదరి ప్రార్థించిన శ్రీరామ ముక్తినొసగిన శ్రీరామ
45. ప్రజలు పొగడిన శ్రీరామ ప్రసన్నుల చేసిన శ్రీరామ
46. జానకిని చేకొన్న శ్రీరామ జగన్మోహన శ్రీరామ
47. విభీషణు కాపాడిన శ్రీరామ వీరబ్రహ్మవు శ్రీరామ
48. పుష్పకారోహణ శ్రీరామ పుణ్యపురుష శ్రీరామ
49. భరత ప్రార్థిత శ్రీరామ భక్తులపాలిట శ్రీరామ
50 అయోధ్యనేలిన శ్రీరామ ఆనందమిచ్చిన శ్రీరామ ॥శ్రీరామ॥
51. తల్లులు మురిసిన శ్రీరామ తృప్తినొసగిన శ్రీరామ
52. ఆనందలోలా శ్రీరామ అయోధ్యరాజ శ్రీరామ
53. పట్టాభిషేకా శ్రీరామ ప్రజల రక్షించిన శ్రీరామ
54. సరోజ పూజిత శ్రీరామ సర్వమంగళ శ్రీరామ

# 3

భజనలు చేయవే ఓ మనసా సీతారాముల భజనలు
చేయవే ఓ మనసా ॥భ॥
అయోధ్య రాముని భజనలు చేసి ఆనందం పొందవే ఓ మనసా
ఆత్మానందం పొందవే ఓ మనసా॥
దశరథరాముని భజనలు చేసి దిగ్విజయం పొందవే ఓ మనసా
దివ్యానందం పొందవే ఓ మనసా॥
కౌసల్య రాముని భజనలు చేసి కృపానందం పొందవే ఓ మనసా
కైవల్యం పొందవే ఓ మనసా॥
అహల్య రాముని భజనలు చేసి ఆనందం పొందవే ఓ మనసా
పరమానందం పొందవే ఓ మనసా॥

భార్గవ రాముని భజనలు చేసి భక్తిని పొందవే ఓ మనసా
బ్రహ్మానందం పొందవే ఓ మనసా॥
కల్యాణ రాముని భజనలు చేసి కటాక్షం పొందవే ఓ మనసా
కైవల్యం పొందవే ఓ మనసా॥
సీతారాముని భజనలు చేసి సంతోషం పొందవే ఓ మనసా
సరోజదళముల పూజలు చేయవే ఓ మనసా॥

# 4

కల్యాణరామ కౌసల్యరామా ॥క॥
కరముల జోడించి కాపాడ వేడెద కృపానిధి శ్రీరామ
చరణముల పట్టి శరణని వేడెద భక్తశరణ్యా శ్రీరామా ॥క॥
తపజపముల చేసి తన్మయతతో వేడెద ధర్మపాలన శ్రీరామా
ప్రార్థనచేసి పదములు పట్టెద పట్టాభిరామా శ్రీరామా ॥క॥
సాష్టాంగములు చేసి స్మరణలు చేసెద సర్వపాలక శ్రీరామా
సరోజ దళములు సమర్పణ చేసేద సర్వమంగళ శ్రీరామా ॥క॥

# 5

నన్ను విడవి కదలబోకుమా శ్రీరామచంద్ర ॥న॥
దీనులపాలిట ధర్మప్రభుడవు భక్తులపాలిట భాగ్యరాశివి ॥న॥
ప్రార్థన చేసేవారికి నీవు పుణ్యదాతవు పురాణపురుష ॥న॥
సరోజ పూజలు చేకొన వేడేద సర్వమంగళ సార్వభౌమ ॥న॥

# 6

నీ పాదములను విడువక పూజ చేసేద నన్ను పాలించు
నా రామ స్వామి ॥నీ॥

నన్ను నీవు సర్వద కాపాడవేడెద నా మొరలు విని
కరుణచూపుము స్వామి ॥నీ॥
నీ నామ భజనలు నిరతము చేసెద నా సార్వభౌమ సరోజపూజిత ॥నీ॥

## 7

శరణు శరణని శరణు వేడేవారికి శరణొసగెడి శ్రీరామ ॥శ॥
చరణ కమలముల పట్టి వేడేవారికి శరణొసగెడి శ్రీరామ ॥శ॥
ధ్యాన జపములు ఎప్పుడు చేసేవారికి శరణొసగెడి శ్రీరామ ॥శ॥
సాష్టాంగములు వీడక చేసేవారికి శరణొసగెడి శ్రీరామ ॥శ॥
సరోజదళముల పూజలు చేసేవారికి శరణొసగెడి శ్రీరామ ॥శ॥

## 8

చరణములే నమ్మితి శ్రీరామ చరణములే నమ్మితి
భక్తులపాలిట భాగ్యరాశివి అనాథరక్షక ఆపద్బాంధవ
చరణములే నమ్మితి నీ దివ్యచరణములే నమ్మితి ॥చ॥
సరోజాక్షి చల్లని తల్లివి ప్రేమలుచూపే పుణ్యరాశివి
చరణములే నమ్మితి జానకితల్లి చరణములే నమ్మితి ॥చ॥
అన్నవదినల సేవలు చేసి ఆనందమొందిన లక్ష్మణస్వామి
చరణములే నమ్మితి నీ దివ్య చరణములే నమ్మితి ॥చ॥
భజనలు చేసే భక్తుడైన రామాలింగన మొందిన మారుతి
చరణములే నమ్మితి నీ దివ్య చరణములే నమ్మితి ॥చ॥

## 9

శ్రీరామా జయ శ్రీరామా జయరామా జయజయరామా ॥శ్రీ॥
భక్తులపాలిట పుణ్యరాశివి దీనులపాలిట ధర్మప్రభుడవు ॥శ్రీ॥

8

భద్రాదివాసుడు రామదాసుని ప్రార్థన చేకొని ధన్యమొనర్చు ॥శ్రీ॥
తుకారాముని భజనలు చేకొని తృప్తిగాని తన్మయమొందిన ॥శ్రీ॥
మారుతి భక్తిమెచ్చి సీపు ఆలింగిన మొసగి ముక్తినిచ్చిన ॥శ్రీ॥
సరోజరత్న పూజలు చేకొని సౌభాగ్య మొసగి [illegible] ॥శ్రీ॥
గుహుడు ప్రేమతో నొసగిన ఆతిథ్యము స్వీకరించి
భక్తప్రధాన మనితత్వం బోధించిన ॥శ్రీ రామ జయ శ్రీ రామ॥
॥జయరామ జయరామ జయరామ జయరామ
జయరామ జయరామ జయరామ జయరామ॥
శబరి రుచి చూచి యొసగిన ఫలముల ఆరగించి
భక్తి ప్రధానమను తత్వం బోధించిన
॥శ్రీరామ జయ శ్రీ రామ॥ జయరామ
ఉడుత భక్తితో నొసగిన ఇసుకను స్వీకరించి
భక్తి ప్రధానమని తత్వము బోధించిన
॥శ్రీరామ జయ శ్రీరామ॥ జయరామ
భక్తుల పూజలు స్వీకరించి ముక్తిని ఇచ్చే రామ సరోజ దళముల
పూజలుకొను కారుణ్య రామా ॥శ్రీరామ జయ శ్రీరామా॥ జయరామ

# 10

జనకరాజ తనయే జానకమ్మ తల్లి।
రఘునాథప్రియే సీతమ్మ తల్లి ॥జ॥
నా పాలిదైవమా నా భాగ్యరాశి।
నన్ను పాలించుమా సౌభాగ్యముగా ॥జ॥
నీ పాదములకు పూజలు చేసెద।
కాపాడి నాపై కరుణజూపుము తల్లి ॥జ॥
ఎల్లవేళలను స్మరణ చేయుదము।
సరోజపూజిత సర్వమంగళం తల్లి ॥జ॥

# 11

రామచంద్ర మమ్ము బ్రోవ జాగుఏల స్వామి
నీవు భక్తపాలకుడవు దయతో మమ్ము కావుమా ॥రా॥
భక్తులంత ముక్తులయ్యె జాగుఏల స్వామి నిన్ను
నమ్మి వేడుదుము దయతో మమ్ము కావుమా ॥రా॥
భక్తులకు కల్పతరువ జాగుఏల స్వామి
నీవు మాకు దారిచూపి కరుణతో కావుమా ॥రా॥
సర్వపాలక సర్వమంగళ జాగుఏల స్వామి సరోజ
దళముల సదా నిన్ను పూజచేసెద ॥రా॥

# 12

తారకమంత్రము లభ్యమైనది రామరామ యని పలకండి ॥తా॥
రామరామ రామాయని భజించి ముక్తిమార్గము సాధించండి ॥తా॥
శాంతిని యొసగే రామమంత్రానికి మించిన మంత్రము లేదని
తెలియండి ॥తా॥
జపతప భజనలు చేసి తారక మంత్రము సాధించండి రామ రామయని
సరోజాక్షుని పూజలు చేసి ముక్తిపొందండి ॥తా॥

# 13

కౌసల్యరామ నిన్నేమని కొలవను శ్రీరామ
కోదండరామ కల్యాణరామ కరుణా కటాక్ష శ్రీరామ
పూజలుచేసి భజనలుచేసి భక్తితో నిన్ను కొలవనా ॥కౌ॥
పదములు పట్టి ఫలముల నొసగి హృదయములో దాచికొలవనా ॥కౌ॥
దయతో మాకు దారిచూపవా సరోజ పూజిత శ్రీరామ ॥కౌ॥

## 14

ఇకనైనా నాపై కరుణచూపవయ్యా కోరికోరి నేను
అలసిపోతినయ్యా ॥ఇ॥
రామ రామ రామ రామ రామ యనుచు వేడుచున్న నాపై కరుణ
చూపు స్వామి నీ పాదముల నమ్మియున్న నాపై కరుణచూపి
దయతోకాపాడు స్వామి ॥ఇ॥
సరోజాక్ష రామా సదా నిన్నేకొలుతు సౌభాగ్యమొసగి
కాపాడవయ్యా ॥ఇ॥

## 15

పల్లకి కదిలింది ఉత్సవపల్లకి కదిలింది భద్రాచల రాముని ఉత్సవ
పల్లకి కదిలింది॥ పోదము రారండి భజనలు చేస్తూ పోదము
రారండి ॥ప॥
పట్టాభి రాముని శోభనుచూచి సీతారాముని దీవెన పొందగ ॥ప॥
పల్లకిలోని సీతా రామలక్ష్మణ మారుతి మెరపులు చూచి
తన్మయమొందగ పరుగిడి పోదము రారండి ॥ప॥
సరోజ పూలు చేకొనిపోయి నర్తన కీర్తన
భజనలు చేసి ఆత్మార్పణ చేదము రారండి ॥ప॥

## 16

నన్ను కన్నతల్లి నా భాగ్యమా
సీతమ్మ తల్లి జనకరాజ తనయే ॥న॥
నిన్ను నమ్మితమ్మ నా దైవమా
రఘునాధప్రియే సూర్యవంశరాణి ॥న॥

నా మొరలు వినవే సరోజాక్షి
సౌమిత్రి పూజిత అయోధ్యారాణి ॥నా॥
కరుణచూపు తల్లి కమలలోచనీ
కౌసల్య కోడల రఘు వంశోద్ధారి ॥నా॥

## 17

శరణు మాతల్లి మా కల్పవల్లి
మా ఇంటి దైవమా సీతమ్మ తల్లి ॥శ॥
నీవు తప్ప మాకు రక్షకులెవరమ్మ
శ్రీరాము గూడి కాపాడుమమ్మ ॥శ॥
నిన్ను నమ్మితినమ్మ మా పుణ్యరాశి
దిక్కులేని మాపై దయచూపు తల్లి ॥శ॥
నిన్ను పూజచేసి వేడుకొంటిమమ్మ
సరోజాక్షి మాపై కరుణచూపుము తల్లి ॥శ॥

## 18

లాలి ఊపెదనయ్య లాలి ఊగుమయ్యా
నీలమేఘశ్యామ కౌసల్య తనయా ॥లా॥
లాలిపాడెద నీకు స్వీకరించుము తండ్రి
ప్రేమతో మమ్మెప్పుడు కాపాడుమయ్య ॥లా॥
లాలి నీకు పాడి తన్మయ మొందేమయ్యా
భక్తి మాలో నిలిపి కరుణించుమయ్య ॥లా॥
సరోజాక్షా సుందరాంగా లాలి పాడేమయ్యా
జాగుచేయక మమ్ము రక్షించు మా స్వామి ॥లా॥

## 19

రారండమ్మ రారండి - పూజలు చేతము రారండి ॥రా॥
నీలమేఘశ్యాముణికి మల్లెపూలు మెరిసిపోవును ॥రా॥
వల్కలధారి రామునికి కనకాంబరాలు కాంతినిచ్చును ॥రా॥
విశాల భుజముల రామునికి తులసిమాలలు శోభనిచ్చును ॥రా॥
పరమ పదమొసగే రామునికి సరోజపూల పూజలు చేతము ॥రా॥

## 20

రామ రామ జయరామ రఘురామ సీతారామ ॥రా॥
దశరథరాజు ప్రేమించి చూచిన నగుమోము చూచేదెప్పుడు ॥రా॥
కౌసల్య తొట్టిలో లాలించి చూచిన నగుమోము చూచేదెప్పుడు ॥రా॥
వశిష్ఠమహర్షి కొనియాడి చూచిన నగుమోము చూచేదెప్పుడు ॥రా॥
సీతమ్మ తల్లి హృదయంలో నిల్చిన నగుమోము చూచేదెప్పుడు ॥రా॥
భరతుడు భక్తితో ప్రేమించి చూచిన నగుమోము చూచేదెప్పుడు ॥రా॥
సరోజాక్ష సర్వమంగళ సార్వభౌముని నగుమోము చూచేదెప్పుడు ॥రా॥

## 21

ఏమని పొగడను రామా నిన్నేమని పిలువను ॥ఏ॥
పదములు పట్టి విడువను నేను గుహునితో చేర్చుకొనుము రామా ॥ఏ॥
పండ్లు సేవించెదను నమ్ము శబరితో చేర్చుకొనుము రామా ॥ఏ॥
శరణు శరణని వేడెద నేను విభీషణునితో చేర్చుకొనుము రామా ॥ఏ॥
రామ రామని పలికెద నేను హనుమంతునితో
చేర్చుకొనుము రామా ॥ఏ॥
ఇసుకను రాల్చెద సేతువుపైన ఉడుతతో చేర్చుకొనుము రామా ॥ఏ॥
సరోజాక్షా నాపై నీకు కరుణ ఎప్పుడు కల్గునయ్యా రామా ॥ఏ॥

## 22

వందనము వందనము వైదేహీప్రియ
సాష్టాంగ వందనము శ్రీరామచంద్ర ॥వం॥
త్రిభువన నాధుడా దీనదయాళో అనాది
పురుషుక ఆపద్బాంధవ ॥వం॥
ఏకపత్నీవ్రత ఏకోవాచక
కృపాసాగర కరుణాలవాల ॥వం॥
ధర్మసంస్థాపక దయామయుడ ॥వం॥
దుష్టశిక్షక శిష్టరక్షక
సత్యపాలక సన్మార్గమూర్తి ॥వం॥
సర్వలోకేశ సర్వమంగళ
సరోజపూజిత సర్వేశ్వర ॥వం॥

## 23

రామనామ మహిమను తెలియండి
ఓ జనులారా ఓ భక్తులారా ॥రా॥
రామ రామ రామయని సాధన చేయ
దొరకును మహిమ ॥రా॥
ఎందరో భక్తులు పలికిన నామము అభ్య
సించ దొరకును మహిమ ॥రా॥
భద్రాచల రామదాసు సాధన చేయ దొరికిన మహిమ ॥రా॥
వాల్మీకి రామ రామని సాధన చేయ దొరికిన మహిమ ॥రా॥
సరోజాక్షుని స్మరించ స్మరించ లాభించే నామ మహిమ ॥రా॥

## 24

ఏమి నోము నోచితివమ్మా కౌసల్య తల్లి ॥ఏ॥

మేలుకొలుపు పాటపాడి శ్రీరాముని నిద్రలేపి ప్రేమతోటి లాలలుపోసి

బంగరు గిన్నెతో బువ్వపెట్టి ॥ఏ॥

బంగరు తొట్టెలో పండబెట్టి లాలిపాడి నిద్రపుచ్చి, చిరునవ్వులు చూచి

నీవు దృష్టితీసి ఆనందించ ॥ఏ॥

దశరథ రాజుకు ఆటలు చూపి మురిసి మురిసి ఉప్పొంగి ఇద్దరు చేరి

ఆనందముతో తన్మయమొంది ముక్తిపొందగ ॥ఏ॥

సీతారాముల అనుబంధాన్ని చెల్లెళ్ళతో చెప్పుకొని గర్వముతో పొగడి

పొగడి సరోజాక్షుని చెంతనుండ ॥ఏ॥

## 25

కలగంటి కలగంటి వినరండి నా కలను

ఏమని వర్ణింతును నేనేమని పొగడుదునూ ॥క॥

నందన వనమున బంగరు బుట్టలోకి మల్లెజాజి సంపంగి చామంతి

సుగంధపూలను సీతమ్మ కోసి మాలలు కట్టినట్లు ॥క॥

నందన వనమున శ్రీరామ చంద్రు చూచి పులకించి సిగ్గుతో

వయ్యారముగ ఉన్న జానకమ్మను చూచినట్లు ॥క॥

శ్రీరామచంద్రు చూచి గౌరమ్మను పూజ చేయ పరుగు పరుగున వెళ్ళిన

సరోజాక్షి సుందరవందనము చూచి ఆనందము పొందినట్లు ॥క॥

## 26

శ్రీరామ నీ పదములు పట్టి పూజ చేయు
భాగ్యమెన్నడు దొరుకునో ॥శ్రీ॥
లక్ష్మణభరతులు అహల్య గుహుడు భక్తితో సాధించ దొరికిన ॥శ్రీ॥
మారీచ జటాయువులు శబరి సులోచన భక్తితో
సాధించ దొరికిన ॥శ్రీ॥
మారుతి విభీషణుడు తార మండోదరి భక్తితో సాధించ దొరికిన ॥శ్రీ॥
భక్తే ప్రధానమని తెలిసికొని సరోజాక్షుని పూజించి
సాధించ దొరకును ॥శ్రీ॥

## 27

ఏల నాపై దయరాదురా ॥ఏ॥
కావు కావని అడిగి అడిగి అలసిసొలసి పోతినయ్యా ॥ఏ॥
నేను చేసిన తప్పులన్ని క్షమియింప వేడుచుంటి ॥ఏ॥
ముక్తినిమ్మని భక్తితోడ శక్తిమేరకు ప్రార్థించితి ॥ఏ॥
భక్తినాలో సదానిలుపగ సరోజాక్ష నిన్ను వేడితి ॥ఏ॥

## 28

పవనకుమారుడు పల్కిన రామనామం॥
ఎంత మహిమో తెలిసికొనరండి ఓ జనులారా
ఎంత శాంతో తెలిసికొనరండి ॥ఎం॥
సూర్యుడే ఫలమని అందుకొన బాల్యమందే
మారుతి ఎంచి పల్కిన రామనామం ॥ఎం॥
కిష్కింధ వచ్చిన రామునికి అంజని సుతుడు
అంజనములిడి శ్రీరాముడు ఆలింగనము వేయ
తన్మయమొంది పల్కిన నామం ॥ఎం॥

సుగ్రీవునికి పట్టము కట్టిన సుందరమైన నామము వాలని కూరుచి
ఎంతో ఆనందముతో ఎంచుకొన్న నామం ॥ఎం
సీతజాడ కనుగొనినప్పుడు లంకదహనము చేసినప్పుడు సరోజాక్షుని
హృదయమున నిల్పి శాంతముతో పల్కిన నామం ॥ఎం॥

## 29

వందనము వందనము వందనము వందనము
చేసెదము రామా ॥వం॥
సన్నజాజి పూలతోటి అందమైన మాలలు కట్టి చంద్రవదన నిన్ను
నేను అలంకరించ భాగ్యమివ్వు రామా ॥వం॥
పాదపద్మములను నేను కడిగి పూజచేసెద కరుణానిధి నీకు నేను సేవ
చేయ భాగ్యమివ్వు రామా ॥వం॥
సరోజాక్ష సుందరాంగ స్తోత్రించి భజన చేసెద దయామయ నిన్ను
నేను ప్రార్థించ భాగ్యమివ్వు రామా ॥వం॥

## 30

ఏమి భాగ్యము చేసితివమ్మ కౌసల్యతల్లి ఏమి తపము చేసితివమ్మ ॥ఏ॥
నీలమేఘశ్యామునికి పాలు కాచి బువ్వ పెట్టి పాటపాడి లాలించి లాల
పోసి నిద్రబుచ్చ ॥ఏ॥
అజాను బాహుడై కోదండమును బట్టి దుష్టశిక్షణ శిష్టరక్షణ చేసినట్టి
తనయుని ముద్దుచేయ ॥ఏ॥
నీతి న్యాయసత్యములను లోకములకు బోధించి సన్మార్గము స్థాపించిన
తనయుని పొందుటకు ॥ఏ॥
సర్వమంగళ సరోజాక్షుని సర్వవేళల పూజచేయ శాంతి కల్గి
సౌభాగ్యమిచ్చు తనయుని పొందుటకు ॥ఏ॥

## 31

ఏమి పూజలు చేసితివయ్యా దశరథరాజా
ఏమిభాగ్యము చేసితివయ్యా ॥ఏ॥
శ్రీరాముని తనయునిగ పొంద నీ భాగ్యమేమని పొగడగలను ఏమి
పూజలు చేసితివయ్యా దశరథరాజా ఏమి భాగ్యము చేసితివయ్యా ॥ఏ॥
ఏమి పూజలు చేసితివమ్మ కౌసల్యతల్లి॥
శ్రీరామునికి లాలిపాడను నీ భాగ్యమేమని పొగడగలను ॥ఏ॥
ఏమి పూజలు చేసితివయ్యా లక్ష్మణస్వామి॥
శ్రీరాముని అన్నగా పొంద నీ భాగ్యమేనని పొగడగలను ॥ఏ॥
ఏమి పూజలు చేసితివమ్మ సీతమ్మతల్లి॥
శ్రీరాముని పతిగ చేకొన నీ భాగ్యమేమని పొగడగలను ॥ఏ॥
ఏమి పూజలు చేసితివయ్యా గుహరాజా॥
భక్తులందరు భజన చేయగ సరోజాక్షుని కరుణకల్గును శ్రీరామునికి
భజన చేయరే ॥ఏ॥

## 32

బాలా యెనయ్యా జాగేలస్వామి ॥బా॥
నిన్ను కోరి కోరి అలసి పోతిమయ్యా కనికరంబు జూపి వేగ కావుమయ్యా
కారుణ్యవాల కౌసల్య తనయా దీనరక్షకుడని దీనతతో కోర దయలేదా
మాపై ధశరధా తనయా ॥బా॥
భక్తి మాలో నిలిపి పాలించుమయ్యా సరోజ
పూజిత సార్వభౌమా రామా ॥బా॥

# 33

రామ నామము పలుక రారండి ఓ ప్రజలారా
ఓభక్తులారా మీరూ ॥రా
వాల్మీకి ఋషి పలికి పలికి మధువు గ్రోలిన ॥రా
తేనెలొలికే రామ నామము పలికి పలికి మధువు గ్రోలి కైపు ఎక్క
భజనచేసి పరవశించి తన్మయ మొంద ॥రా॥
సరోజాక్షుని సేవ చేయండి ఓ ప్రజలారా ఓ భక్తులారా మీరూ
సరోజాక్షుని సేవచేయండి ॥రా॥
సేవలోనే మాధుర్యమున్నది భజనలోనే తీపి ఉన్నది పరవశించి పరవ
శించి ఆనందం పొందండి ఓ ప్రజలారా ఓ భక్తులారా మీరూ ॥రా॥

# 34

వాల్మీకి రామాయణం ప్రజలందరికీ ఆనందం ॥వా॥
రామాయణములోని రామశబ్దం ఆనందం ఆనందం ॥వా॥
రామ రామయని రామ రామయని పల్కిన కల్గు ఆనందం ॥వా॥
తేనెలొలుకు రామశబ్దం రుచిచూడగా కల్గు ఆనందం ఆనందం ॥వా॥
సరోజాక్షుని మనసార పూజచేయగ కల్గు ఆనందం ॥వా॥

# 35

శ్రీరామచంద్ర నమో నమో సీతారామా నమో నమో ॥శ్రీ॥
వాల్మీకి ప్రియ విశ్వపాల విజయచేత వైదేహి ప్రియ ॥శ్రీ॥
1. సూర్య వంశోద్ధార సుగుణాలవాల సర్వపాలక సార్వభౌమా
రఘు వంశోద్ధారక రమణీయనేత్ర రఘుకుల తిలక రాఘవేంద్ర ॥శ్రీ॥

2. దశరధ నందన ధర్మపాలక దుష్టశిక్షక ధర్మరక్షక కౌసల్య
తనయ కరుణాల వాల కైకేయీ ప్రియ కోదండపాణి ॥శ్రీ॥
3. శాంతమూర్తి శ్యామసుందర శబరిపాలక శక్తిశాలి ॥శ్రీ॥
సర్వమంగళ సాకేతవాస సర్వవేళల [illegible] ॥శ్రీ॥

# 36

చూతము రారండి చకచకపోయి చూతము రారండి ॥చూ॥
పట్టాభిరాముడు పట్టణానికి పవకకుమారునితో పయనమాయెను ॥చూ॥
పట్టణమున పడతులంతా పళ్లెములలో ఫలములు ఉంచి
కాచుకొని ఉన్నారు ॥చూ॥
పూలమాలలు పుష్పగుచ్ఛాలు ప్రభువునకు ఇచ్చుటకు
పరుగు పరుగున పోతున్నారు ॥చూ॥
వీధులన్ని వింత వింతగా ముత్యాల ముగ్గుల అలంకరించి
స్వాగతమివ్వ కాచి ఉన్నారు ॥చూ॥
సౌభాగ్యరాశి సీతమ్మతల్లి చిరునవ్వుతో సరోజాక్షుని
చెంతన చేరిన శోభను ॥చూ॥
భాగ్యశాలి భరతుడు భక్తితో పట్టాభిషేకము చేయగ
కాచిఉన్నాడు ॥చూ॥

# 37

రాముడున్నాడు భక్తులపాలిట కల్పవృక్షము రాముడున్నాడు ॥రా॥
భక్తులంతా భజనలు చేసి శాంతిమార్గము చేకొనుటకు ॥రా॥
సత్యధర్మ న్యాయనీతి సాధనచేసి శాంతి చేకొన ॥రా॥
ఎందరో భక్తులు సాధించిన సన్మార్గమును చేకొనుటకు ॥రా॥

భజనలు చేసి అర్ఘ్యమిచ్చి తన్మయతతో శాంతి పొందగ ||రా||
నర్తనచేసి కీర్తనపాడి మనసార స్మరణచేసి ముక్తి పొందంగ ||రా||
అంతులేని విశాలహృదయుని స్మరణచేసి శాంతి పొందగ ||రా||
ఎల్లవేళల రామా రామాయని సరోజాక్షుని చెంత చేరగ ||రా||

# 38

కావు కావన కాకాసురిని కరుణతోటి బ్రోచి కాపాడిన
రామ శ్రీరామ కారుణ్యరామ ||రా||
జటాయువు జన్మతరించ రామా రామని తలచగానే
కైవల్యమొసగిన ||రా||
శ్రీరామ జగదభిరామ ||రా||
శరణు శరణని వేడినట్టి విభీషణునికి రాజ్యమిచ్చి ముక్తినొసగిన ||రా||
వానరోత్తముడు వాయునందనుడు రామ రామయని సేవచేయ
ఆలింగన మొసగి తరింపజేసిన రామ శ్రీరామ వైదేహీరామ ||రా||
సరోజాక్షుని ఆరాధించి ఆశ్రయించిన ఆదరించి ముక్తినొసగే
రామా శ్రీరామ సర్వమంగళ రామ ||రా||

# 39

రామాయణ రామనామం శాంతి నొసగు రామనామం ||రా||
భక్తులంతా పరవశించి పాడినట్టి ||రా||
త్యాగరాజు తన్మయతతో పాడినట్టి ||రా||
భక్తరామదాసుగారు భక్తితోటి పాడినట్టి ||రా||

కబీరుదాసు కరుణించమని వేడివేడి పాడినట్టి ॥రా॥

తులసిదాసు తృప్తితీర కొనియాడి పాడినట్టి ॥రా॥

రామరామ రామయని భక్తితోటి పాడునట్టి ॥రా॥

సరోజాక్షుని భజనచేసి సర్వవేళల పాడునట్టి ॥రా॥

# 40

రారా రామయ్య శ్రీరామ చంద్రయ్యా పరుగు పరుగున వచ్చి
మాలో భక్తి నిలుపవయ్యా ॥రా॥

చల్లని చూపులు చూపే మాతల్లి సీతమ్మ తోడురాగా పరుగు పరుగున
వచ్చి మాలో భక్తి నిలుపవయ్యా ॥రా॥

నిన్ను విడువని సుమిత్ర తనయుడు లక్ష్మణస్వామి తోడురాగా
పరుగు పరుగున వచ్చి మాలో భక్తి నిలుపవయ్యా ॥రా॥

నీకు చామర వీచే సుమిత్ర తనయుడు శతృఘ్నుడు తోడురాగ పరుగు
పరుగున వచ్చి మాలో భక్తి నిలుపవయ్యా ॥రా॥

భక్తిప్రేమతో నిన్ను పూజించే కైకేయి తనయుడు భరతుడు
తోడురాగా పరుగు పరుగున వచ్చి మాలో భక్తి నిలుపయ్యా ॥రా॥

హృదయంలో నిను నిలుపుకొన్న పవనకుమారుడు హనుమంతుడు
తోడురాగా పరుగు పరుగున వచ్చి మాలో భక్తి నిలుపయ్యా ॥రా॥

పట్టాభిషేకా శ్రీరామచంద్ర సరోజదళముల చేకొని భక్తులు కాచి
ఉన్నారు పరుగు పరుగున వచ్చి మాలో భక్తిని నిలుపయ్యా ॥రా॥

# 41

మొక్కులు మ్రొక్కెదము మైథిలి మనోహర మమ్ము కాపాడుము
మాఇంటి దైవమా ॥మ్రొ॥
ఇలవేల్పుగా నిన్నెన్నుకొన్నాము
వెలలేని భక్తి మాలోన నిలుపుము ॥మ్రొ॥
భక్తులపాలిట భక్తాగ్రేసర దీనులపాలిట దీనదయాళా ॥మ్రొ॥
ఎల్లప్పుడు నిన్ను మేము ఎన్నో విధముల వేడెదము ॥మ్రొ॥
పాహిరామా పాహిరామా పాహిరామని ప్రార్థించెదము ॥మ్రొ॥
సరోజదళములు సంతోషముతో చేకొని భక్తితో
భజనలు చేయుదు ॥మ్రొ॥

# 42

రామ రామ రామ రాముని విడువక పలకండి రామనామము
భక్తితో పలకండి ॥రా॥
సాధనచేసి స్మరణచేయ భక్తికల్గు ముక్తికల్గు ॥రా॥
హనుమంతునితో సమముగ సాధనచేసి ప్రయత్నము చేయుము ॥రా॥
రామదాసు చూపిన త్రోవనే కీర్తనచేసి ముక్తి పొందుము ॥రా॥
భక్తులంతా ప్రార్థనచేసి పరవశించి ముక్తినొంది పల్కిన నామము ॥రా॥
సరోజ పూలు అర్పణచేసి ఆనందముతో ఆరాధించుము ॥రా॥

# 43

కారుణ్యమూర్తి కోదండరాముని కోరికలెన్నో కోరుదమా
కైవల్యమునే కోరుదమా ॥కా॥
కోరికలలో ఆశలున్నవి కైవల్యములో శాంతి ఉన్నది కైవల్యమునే
కోరుదము కైవల్యమునే కోరుదము ॥కా॥

శాంతిలోనే సన్మార్గమున్నది సన్మార్గములో ఆనందమున్నది
కైవల్యమునే కోరుదము కైవల్యమునే కోరుదము ||శాం||
మహాత్ములంతా ఎన్నిన మార్గము శాంతి మార్గము సన్మార్గము
కైవల్యమునే కోరుదము కైవల్యమునే కోరుదము ||శాం||
రామ రామ రామ రామని ఎల్లవేళల పలికి పలికి
కైవల్యమునే కోరుదము కైవల్యమునే కోరుదము ||శాం||
సరోజ పూలు పాదములపై నిడి భక్తితోటి పరవశించి
కైవల్యమునే కోరుదము కైవల్యమునే కోరుదము ||శాం||

## 44

భక్తులపాలిట సామ్రాజ్యము రామనామము రామ రామ రామ
రామని పలుకగ రారండి ||భ||
వాల్మీకి రామ విశ్వపాల వీరబ్రహ్మ వైదేహి రామని
పలుకగ రారండి ||భ||
అయోధ్యరామ అరణ్యవాసా అహల్య పాలక ఆనందరామని
పలుకగా రారండి ||భ||
దశరథరామ ధర్మపాలక దశముఖమర్దన దయామయా అని
పలుకగ రారండి ||భ||
రఘుకుల తిలక రఘురామా రాఘవేంద్ర రామచంద్ర అని
పలుకగ రారండి ||భ||
కోదండరామ కల్యాణరామ కమలదళాక్ష కారుణ్యరామ అని
పలుకగ రారండి ||భ||
జయరామ జగన్మోహన జగదభిరామ జానకిరామ అని
పలుకగా రారండి ||భ||
సరోజాక్షా సర్వజనపాలక సీతారామ సర్వమంగళం అని
పలుకగా రారండి ||భ||

# 45

శ్రీరామచంద్ర రఘురామా రఘుకుల తిలక రాఘవేంద్ర మము
కాపాడి కరుణ చూపుము కరుణాలవాల ॥శ్రీ॥
రామ రామన తన్మయతతో తపస్వి వాల్మీకిచే రామాయణము
వ్రాయించిన శ్రీరామా మమ్ము కాపాడి కరుణచూపుము
కరుణాలవాలా ॥శ్రీ॥
రామ రామని భక్తి పారవశ్యములో ఉన్న రామదాసుచే
అభంగములు చేయించిన శ్రీరామా మమ్ము కాపాడి కరుణచూపుము
కరుణాలవాలా ॥శ్రీ॥
రామ రామని నిధిని త్యజించి నీ సన్నిధిని వించిన త్యాగరాజుచే
నీ కీర్తనలు వ్రాయించిన శ్రీరామ మమ్ము కాపాడి కరుణచూపుము
కరుణాలవాలా ॥శ్రీ॥
రామ రామని భక్తితో పరవశమొందిన మొల్ల, తులసిదాసులచే
రామాయణము వ్రాయించిన శ్రీరామా మమ్ము కాపాడి కరుణ
చూపుము కరుణాలవాల ॥శ్రీ॥
రామ రామ భక్తితో మనసార సరోజ పూలు అర్పించెద చపలత
మాన్పి మనమున నీ నామము నిల్పుము శ్రీరామా మమ్ము కాపాడు
కరుణాలవాల ॥శ్రీ॥

# 46

భద్రాద్రి కొండపై భద్రముగా సెలకొన్న భద్రాధీశ శ్రీరామా ॥భ॥
భక్తులంతా నీ భజనచేసి అలసినారు అభయహస్త
శ్రీరామా ఆదరించు శ్రీరామ ॥భ॥
దీనబంధు దయామయుడని దీనతతో నమ్మి నిన్ను వేడుతాము
అభయహస్త శ్రీరామా ఆదరించు శ్రీరామా ॥భ॥

పలుమారు నీ నామము పలికి పలికి ప్రార్థించి నిన్ను వేడుతాము
అభయహస్త శ్రీరామా ఆదరించు శ్రీరామా ॥భ॥
విరునవ్వు లొలికే శ్రీరామా సరోజ పూలపూజ చేతము అభయహస్త
శ్రీరామా ఆదరించు శ్రీరామా ॥భ॥

# 47

అభయమిచ్చి ఆనందమొసగి ఆదరించు అయోధ్య రామా ॥అ॥
నిన్ను నమ్మి నిన్ను కోరి నిన్ను వేడి శ్రీరామా ॥అ॥
ఏమని అడగను ఏమని కోరను దిక్కు తెలియని దీనురాలను
నాపై దయచూపి నా పూజలందుకొని నన్నుబ్రోవుమా
నా భాగ్య రామా ॥అ॥
సర్వవేళల సరోజపూల సద్గతికై నిన్ను సన్నుతి చేసెద పాదాలు
పూజించి ఆత్మార్పణ చేసి నిన్ను నమ్మి వేడెద శ్రీరామా ॥అ॥

# 48

నీ దయ మాపై ఎన్నడు కలుగునో ఏమని తలువను శ్రీరామా ॥నీ॥
(1) నీ దివ్యరూపము తెలియగ శక్తిని మా కొసగి మమ్ము
నీ చెంత చేర్చుము
నీ నామ భజనలు పలుమారు వేయగ శక్తి మా కొసగి
నీ చెంత చేర్చుము ॥నీ॥
(2) నీ కీర్తనలే పలుమారు పాడగ శక్తి మా కొసగి
నీ చెంత చేర్చుము ॥నీ॥

# 49

రారె వేణుగోపాల మాదిరి పాడవచ్చును.

రార శ్రీరామచంద్ర దశరథనందన దయామయ
రా రఘువర రా జయరామ రామానిధి రావేరా ॥రా॥
ఈ భక్తులను ఈ దీనులను ఈ కర్మలను కావరా
కోరిక దీర్చంగ ముక్తిని ఇవ్వంగ ప్రియముగ పాపింగ
మరువకురా శ్రీరామా నిను శరణనెదర ॥రా॥
రార శ్రీరామచంద్ర కౌసల్య తనయ కరుణామయ
రా రఘువీర రా విశ్వపాల రామా దేవ రావేరా ॥రా॥
మా పూజలు మా వందనాలు మా హారతులు చేకోరా
చపలత పోగొట్టి ముక్తిని మా కొసగి మరువకు రామా రామా
నిను శరణనెదర ॥రా॥
పలుమారు నే నిను వేడెద పలుకవిదే నే తాళ లేనురా పరమ
దయాళూ మరి మరి నా మనవిని చేకొని (నను) మన్నించర ॥రా॥
జానకి రామా జాగేల చేసేవూ మమ్మేల రావయ్య ఎల్లవేళల
మమ్ము దయతో చూడగ సరోజాక్ష రావయ్య ॥రా॥

# 50

రామ రామ సీతారామా జయరామా జగన్మోహన
జయ జయ రామా ॥రా॥
నీ ఒకే బాణము దుష్టశిక్షణ శిష్టరక్షణ విశ్వామిత్రుడు
నమ్మిన బాణము ॥రా॥
నీ పాదధూళే పుణ్యరాశి అహల్య విడువని పుణ్యరాశి ॥రా॥

నీ ప్రేమమాపులే చల్లని చూపులు సీతమ్మ నమ్మిన
అద్భుత చూపులు ॥రా॥
నీ పాదములే పాపహరణము సహరాజు విడువని
పూజ్యపాదములు ॥రా॥
నీ పాదుకలే ధర్మరాజ్యం భరతుడు విడువని సత్యపాలన ॥రా॥
ఎంగిలి ఫలములే ఎనలేని ప్రేమ శబరి విడువని భక్తిప్రేమ ॥రా॥
ఆలింగనమే ఆలయమూ అంజనేయుడు నిలుపుకొన్న ఆలయము ॥రా॥
నీ చరణములే శరణాగతము విభీషణుడు విడువని చరణములు ॥రా॥
నీ భజనలు మేము విడువము మము దయచూడుము
దయామయా సరోజాక్ష ॥రా॥

# 51

రామ రామ రామ రాముని భజనలు చేయండి ప్రార్థన చేయండి ॥రా॥
పద్మాక్షుని పద్మనాభుని ఆ చల్లనిచూపులు కోరగ
భజనలు చేయండి రాముని ప్రార్థన చేయండి ॥రా॥
కమలాక్షుని కమలాకరుని కరుణను కోరగ స్మరణలు చేయండి
రాముని భజనలు చేయండి ॥రా॥
వనజాక్షుని విజయపాలుని చరణకమలములు కోరగ
భజనలు చేయండి రాముని ప్రార్థనలు చేయండి ॥రా॥
జలజాక్షుని జానకిరాముని జన్మతరింప కోరగ జపములు చేయండి
రాముని పూజలు చేయండి ॥రా॥
సరోజాక్షుని సుందరాంగుని పదముల కడుగగ ప్రార్థన చేయండి
రాముని భజనలు చేయండి ॥రా॥

## 52

శ్రీరామ రామ సీతారామ శృంగార రామ మమ్మేలుమయ్య
మా ఇంటి రామ ॥శ్రీ॥
జానకిని చేకొని జగమెల్ల ఏలిన జగదభిరామా మమ్మేలుమయ్యా
మా ఇంటి రామా ॥శ్రీ॥
అరణ్యవాసులకు అభయమిచ్చిన ఆరాధ్యరామా మమ్మేలుమయ్యా
మా ఇంటి రామా ॥శ్రీ॥
శరణను వారికి శరణొసంగిన కారుణ్య రామా మమ్మేలుమయ్య
మా ఇంటి రామా ॥శ్రీ॥
దయామయుడవై దుష్టులకావిన ధర్మప్రభువా మమ్మేలుమయ్యా
మా ఇంటి రామా ॥శ్రీ॥
చల్లని చూపులు మాపై చల్లుమయ్యా సరోజాక్షా మమ్మేలుమయ్యా
మా ఇంటి రామా ॥శ్రీ॥

## 53

పూలు కోయను రారండి పూజలు చేతము రారండి ॥పూ॥
సీతాదేవిని అలంకరించి శ్రీరాముని దీవనపొందగ ॥పూ॥
జానకిజడలో అందముగా సుగంధమైన పూలను ముడువను ॥పూ॥
సీతమ్మ తల్లికి రంగురంగుల మాలలు కట్టి అలంకరించి
దీవన పొందగ ॥పూ॥
సీతమ్మతల్లి పొన్నను మల్లె జాజి గులాబీలతో అలంకరించి
దీవన పొందగ ॥పూ॥
సీతమ్మతల్లి పాదములకు పారిజాతముల పూజలు వేయగ ॥పూ॥
సీతమ్మతల్లి సౌభాగ్యవతిని సరోజపూల పూజలు వేయగ ॥పూ॥



పూలు కోయను రారండి  పూజలు చేతము రారండి

## 54

తాపసుల రక్షించ తాటకిని వధించిన ధర్మపాలక మమ్మేల ఏలవు
శ్రీరామచంద్ర శ్రీరామచంద్ర ॥శ్రీ॥
శ్రీ జానకిని చేకొని జగమెల్ల ఏలిన జగదభిరామా మమ్మేల
ఏలవు శ్రీరామచంద్ర శ్రీరామచంద్ర ॥శ్రీ॥
పరశురాముని తేజస్సు స్వీకరించి పరాక్రమశాలి అయిన
పరమేశ్వర మమ్మేల ఏలవు శ్రీరామచంద్ర శ్రీరామచంద్ర ॥శ్రీ॥
సుగ్రీవుని ప్రార్థన మన్నించి వానరుల కాపాడిన విశ్వపాలక
మమ్మేల ఏలవు శ్రీరామచంద్ర శ్రీరామచంద్ర ॥శ్రీ॥
దశకంఠుని వధించి ధర్మస్థాపనచేసిన దశరథ రామ మమ్మేల
ఏలవు శ్రీరామచంద్ర శ్రీరామచంద్ర ॥శ్రీ॥
మా ప్రార్థనలు మన్నించి మమ్మేలుమయ్యా సూర్యవంశోద్ధార
సరోజాక్షా శ్రీరామచంద్ర శ్రీరామచంద్ర ॥శ్రీ॥

## 55

కరుణాలవాలా కృపానిధి మా కండ్లు తెరచి భక్తిని నిలుపుము
కమలాక్షరామా శ్రీరామా ॥క॥
నీవు కాపాడకున్న దిక్కెవ్వరు మాకు దీనదయాళూ దయామయా
దశరథరామా శ్రీరామా ॥క॥
నిధులు కోరలేదు నీపూజ కోరాము భక్తి మాలోనిలుపు
భద్రాద్రివాసా మా పుణ్యమూర్తి శ్రీరామా ॥క॥
నిన్నునమ్మినాము నీనామమే చాలు చపలత పోగొట్టు జానకిరామా
జగదభిరామా శ్రీరామా ॥క॥
నరపి జనాథా సరోజాక్షా నీ స్మరణేచాలు నిరతము మాకు దయ
చూపు మైథిలిరామా శ్రీరామా ॥క॥

## 56

సర్వమేలే సార్వభౌమ సత్యపాల శ్రీరామ ॥స॥
అయోధ్యప్రజల అదరించి ధర్మసంస్థాపన చేసిన దశరథరామా
భక్తిమాలో నిలుపుమయ్యా ॥స॥
గుహరాజు ప్రజల ఆదరించి ధర్మసంస్థాపన చేసిన గుణఖనిరాయ
శ్రీరామా భక్తి మాలో నిలుపుమయ్యా ॥స॥
తాపసుల ఆదరించి కాపాడి భక్తులచేసి ధర్మస్థాపన చేసిన
కోదండరామా భక్తి మాలో నిలుపుమయ్యా ॥స॥
అంగదునకు అభయమిచ్చి ఆనందరాజ్యము స్థాపనచేసిన
అయోధ్యరామా భక్తి మాలో నిలుపుమయ్యా ॥స॥
విభీషణునకు లంకనొసగి విశ్వమేలిన వైకుంఠ రామ భక్తి
మాలో నిలుపుమయ్యా ॥స॥
మాకందరికి ముక్తినిచ్చి మమ్మందరిని ఏలుమయ్యా సర్వమంగళ
శ్రీరామా సరోజాక్షా శ్రీరామా ॥స॥

## 57

సీతమ్మ మాయమ్మ శ్రీరామపత్ని చిరునవ్వు లొలికేటి
చిలకమ్మ తల్లి ॥సీ॥
నీ చిరునవ్వులే మాకు చల్లనిచూపులు మమ్మేలుకోవమ్మ
మా భాగ్యరాశి ॥సీ॥
చల్లని చూపులతో కనికరము చూపించి మమ్మేలుకోవమ్మ
కారుణ్య రాశి ॥సీ॥
నీ దివ్యవిలాసమే మాకు దీవెనతల్లి మమ్మేలుకోవమ్మ
కౌసల్య కోడల ॥సీ॥
సరోజాక్షి నిన్ను నమ్మి ఉన్నామమ్మ మమ్మేలుకోవమ్మ
సీతమ్మ తల్లి ॥సీ॥

## 58

భక్తులనంతా పాలనచేసిన భక్త రక్షక పాహిమాం పాహిమాం
పాహిమాం శ్రీరామచంద్ర పాహిమాం ॥భ॥
రామ రామ రామ రామని నోరారగ పలకండి నైవేద్యములను
ఇవ్వండి ॥భ॥
సీతారామ సీతారామని శృంగారముగా పలకండి సీతాఫలముల
ఇవ్వండి ॥భ॥
జయరామ శ్రీజయరామ అని జపములనే వేయండి
చందనముతో సేవించండి ॥భ॥
కరుణాలవాలా కారుణ్యరామా అని కనికరించమని
అడగండి కనకాంబరముల పూజించండి ॥భ॥
దశరథ నందన శ్రీరామా అని ధ్యానముచేసి పలకండి ఫలముల
నొసగి సేవించండి ॥భ॥
సరోజాక్ష శ్రీరామా అని సర్వావస్థల పలకండి
హారతులనే ఇవ్వండి ॥భ॥

## 59

శ్రీరామ జయరామా జయరామా రామ రామ ॥శ్రీ॥
చంద్రవదన జయరామ చందనమందుకో జయరామ ॥శ్రీ॥
అజానుబాహు జయరామ ఆనందమొసగు జయరామ ॥శ్రీ॥
నీలమేఘశ్యామ జయరామ నీరాంజనమందుకో జయరామ ॥శ్రీ॥
శృంగారవందన జయరామ శుభముల నొసగు జయరామ ॥శ్రీ॥
పద్మనాభ జయరామ పాదపూజనందుకో జయరామ ॥శ్రీ॥

అభయహస్త జయరామ ఆశీర్వదింపుము జయరామ ॥శ్రీ॥
శ్యామసుందర జయరామ శాంతినొసగు జయరామ ॥శ్రీ॥
సర్వమంగళము జయరామ సరోజ పూజలందుకో జయరామ ॥శ్రీ॥

## 60

రామనామమే మోక్షమార్గము రామ రామ యని పలకండి ॥రా॥
రఘువంశ్యుని రామ నామము రమ్యమైన రామనామము ॥రా॥
సూర్యవంశ్యుని రామనామము శుభముల నిచ్చు రామనామము ॥రా॥
దశరథ నందనుని రామ నామము దీవెన లొసగు
రామ నామము ॥రా॥
కౌసల్య తనయుని రామ నామము కారుణ్యమొసగు
రామ నామము ॥రా॥
సరోజాక్షుని రామనామము సర్వవేళల స్మరింపు రామనామము ॥రా॥

## 61

రామరామ శ్రీరామా మాకుదొరికే జెప్పుడు రామ ॥రా॥
అహల్య మనస్సున నిలిచి ఉన్న ॥రా॥
సీతాదేవి ప్రేమలో దాగిన ॥రా॥
లక్ష్మణస్వామి నిన్ను విడువడు ॥రా॥
భరతుడు నిన్ను అసలే విడువడు ॥రా॥
శబరిదేవి విడుచునా మాకు ॥రా॥
అంగదుని ఆత్మలో ఉన్న ॥రా॥
హనుమంతుని హృదయంలో ఉన్న ॥రా॥
సరోజాక్షా మా మనస్సున భక్తిని నిల్పు ॥రా॥

## 62

భజనలు చేసెదము భక్తితో ప్రార్థన చేయుదము ॥భ॥
సోమవారము సర్వేశ్వరుని స్వారస్యముగా ॥భ॥
మంగళవారము మంగళకరుని మైమరపులతో ॥భ॥
బుధవారమున భక్తపాలుని పారవశ్యముతో ॥భ॥
గురువారమున గుణఖనిరాముని కరుణించమని ॥భ॥
శుక్రవారమున శ్యామసుందరుని శ్రద్ధతో మనము ॥భ॥
శనివారమున శృంగారరూపుని శక్తికొలది ॥భ॥
ఆదివారమున అద్భుతరాముని ఆనందముతో ॥భ॥
సర్వవేళల సర్వావస్థల సర్వోత్తముని సంరక్షించమని ॥భ॥

## 63

హారతులందుకో తల్లి మంగళహారతులందుకో ॥హా॥
వరలక్ష్మి వనోజాక్షి విజయలక్ష్మి వీరలక్ష్మి ॥హా॥
పద్మదళాక్షి పద్మావతి పుణ్యరాశి ప్రఫుల్లనేత్రి ॥హా॥
దేవ దేవీ దీనదయాళు దివ్యమూర్తి దీనబంధు ॥హా॥
సరోజాక్షి సుగుణాలరాశి సర్వేశ్వరి సౌభాగ్యరాశి ॥హా॥

## 64

రామయ్య శ్రీ రామయ్య కరుణచూపుము ॥రామయ్య॥
కలము పట్టి వ్రాయగనే కలతలన్ని కరిగిపోవునా ॥రా॥
కలములోనా నీ నామము నిలుచునట్లు శక్తినొసగుము ॥రా॥
కల్ల కపటము పోగొట్టి కలతదీర్చి కావుమయ్య రామ ॥రా॥
కమలాక్ష కమలలోచన కనికరించి కరుణచూపుము రామ ॥రా॥
కైవల్యమునకు దారిచూపి కరుణించుము సరోజాక్ష ॥రా॥

## 65

రామ రామ శ్రీరామ పద్మపత్రాక్షా శ్రీరామ ॥రా॥
ఆనందముతో ఆదరించుము అహల్యాదేవి తోడు మాకు ॥రా॥
పట్టిన పదములు వీడము రామా పవనకుమారుడు తోడుమాకు ॥రా॥
విశ్వాసముతో వేడుకొందుము విభీషణుడే తోడుమాకు ॥రా॥
ఉత్సాహమును విడువము రామా ఉడుతభక్తే తోడుమాకు ॥రా॥
స్మరణలు ఎప్పుడు విడువము రామా సరోజాక్షుడే తోడుమాకు ॥రా॥

## 66

నీ దయ మాపై కలుగకున్న [illegible] రామ ॥నీ॥
లక్ష్మణస్వామిపై చూపిన ప్రేమను మాపైకూడా చూపుము రామ ॥నీ॥
భరతుని చూపిన చల్లనిచూపులు మాపైకూడా చూపుము రామ ॥నీ॥
కాకాసురునిపై చూపినదయను మాపైకూడా చూపుము ॥నీ॥
ఋషులందరిపై చూపిన దయను మాపైకూడా చూపుము రామ ॥నీ॥
సరోజాక్షా నిన్నే నమ్మినమాపైకూడా దయచూపుము రామ ॥నీ॥

## 67

రామ నామము విడువక పలకండి ॥రా॥
మహాత్ములంతా ఎన్నిపలికిన నామము ॥రా॥
గాంధిమహాత్ముడు మనసార పల్కిన నామము ॥రా॥
రామదాసు భక్తితో స్మరించి దారిచూపిన నామము ॥రా॥
త్యాగరాజు తన్మయతతో కీర్తించి పాడిన నామము ॥రా॥
కర్మ జన్మల ఆనందనామము రామనామము ॥రా॥
శాంతినొసగి శక్తినొసగి ముక్తినొసగు రామ నామము ॥రా॥
విశ్వాన్ని పాలించు వినోదనామము రామనామము ॥రా॥
ఎల్లవేళల స్మరణచేయుగ సరోజాక్షుని మహిమతెలియును ॥రా॥

## 68

స్వాగతము స్వాగతము రామచంద్ర స్వాగతము ॥స్వా॥
సమస్త ప్రజలకు సార్వభౌమా దీనులపాలిట దీనదయాళా ॥స్వా॥
ఎల్లవేళల ఎల్ల ప్రజలను చల్లని చూపుల ఏలేస్వామి ॥స్వా॥
మహీపాలుడా మైథిలి రామ మమ్మేలుమయ్యా కరుణతోడ ॥స్వా॥
కనికరముతో కైవల్యమొసగి శాంతి నొసగు శ్యామసుందర ॥స్వా॥
సరోజ పూజలు చేకొనుమయ్యా సూర్యవంశ సుందరరూప ॥స్వా॥

## 69

రామ చరితము భక్తితోపాడుదమా భజనలు చేయుదమా ॥రా॥
భజనలు చేయగ చేయగ చేయగ తన్మయత్వము కలుగజేయును ॥రా॥
కీర్తనలను పాడగ పాడగ ముక్తిమార్గము కలుగజేయును ॥రా॥
పాడి పాడి భజనలుచేసి నర్తన కీర్తనచేయగా శాంతికల్గును ॥రా॥
భజనలుచేసి పాటలుపాడి నర్తనచేసి భక్తినివేడెదమా ॥రా॥
సరోజాక్షుని కీర్తించగనే శాంతిమార్గము చేకొనవచ్చును ॥రా॥

## 70

రామ రామ రామ సీతారామ జానకిరామ ॥రా॥
రామభక్తి సామ్రాజ్యమని త్యాగరాజు కీర్తించిన కీర్తన ॥రా॥
రామనామము మించిన నామము లేనేలేదని తులసిదాసు
పల్కిన పలుకు ॥రా॥
విధులను మించినది రామసన్నిధని త్యాగరాజు కీర్తించినకీర్తన ॥రా॥
భక్తులంతా ముక్తులని తులసిదాసు పల్కిన పలుకు ॥రా॥
ఎంతోమంది పల్కి పల్కి శాంతి ముక్తిసాధించిన నామము ॥రా॥
సరోజాక్షుని స్మరణలుచేయ శాంతి ముక్తికి దారి దొరకును ॥రా॥

## 71

ఏమయ్య రామయ్య ఎందుదాగితివయ్యా తెలుసుకోలేక తపించు
చున్నాము ॥ఏమయ్య రామయ్య॥
దారిచూపి మమ్ము దరిచేర్చుమయ్య తాతపనలు దీర్చి
కావుమయ్య ॥ఏమయ్య రామయ్య॥
ఎందు వెదికినను ఎప్పుడైనను నీవు దొరికెదవంటారు ఆదారి
ఏమిటో చూపుమయ్యా ॥ఏమయ్య రామయ్య॥

## 72

చల్లగచూచే రాముడుండగ చింతలుఏలనే మనసా భక్తులగాచే
రాముడుండగ చింతలు ఏలనే మనసా ॥చ॥
అహల్య శాపము అదరముతోడ బాపలేదా మనసా ॥చ॥
చంద్రవదనుడు చల్లనిరాముడు మనచింతలు తీర్చడా మనసా ॥చ॥
ముదుసలి శబరికి ముక్తినొసగి కాపాడలేదా మనసా కమలా
దళాక్షుడు కారుణ్యరాముడు మన చింతలు దీర్చడా మనసా ॥చ॥
చిన్న ఉడుతను చల్లగచూచి చేకొనలేదా మనసా సరోజాక్షుని
స్మరించి నమ్మిన స్వర్గానందమే మనసా ॥చ॥
ఎంతని వేడెద ఏమనివేడెద దారిఏమి తెలియక
తపించుచున్నాను ॥ఏమయ్య రామయ్య॥
నీవే మా రక్షకుడవు నీవే మాదైవము అని నమ్మిన మమ్ము
విడువకయ్య స్వామి ॥ఏమయ్య రామయ్య॥
సరోజాక్షునీ పాదముల విడిచేదిలేదయ్య మాపైన దయ
చూపుము కన్న తండ్రి ॥ఏమయ్య రామయ్య॥



సీతమ్మ తల్లికి చీరలు కట్టి

# 73

సీతమ్మ తల్లికి చీరెలు కట్టి సింగారించాలని ఉంది
చెల్లమ్మా ఓ చెల్లమ్మా జనకుని పత్ని సౌదామిని మనకు విడుమనా
మైథిలిని ॥చె॥
జానకి దేవికి జడలల్లి జాజులు ముడువాలనిఉంది ॥చె॥
కౌసల్య సుమిత్ర కైకలు విడుతురా మనకు తమకోడలిని ॥చె॥
భూపుత్రి సీతకు భూషణములతోను అలంకరించాలని ఉంది ॥చె॥
భక్తులంతా అమ్మను అల్లుకొనిఉన్నారు మనకు విడుతురా ॥చె॥
పద్మ దళాక్షికి పాదములు కడిగి పూజలు చేయాలనిఉంది ॥చె॥
సరోజాక్షికి భక్తితో సేవలుచేసిన దయకలిగి కృపచూపును ॥చె॥

# 74

పునర్వసు నక్షత్రమున పుణ్యపురుషుడై।
ఉద్భవించిన రామ మము పాలించుము రామ ॥పు॥
పుత్రశోకము దీర్చి కౌసల్య దశరథుల కానందమిచ్చిన
రామ మము పాలించుము రామ ॥పు॥
సీతమ్మను చేపట్టి జగముల్లెల్ల ఏమి మహారాజువైనట్టి రామ
మము పాలించుము రామ ॥పు॥
పంచవటిలోన పర్ణశాలను కట్టి ఋషుల కాపాడిన కోదండరామా
మము పాలించుము రామా ॥పు॥
వాలిచంపి సుగ్రీవునికి కిష్కింధా పట్టముకట్టి ఆనందమిచ్చిన
రామ మము పాలించుము రామా ॥పు॥
రావణుని చంపి సరోజాక్షిని చేకొని ధర్మస్థాపన చేసిన
రామా మము పాలించుము రామా ॥పు॥

## 75

రామ రామ రామ రామని పలకండి ఆనందముతో కొలవండి ॥రా॥

అంజనీసుతుడు ఆనందముతో పల్కిననామము ఆనందముతో
పలకండి ॥రా॥

వాయునందనుడు వారధిదాటి వైదేహిని కాంచి పల్కిన
నామము ఆనందముతో పలకండి ॥రా॥

సంజీవని తెచ్చి లక్ష్మణుని కాపాడి జయహనుమాను
పల్కిన నామము ఆనందముతో పలకండి ॥రా॥

సర్వపాలకుని సరోజాక్షుని సర్వవేళల సర్వావస్థల ఆనందముతో
పలకండి ॥రా॥

## 76

రామ రామ అనగానే భక్తులంతా కోరబడతారు
॥కావుమయ్యా రామయ్యా నీవే దిక్కు మాకయ్యా॥

రామ రామ అనగానే కాకాసురుడు కావుకావంటాడు ॥కా॥

రామ రామ అనగానే పండ్లన్ని ఇస్తుంది అవ్వశబరి ॥కా॥

రామ రామ అనగానే నిన్ను కీర్తిస్తాడు త్యాగారాజు ॥కా॥

రామ రామ అనగానే చిన్ని ఉడుత ఉడుక్కుంటుంది ॥కా॥

రామ రామ అనగానే హనుమంతుడు అడ్డమువచ్చు ॥కా॥

రామ రామ అనగానే రత్నాలిన్న కురిపిస్తాడు రామదాసు ॥కా॥

రామ రామ రామ రామని సరోజాక్ష నిను విడువముమేము ॥కా॥

# 77

శ్రీరామ జయ శ్రీరామా అని స్తోత్రముచేయుదము రాముని
సన్నిధి చేరుదమూ ॥శ్రీ॥
సూర్యవంశ రామ సుగుణాభిరామ మమ్మేలురామ అని ॥స్తో॥
రఘువంశ్య రామ రఘుకుల తిలక మమ్మేలు రామ అని ॥స్తో॥
జగదభి రామ జగన్మోహన మమ్మేలు రామా అని ॥స్తో॥
ధర్మపాలక దయామయ రామ మమ్మేలు రామాఅని ॥స్తో॥
సర్వేశ్వర సరోజాక్ష మమ్మేలు రామా అని ॥స్తో॥

# 78

ఏమయ్య రామయ్య ఎందుదాగున్నావు ॥ఏ॥
దాగిదాగి మాతో దోబూచులాడెదవా ॥ఏ॥
దోబూచులాడగ శక్తి మాకు లేదయ్య రామ దరిశనము మాకివ్వి
కరుణ చూపిన చాలు ॥ఏ॥
సరోజాక్షా నీవే దిక్కు మాకయ్య కాపాడుమయ్య
దీనరక్షక రామా ॥ఏ॥

# 79

రామ రామని పలికెడి అంజనీ సుతుడు అంజనేయ
॥పాహిమాం పాహిమాం భక్తాగ్రేసర పాహిమాం॥
నీవే మాకు మార్గదర్శివి గురువునీవే గుణరాయ ॥పాహి॥
భక్తి మనస్సున నిల్పుకొని భక్తుడవైతివి గుణరాయా ॥పాహి॥
చక్కని పాఠము నేర్పిమాకు చల్లగచూడుము గుణరాయ ॥పాహి॥
నిన్నే మేము నమ్మినామని సరోజాక్షునికి చెప్పుమయ్య ॥పాహి॥

## 80

రామ రామ శ్రీరామ సత్యపాల శ్రీరామ ॥రా॥
ధర్మపాల ధర్మరాజ దీనదయాళ దశరథనందన ॥రా॥
దుష్టశిక్షణ శిష్టరక్షణ చేసినావు ధర్మపాల ॥రా॥
శరణన్నవారికి శరణొసగావు దీనదయాళా శ్రీరామ ॥రా॥
సర్వ రాజ్యమున నిల్పినావు సత్యపాల సరోజాక్ష ॥రా॥

## 81

సరోజాక్ష సుందరాంగ సుమంగళ సర్వేశ్వరరామ ॥స॥
మందిరమున నిన్ను చూడగానే కనులపండుగాయెను హృదయ
మందిరమున నిలువుమయ్య శ్రీరామ ॥స॥
రామాయణము చదువగానే ఆనందమాయెను మా హృదయ
మందిరమున నిలువుమయ్యా శ్రీరామ ॥స॥
నీ దివ్య కీర్తనలు వినగానే చెవుల కింపులయెను మా హృదయ
మందిరమున నిలువుమయ శ్రీరామ ॥స॥
నీ దివ్యనామము పలుకగానే పారవశ్యమాయెను మా హృదయ
మందిరమున నిలువుమయ్య శ్రీరామ ॥స॥

## 82

రామ రామ రామ అనగానే ఆనందం కల్గును అమితానందం ॥రా॥
ఆనందంలో ఉన్నది శాంతి విడువక పలకండి ॥రా॥
శాంతిలోనే ఉన్నది సుఖము విడువక పలకండి ॥రా॥
సుఖములోనే చూడవచ్చును సరోజాక్షుని విడువక పలకండి ॥రా॥

# 83

జై జై రామ్ జానకిరామ్ రామ్ రామ్ జేజేరామ్ ॥జై॥
జగదభి రామ జానకి రామ ॥జై॥
అనంతమేలే ఆనందరామ ॥జై॥
బ్రహ్మాండమేలే భద్రాద్రివాసా ॥జై॥
సరోజ పూజిత సర్వభౌమ ॥జై॥
సర్వమంగళ సర్వేశ్వర ॥జై॥

# 84

శ్రీరామ శ్రీరామ శ్రీరామ జయ శ్రీరామ ॥శ్రీ॥
ఎన్నోతప్పులు చేశాము తప్పులు ఎంచకు శ్రీరామా ॥శ్రీ॥
తప్పులు ఎంచిన తాళలేము దీనులమయ్య శ్రీరామ ॥శ్రీ॥
దీనులమయ్య శ్రీరామ దీవెన లొసగుము శ్రీరామ ॥శ్రీ॥
అజ్ఞానులము శ్రీరామా జ్ఞానమొసగుము శ్రీ రామా ॥శ్రీ॥
రక్షణ వేడెద శ్రీరామ సంరక్షించుము శ్రీరామా ॥శ్రీ॥
మాకేమి తెలియదు శ్రీరామా సరోజపూజలందుకో సరోజపూజిత ॥శ్రీ॥

# 85

శ్రీరామ జయరామ సుగుణాలవాల గుణధామ ॥శ్రీ॥
కలవరమాయెను రామ మాయది కలవరమాయెను శ్రీరామా
నీనామ భజన మా మనమున నిల్పి కలతలు దీర్చుమురామయ్య ॥శ్రీ॥
ఏనాడు తీరును కలతలు మాకు ఏనాడు కలుగును శాంతి రామ
నీనామ భజనలు చేయమాకు శక్తినొసగి ముక్తినొసగుమురామ ॥శ్రీ॥
సరోజాక్షా నీ పదముల పీడము మమ్ముదయతో చూడుమురామ ॥శ్రీ॥

# 86

మైథిలి నాథా మనోహర మమ్మేలుమయ్యా మహాదేవా హా
మదిలోని కల్మషము పోగొట్టి భక్తిని నిలుపుము ॥మై॥
భజనలు చేయ కోరకునా భక్తి దిక్కు తెలియదే దీనదయాళా ॥మై॥
దిక్కు తెలియని మాకు జ్ఞానమొసగి మత్తు పోగొట్టుమిహా.. ॥మై॥
సర్వవేళల సర్వావస్థల నీ స్మరణలు చేయుము సరోజాక్ష ॥మై॥

# 87

ఏమయ్యా శ్రీరామ ఎందువెదికేవయ్యా రామ ఏమయ్యా శ్రీరామా ॥ఏ॥
వేదికలేని మాపై నీవు కోపించకుమా మాతండ్రి ॥ఏ॥
వెవకేశక్తి ఒసగి మాపై కరుణచూపుము మా తండ్రి ॥ఏ॥
సరోజపూల పూజచేతుము శక్తినొసగుము మా తండ్రి ॥ఏ॥

# 88

రామ రామ రామయ్యా నీవే మాకు దిక్కయ్యా ॥రా॥
అనంతంలో లీనమైన లావణ్యరామ దారిచూపుమయ్యా
విశ్వేశ్వర రామ ॥రా॥
విశ్వేశ్వర విశ్వమేలే వీరవర మమ్మేల రావయ్యా మేఘశ్యామ ॥రా॥
శ్యామసుందర సర్వమేలే సార్వభౌమ మమ్ము కావుమయ్యా
కరుణాలవాల ॥రా॥
కరుణాలవాల అందరిని కాచేటి కల్యాణరామ వల్లగామాడుము
చంద్రవదన ॥రా॥
చంద్రవదన జగమెల్ల ఏలేటి జానకిపతి జాగుచేయకుమా
సరోజాక్షా ॥రా॥

## 89

నీ చల్లని చూపులే చాలు మాకు శ్రీరామా జయ శ్రీరామ ॥నీ॥
ఎందరో మహానుభావులు ఎన్నో చెప్పారయ్యా ॥నీ॥
ఎందరు ఎన్ని చెప్పినకూడా అంతా ఒకటే శ్రీరామా ॥నీ॥
నిను వేడిన వారందరికి దొరికినది ఆ చూపులే ॥నీ॥
సరోజాక్షా నిన్ను పూజించగా దొరికేది అచల్లని చూపులే ॥నీ॥

## 90

రారా శ్రీరామ అలుగకు మా మీద దయచూపు ॥రా॥
నీవు అలిగిన మేము అగగలమా మామీద దయచూపు ॥రా॥
నీవు కాక మాకు దిక్కెవ్వరు మా మీద దయచూపు ॥రా॥
ఎల్లవేళల నిన్నే నమ్మినాము మామీద దయచూపు ॥రా॥
ఎందరికో కైవల్యమిచ్చావంట మామీద దయచూపు ॥రా॥
మేముచేసిన తప్పులు క్షమించు మామీద దయచూపు ॥రా॥
మమ్ము మన్నించురామా అలుగకు మామీద దయచూపు ॥రా॥
కలువపూల పూజచేతుము రామా మామీద దయచూపు ॥రా॥
కమ్మని ఫలముల అరగింపు చేసెద సరోజాక్షా దయచూపు ॥రా॥

## 91

రామ రామ రామ రామ రామ రామని పాడరమ్మ ॥రా॥
పాటపాడి పాటపాడి తన్మయము పొందరమ్మ ॥రా॥
నాట్యమాడి నాట్యమాడి ఆనందము పొందరమ్మ ॥రా॥
భజనచేసి భజనచేసి మనశ్శాంతి పొందరమ్మ ॥రా॥

పూజచేసి పూజచేసి పుణ్యము పొందరమ్మ ॥రా॥
హారతిచ్చి హారతిచ్చి మహానందం పొందిరమ్మ ॥రా॥
సరోజాక్షుని స్మరణలుచేసి సౌఖ్యమును పొందరమ్మ ॥రా॥

# 92

రామ రామ రామ చిలుక పలుకవేమే మాతోటి ॥రా॥
రామ రామను పలుకులో చేసెవున్నది తన్మయుల్పొముఉన్నది ॥రా॥
పలుకు లోనే పారవశ్య మున్నది పారవశ్యములో
ఆనందమున్నది ॥రా॥
ఆనందములో కాంతిఉన్నది కాంతిలోనే సుఖము ఉన్నది ॥రా॥
రామ రామ రామ అనగా సరోజాక్షుడు కైవల్యమొసగును ॥రా॥

# 93

శ్రీరాముని చరితమును చక్కగ పలకండి చెవులకింపుగ
పలకండి ॥శ్రీ॥
ప్రజల కాపాడ పరంధాముడు పునర్వసు నక్షత్రమున
ఉద్భవించెను ॥శ్రీ॥
ఆపద్బాంధవుడు అయోధ్యపాలింప ఆనందరాముడు
ఉద్భవించెను ॥శ్రీ॥
సర్వపాలకుడు సూర్యవంశమున కాంతినొసగ ఉద్భవించెను ॥శ్రీ॥
ధర్మపాలకుడు ధర్మరక్షకుడు దుష్టశిక్షణచేయ ఉద్భవించెను ॥శ్రీ॥
కల్యాణరాముడు కారుణ్యరాముడై కోరికలు దీర్ప
ఉద్భవించెను ॥శ్రీ॥
ప్రజల కాపాడ సార్వభౌముడు సరోజాక్షుడుద్భవించెను ॥శ్రీ॥

## 94

ఊయల లూచరే అమ్మలారా శ్రీరామునికి ఊయలలూచరే ॥శ్రీ॥
ముగ్గురు తల్లులు జలకమాడ సరోవరము వెళ్ళినారు ॥ఊ॥
శ్రీరాముడు కిలకిల లాడుచు బంగరుతొట్టెలో కళ కళలాడుచు
ఉన్నడమ్మ ॥ఊ॥
శ్రీరామునికి జోలలుపాడు చిరునవ్వులొలికించి ఆనందింప ॥ఊ॥
మేఘశ్యాముని చంద్రవదనుని సరోజాక్షుని నిద్రపుచ్చగ ॥ఊ॥

## 95

శ్రీరామ జయ శ్రీరామ జయరామ జై జై రామ ॥శ్రీ॥
కర్మ జనుల కాపాడ కారుణ్యరాముడై జన్మించిన ॥శ్రీ॥
దుష్టశిక్షణ శిష్టరక్షణ చేయ ధర్మపాలుడై జన్మించిన ॥శ్రీ॥
న్యాయ నీతి సత్యపాలనచేయుటకై జన్మించిన ॥శ్రీ॥
శరణన్నవారికి శరణొసగి శాంతిస్థాపనచేయగ జన్మించిన ॥శ్రీ॥
నిన్ను నమ్మినామయ్య నీరజాక్ష నిన్ను విడువము రామయ్య ॥శ్రీ॥
సరోజాక్షా నిను మరువము మమ్ము ఎప్పుడు పలువయ్య ॥శ్రీ॥

## 96

రఘువీర రణధీర రమ్యమైన రామచంద్ర జై జై జై జై జై జై
జై జై జగదభిరామ జయరామ ॥ర॥
తాటకిని చంపి విశ్వామిత్రుని యజ్ఞమును కాపాడి ఋషుల
కోర్కె తీర్చిన ॥ర॥
దండకారణ్యమున దుష్టశిక్షణ శిష్టరక్షణ చేసి ధర్మస్థాపనచేసిన ॥ర॥

వాలిని ఒకే బాణముతో చంపి సుగ్రీవునకు పట్టముకట్టి
సామ్రాజ్య మొసగిన ॥ర॥
పదితలల దుష్టరావణుని బాణముతో చంపి శాంతిచేకూర్చిన ॥ర॥
అయోధ్యప్రజల ఆనందముతో నింపిన సార్వభౌమ సరోజాక్షుని
నిను పూజింతుము ॥ర॥

# 97

భక్తుల పాలించువాడవని విని విని వీనుల విందాయెనయ్య
॥రామ రామ రఘురామ రామ రామ రఘురామ॥
నీభక్తులలో మము చేర్చుకొని దయతో కాపాడుమయ్య ॥రా॥
మమ్ముపాలించు దైవానివన్ని నమ్మి ఎంతో ఆశతో
ఉన్నామయ్యా ॥రా॥
ఏమి రామా ఏమయ్యా భక్తులంతా ఒకటేనయ్యా ॥రా॥
ఎందరెన్నో విధములుగా సర్మరణలెన్నో చేసెదరూ ॥రా॥
దీనులమైన మేముకూడా సరోజపూల పూజించెదము ॥రా॥

# 98

కోపగించకు కోదండరామా మమ్ముకావుము కల్యాణరామ ॥కో॥
ఎందరెన్ని పలికినాగాని మేము నిన్నువిడువము రామా ॥కో॥
ఏమితెలియని అంధులమయ్యా కండ్లుతెరిపి దారిచూపుము రామా ॥కో॥
పాలు నీళ్ళు తెలియని మాకు జ్ఞానబోధచేయుము రామా ॥కో॥
దీనులమయ్యా సరోజాక్ష మము మన్నించు మాపాలి దైవమా ॥కో॥

# 99

శ్రీరామునికి సేవలు చేయ భక్తులంతా రారండి భజనలుచేస్తూ రారండి ॥శ్రీ॥
రంగు రంగు పూలు చేకొని కనులకింపుగ రంగవల్లులుదిద్దను భజనలుచేస్తూ రారండి ॥శ్రీ॥
చామంతి పూలమాలలు కట్టి సుగంద చందనం చేకొని భజనలుచేస్తూ రారండి ॥శ్రీ॥
మల్లెపూల మాలలు కట్టి మంచి రుచిగల ఫలముల చేకొని భజనలుచేస్తూ రారండి ॥శ్రీ॥
కళ కళలాడే కనకాంబరాల మాలలుకట్టి కమలాఫలముల చేకొని భజనలుచేస్తూ రారండి ॥శ్రీ॥
తులసీ తోట మాలలుకట్టి తృప్తితోడ శ్రీరాముని సేవించ భజనలుచేస్తూ రారండి ॥శ్రీ॥
నిర్మల మనసుతో నీరాంజన మొసగి సరోజాక్షునికి మంగళము పాడను భజనలుచేస్తూ రారండి ॥శ్రీ॥

# 100

భద్రాచలమున నిను చూచుటకు తండోప తండములుగా వచ్చినాము
॥దండాలు అందుకో శ్రీరామ మా దండాలు అందుకో శ్రీరామా॥
నగుమోముతో నవమివాడు కౌసల్య ఒడిలో కిలకిలలాడే నిను చూచుటకు వచ్చినాము ॥దం॥
శృంగారముతో సిగ్గులొలికే సీతమ్మ ఒడిలో చిరునవ్వులొలికే నిను చూచుటకు వచ్చినాము ॥దం॥
కృపామయుడవై ఋషుల రక్షింప కోదండమును పట్టిన శౌర్యరామ నిను చూచుటకు వచ్చినాము ॥దం॥

దయామయుడవై దుష్టుల శిక్షించి ధర్మస్థాపన చేసిన
అయోధ్యరామా నినుచూచుటకు వచ్చినాము ॥దర॥
భక్తులంతా భజనలుచేసి పాటలు పాడుటూ సత్తరస చేస్తూ
సరోజ పూల పూజలు చేసి నినుచూచుటకు వచ్చినాము ॥దర॥

# 101

రామ నామము చెవుల కింపగును సీతరామ నామము
చెవుల కింపగును ॥రా॥
పలుమారులు పలికి పలికి మననము చేయగను ॥రా॥
ఆనందముతో పలుకగ పలుకగ విడువలేని దివ్యనామము ॥రా॥
దివ్యనామము స్మరణలుచేయగ శాంతికల్గు ముక్తి కల్గును ॥రా॥
సరోజాక్షుని పాదములు విడువక రామ రామ రామ రామన
తన్మయ మొసగి ఆనందమిచ్చును ॥రా॥

# 102

భక్తుల కాపాడే భాగ్య రామ
ప్రార్థన లందుకో పావన రామ
దీవన లొసగే దివ్య మూర్తి
ప్రార్థన లందుకో పావన రామ
దీవెన లొసగే దివ్య మూర్తి
ప్రార్థన లందుకో పావన రామ
విశ్వమేలే విశ్వేశ్వర
ప్రార్థన లందుకో పావన రామ
కనికరము చూపే కారుణ్య రామ

ప్రార్థన లందుకో పావన రామ
దుష్టుల శిక్షించే ధర్మపాల
ప్రార్థన లందుకో పావన రామ
శిష్టుల రక్షించే శాంత మూర్తి
ప్రార్థన లందుకో పావన రామ
సర్వమేలే సరోజాక్ష
ప్రార్థన లందుకో పావన రామ

# 103

విశ్వమేలే వీరాధి వీరా మమ్మేలుమయ్యా మహీపాల ॥వి॥
పవన పుత్ర హనుమానుని భ్రాతృప్రేమతో పాలించిన రామా ॥వి॥
తార కుమారుడు అంగదుని యువరాజు చేసి సంప్రీతి
నొసగిన రామా ॥వి॥
రావణుని సోదరుడు విభీషణునికి సామ్రాజ్య మొసగి
కరుణించిన రామా ॥వి॥
భరతునకు పాదుకల నొసగి ప్రజల కాపాడిన రామా ॥వి॥
సత్య న్యాయ ధర్మ కరుణతో ఏలే రామా నిను సరోజ పూల
పూజించెదము ॥వి॥

# 104

నీరజాక్ష రఘురామా నేరము లెంచకు శ్రీరామ మా నేరము ॥నీ॥
నేరము లెంచిన మేమాగలేము కరుణించి మము కావుము
శ్రీరామ ॥నీ॥
కనికరముంచి కైవల్య మొసగి మము ఏలుమయ్యా కౌసల్య
తనయ ॥నీ॥
సరోజాక్ష మనస్సున నిన్నే నిలుపు కొనేము మముకావుమయ్యా ॥నీ॥

## 105

భక్తుల పాలిట భక్తాగేసర రఘు రామా రఘు రామా
నీవేమాకు దిక్కయ్యా రఘురామా రఘురామా
పాటలుపాడి భజనలు చేసి భక్తిని కోరి వేడెదమయ్యా ॥నీ॥
చిందులువేసి నాట్యమాడి భక్తినికోరి వేడెదమయ్యా ॥నీ॥
ప్రార్థనలుచేసి ప్రసాదాలిచ్చి భక్తినికోరి వేడెదమయ్యా ॥నీ॥
సుగంధపూల పూజలుచేసి భక్తినికోరి వేడెదమయ్యా ॥నీ॥
సరోజాక్ష నిన్ను స్మరణలుచేసి భక్తినికోరి వేడెదమయ్యా ॥నీ॥

## 107

నిన్ను ఎన్నోవిధాల ఎన్నో నామముల తలచారయ్యా
॥శ్రీరామయ్యా ఓ రామయ్యా॥
కొందరేమో నిన్ను గోవిందుడన్నారు ॥శ్రీ॥
అందరూకలసి నిను ఆది పురుషుడన్నారు ॥శ్రీ॥
ఇంకొందరు నిను ఇలవేల్పు అన్నారు ॥శ్రీ॥
మరికొందరు నిను మహేంద్రుడన్నారు ॥శ్రీ॥
హరిభక్తులంతా నిను హరిహరి అన్నారు ॥శ్రీ॥
నందగోపులు నిను గోపాలుడన్నారు ॥శ్రీ॥
ఎవరెన్ని విధాల ఎన్ని నామముల తలచినను సరోజాక్షా
భక్తులే నీకు ప్రియతములయ్యా ॥శ్రీ॥

# 108

రామ రామ రామ రామని విడువక పలకండి దయామయుఁడు
శ్రీరామచంద్రుడు విడువకపలకండి ॥రా॥
శరభంగ సుతీక్ష్ణ అగస్త్యాది మునులు పొగడి పలికిననామము ॥రా॥
అహల్య శబరి స్వయం ప్రభాది భక్తులు ప్రేమతో జపించి
పలికిన నామము ॥రా॥
కాకాసుర జటాయువు సంపాతి పక్షులు కూడా ప్రేమతో
పలికిన నామము ॥రా॥
ఉడుత అంగద అంజనేయులుభక్తి ప్రేమతో పలికిననామము ॥రా॥
సరోజాక్షుని ప్రేమ భక్తితో అందరూపల్కి శాంతి పొందిన
నామము ॥రా॥

# 109

పొగడ పూల పూజలుచేయండి పట్టాభిరామునికి మగువలారా
మంగళ హారతు లివ్వండి ॥హా॥
రత్నకిరీటము ధరియించి సింహాసనము స్వీకరించిన పట్టాభి
రామునికి ॥హా॥
చల్లని తల్లి జానకమ్మకు సింహాసనము వసగ భాగమిచ్చిన
పట్టాభిరామునికి ॥హా॥
తోడు నీడైన లక్ష్మణస్వామి చత్రము పట్టగ సింహాసనము
స్వీకరించిన పట్టాభిరామునికి ॥హా॥
సోదరులైన శత్రుఘ్న భరతులు వింజామరలు వీయగ
సింహాసనము స్వీకరించిన పట్టాభిరామునికి ॥హా॥
పదములు వీడని పవనకుమారుడు అంజలిపట్టగ సింహాసనము
స్వీకరించిన పట్టాభిరామునికి ॥హా॥
సర్వమునేలే సార్వభౌముడు సర్వపాలుడు సరోజాక్షుడు
ధర్మపాలకుడు ధర్మరక్షకుడు ప్రభువైనాడు పట్టాభిరాముఁడు ॥హా॥

# 110

శ్రీరామ శరణు పాహిమాం శ్రితజనపాల పాహిమాం ॥శ్రీ॥
శిరమెత్తి నిన్ను శ్లాఘించేము ॥శ్రీ॥
ప్రేమతో నిన్ను ప్రార్థించేమూ ॥శ్రీ॥
భక్తితో నిన్ను పూజించేమూ ॥శ్రీ॥
పాటలు పాడి నిన్ను భజియించేమూ ॥శ్రీ॥
నాట్యమాడి నర్తించేమూ ॥శ్రీ॥
శ్రద్ధతో నిన్ను స్మరియించేమూ ॥శ్రీ॥
విడువక నిన్ను వేడుకొనేమూ ॥శ్రీ॥
సర్వము నీవే సరోజాక్షా ॥శ్రీ॥
నిన్నే మేము నమ్మినాము ॥శ్రీ॥

# 111

భజనలు చేయండి రామ రామని భజనలు చేయండి ॥భ॥
ఆనంద రాముడు అయోధ్యరాముని ॥భ॥
కారుణ్య రాముడు కౌసల్య రాముని ॥భ॥
ధర్మపాలుడు దశరథరాముని ॥భ॥
సత్యపాలుడు సూర్యవంశుని ॥భ॥
నీతిమంతుడు నీరజాక్షుని ॥భ॥
న్యాయపాలుడు నిత్యకల్యాణుని ॥భ॥
శుభముల నొసగే శౌర్యరాముని ॥భ॥
భక్తులపాలిటి పుణ్యరాశియని ॥భ॥
సర్వమేలే సరోజాక్షుని ॥భ॥

## 112

రామ రామ రామ అనరే ఓ భక్తులారా రామ రామ రామ
అనరే ॥రా॥
రామ రామని అనగానే శాంతికల్గును సుఖశాంతి కల్గును ॥రా॥
రామ రామని అనగానే అంతులేని ఆనందము కల్గును ॥రా॥
రామ రామని అనగానే తృప్తితీర తన్మయము కల్గును ॥రా॥
రామ రామని అనగానే ఇంకా అనాలని ఆశ కల్గును ॥రా॥
రామ రామని అనగా అనగా నిర్మలమైన మనస్సు కల్గును ॥రా॥
రామ రామని అనగానే సరోజాక్షుని కృపకల్గును ॥రా॥

## 113

రావా రావా రామచంద్ర కావగరావా కరుణాల వాలా ॥రావా॥
నిన్నే నమ్మి ఉన్నామయ్యా దీనదయాళూ దయామయా ॥రావా॥
రావా రావా సీతమ్మతల్లి మమ్మేలరావా మముకన్న తల్లి ॥రావా॥
నీవుకాకా దిక్కెవ్వరమ్మ దీవెనలొసగి దయచూపు తల్లి ॥రావా॥
సీతారామ సీతారామని సర్వవేళల మిమ్మే తలతుము ॥రావా॥
రావా రావా సీతారామా సరోజపూల పూజచేతుము ॥రావా॥

## 114

మన్ననల నందుకో మహీపతి మమ్ము రక్షింపుము రఘుపతి ॥మ॥
మాకోర్కె దీర్చుము కోదండపాణి మమ్ము కరుణించుము
కౌసల్య రామా ॥మ॥
ఎందరికోర్కెలో దీర్చిన రామ రామ మమ్ము కావుము
కరుణాల వాల ॥మ॥
నీవేదిక్కు నీవే దైవము నిన్ను వేడము పాలించుమయ్యా
సరోజ పూజిత ॥మ॥

## 115

సరోజాక్షుని సర్వేశ్వరుని స్మరణచేయండి సీతారాముని
స్మరణ చేయండి ॥స॥

కన్నుల కింపగును శ్రీరాముని శోభచూడగ చూడగ
కన్నుల కింపగును ॥స॥

చెవులకు విందగును శ్రీరాముని చరితము వినగా వినగా
చెవులకు విందగును ॥స॥

పరవశ మొందుదమా శ్రీరాముని భజనలు పాడగ పాడగ
పరవశ మొందుదమూ ॥స॥

తన్మయ మొందుదిమూ శ్రీరాముని స్మరణలు చేయగ చేయగ
తన్మయ మొందుదమూ ॥స॥

ఆనందము పొందుదమూ రామ నామము విడువక పలికి
ఆనందం పొందుదమూ ॥స॥

## 116

భక్తులపాలిట భాగ్యరాశికి భజనలు చేసెమా రామ రామని
స్మరణలు చేదమా ॥భ॥

అందరుకూడి ఆనందముతో అరవిందాక్షునికి అర్ఘ్యమిచ్చి ॥భ॥

ప్రజలందరూ పరవశముతో ప్రభునికి పదములు కడిగి ॥భ॥

సర్వజనులు సర్వవేళల సరోజాక్షుని స్మరణలుచేసి ॥భ॥

## 117

మధురాతి మధురము రామనామము మనసార పలకండి
రామ రామని విడువక పలకండి ॥మ॥

రామ రామ రామా రామని మననము చేయ కల్గుతీపి ॥మ॥

ఎల్లవేళల ఎల్లప్పుడు రామ రామన కల్గుతీపి ॥మ॥

సరోజపూల పూజలుచేస్తు రామ రామన కల్గు తీపి ॥మ॥

# 118

దండాలయ దండాలు దశరథరామ దండాలు ॥దం॥
నీవేదిక్కు రామయ్య నిన్ను వీడము రామయ్య ॥దం॥
చరణాలు పట్టినామయ్య పదములు వీడము రామయ్య ॥దం॥
సరోజ దళాలు నీకయ్యా నీ దీవెనలన్ని మాకయ్య ॥దం॥

# 119

శ్రీరామ నామము మధురం మధురం మననము చేస్తే
ఇంకా మధురం ॥శ్రీ॥
మునివర్యులందరూ మనసార పలికి తన్మయముచెంది
ముక్తిని పొందిన ॥శ్రీ॥
వాయునందనుడు విడువక పలికి హృదయానందముతో
తృప్తిని పొందిన ॥శ్రీ॥
మా మొరాలించి మమ్ము కాపాడ మనసార ప్రార్థింప కరుణించిన ॥శ్రీ॥
అందరూకూడి సరోజాక్షుని నామము పలికి పలికి ఆనందముతో
చిందులువేసే ॥శ్రీ॥

# 120

నిన్ను నమ్మి నామయ్యా నీవే దిక్కు రామయ్య ॥ని॥
దిక్కులేని దీనులకంత దయచూపిన దశరథరామ ॥ని॥
కమల దళాక్షా కల్యాణరామ కరుణచూపుము కౌసల్యరామ ॥ని॥
రామ రామ శ్రీరామాయని ఎల్లవేళల తలచేము ॥ని॥
సరోజ పూల పూజచేసేము పుణ్యమొసగు పురాణపురుష ॥ని॥

## 121

రాముడంటే రాముడు ఆనందమొసగే రాముడు ॥రా॥
తల్లి కౌసల్యకు నగుమోము చూపి ఆనందమిచ్చిన రాముడు ॥రా॥
తాటకిని చంపి విశ్వామిత్రుని కానందమిచ్చిన రాముడు ॥రా॥
సీతను చేకొని జనకరాజు కానందమిచ్చిన రాముడు ॥రా॥
ఆతిధ్య మిచ్చిన గుహరాజుకు ఆనందమిచ్చిన రాముడు ॥రా॥
వారధిదాటిన వాయుపుత్రున కానందమిచ్చిన రాముడు ॥రా॥
విభీషణునికి పట్టముకట్టి ఆనందమొసగిన రాముడు ॥రా॥
ధర్మపాలనతో అయోధ్య ప్రజలకు ఆనందమొసగిన రాముడు ॥రా॥
సరోజపూల పూజలుచేయ ఆనందమొసగే రాముడు ॥రా॥

## 122

రాముడయ్యా రాముడు దశరథ తనయుడు రాముడు॥
రాముడయ్యా రాముడు కౌసల్య తనయుడు రాముడు ॥
రాముడయ్యా రాముడు తాటక సంహారుడు రాముడు ॥
రాముడయ్యా రాముడు శివధనుస్సు విరచిన రాముడు॥
రాముడయ్యా రాముడు జానకి వల్లభుడు రాముడు॥
రాముడయ్యా రాముడు లక్ష్మణ ప్రియుడు రాముడు॥
రాముడయ్యా రాముడు ఋషుల కాపాడిన రాముడు॥
రాముడయ్యా రాముడు వాలి సంహారుడు రాముడు॥
రాముడయ్యా రాముడు ఆంజనేయ ప్రియుడు రాముడు॥
రాముడయ్యా రాముడు రావణసంహారుడు రాముడు॥
రాముడయ్యా రాముడు అయోధ్యనేలిన రాముడు॥

## 123

కనికరించి మము కావుమయ్య కౌసల్య రామ॥
నిన్ను వీడము మము పాలించుమయ్య మైథిలినాథ॥
దయచూపి మము దీవించుమయ్య దశరథ రామ॥
పొన్నపూలతో నిన్ను పూజచేతుమయ్య వాల్మీకి రామ
జాలిచూపి. జ్ఞానమొసగుమయ్య జానకి రామ॥
పదములుపట్టిన భక్తులమయ్య భక్తపూజిత శ్రీరామ॥
శ్రీరామ జయశ్రీరామ సరోజ పూజిత శ్రీరామ॥

## 124

నిన్నే నమ్మినామయ్య మాపై దయచూపుమయ్య ॥ని॥
సత్య న్యాయ ధర్మ మెరిగిన దశరథ రాజ తనయుడవని ॥ని॥
దుష్టశిక్షణ శిష్టరక్షణచేసిన ధర్మపాలకుడవని ॥ని॥
అడవిపాలై సత్యపాలన చేసిన సీతా రాముడవని ॥ని॥
న్యాయమని పితృవాక్యము పాలించిన పట్టాభి రాముడవని ॥ని॥
నిత్యము నిన్నే ప్రార్థించెదము సరోజ దళముల పూజలుచేతుము ॥ని॥

## 125

పదములు పట్టిన పవనకుమారుడు వీడక స్మరించిన శ్రీరామ
నిను విడువము రఘురామ ॥ప॥
నిను కీర్తించి త్యాగరాజు విడువక స్మరించిన శ్రీ రామ నిను
విడువము రఘురామ ॥ప॥

భక్తితో భజించి రామదాసు వీడక స్మరించిన శ్రీ రామా
నిను విడువము రఘురామ ॥వ॥
రుచిగల ఫలముల నొసగిన శబరి వీడక స్మరించిన శ్రీరామా
నిను విడువము రఘురామ ॥వ॥
సరోజపూలు సమర్పణచేసి స్మరణలుచేసెదము శ్రీరామా
నిను విడువము రఘురామా ॥వ॥

# 126

దయచూడుము దశరథ తనయా మముపాలించుము
పట్టాభి రామా ॥ద॥
కరుణ చూపుము కౌసల్యతనయా మము బ్రోవుము భద్రాదిరామ ॥ద॥
మన్నించుము మైథిలి నాథా మమువీడకు వీరాగ్రేసర రామా ॥ద॥
తప్పులెంచకు తాటకమర్దన మము ఏలుకో ఏకాంతరామా ॥ద॥
సాష్టాంగములు చేసేము మము సంరక్షించు సరోజాక్ష రామా ॥ద॥

# 127

మా ప్రార్థనలందుకో పావన రామ ॥మమ్మేలుమయ్య మైథిలిరామ॥
మా పూజలందుకో పుణ్యమూర్తి ॥మ॥
మా సేవలందుకో సన్మార్గరామా ॥మ॥
మా హారతులందుకో అయోధ్యరామ ॥మ॥
సర్వమేకే సరోజాక్ష రామా ॥మ॥

# 128

ఏమిచేస్తే శ్రీరామా నిను తెలియగలము జానకిరామా ॥ఏ॥
పూజలుచేస్తే శ్రీరామ నిను తెలియగలమా జానకి రామ ॥ఏ॥
స్మరణలు చేస్తే శ్రీరామా నిను తెలియగలమా జానకి రామా ॥ఏ॥
భజనలు చేస్తే శ్రీరామ నిను తెలియగలమా జానకిరామా ॥ఏ॥
ఆత్మార్పణ చేస్తే శ్రీరామ నిను తెలియగలమా జానకిరామా ॥ఏ॥
మమ్ము కరుణించి సరోజాక్షా నిను తెలియగజేయి జానకిరామ ॥ఏ॥

# 129

మము బ్రోవగరావా రఘువరా మము కావగరావా రఘువరా ॥మ॥
నీవు కావకయున్న దిక్కెవరు మాకు ॥మ॥
నీవు బ్రోవకయున్న దిక్కెవరు మాకు ॥మ॥
ఎల్లవేళలను నిన్నే నమ్మినాము ॥మ॥
నీవు బ్రోవకున్న ఎవరు బ్రోతరు ॥మ॥
రామ రామ రామ శ్రీరామచంద్ర ॥మ॥
సరోజాక్ష రామా సర్వమేలే రామ ॥మ॥

# 130

మానేరాలన్ని మన్నించి మమ్మేలుకో శ్రీరామ॥
॥రామ రామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ॥
కల్మషమంతా పోగొట్టి కాపాడుము శ్రీరామ॥
తప్పులన్ని క్షమించి తన్మయ మొసగుము శ్రీరామ॥
అర్థముకాని అయోమయులము జ్ఞాన మొసగుము శ్రీరామ॥
సరోజాక్షా సుందరాంగ సార్వభౌమ శ్రీరామా॥

## 131

నీ చరణములే మా పెన్నిధి రామా ఓ శ్రీరామా॥
నీ నామమే మోక్షమార్గము రామా ఓ శ్రీరామా॥
నీ దీవెనలే మాకు రక్షణ రామ ఓ శ్రీరామా॥
నీ సన్నిధే మాకు పెన్నిధి రామ ఓ శ్రీరామ॥
నీ చల్లని చూపులే మాకు శరణము రామ ఓ శ్రీరామ॥
నీ కరుణే మాకు కటాక్షము రామ ఓ శ్రీరామ॥
నీ ఆశీర్వాదమే మా ఆనందం రామ ఓ శ్రీరామ॥
సరోజాక్షా చల్లగచూచి కాపాడుము రామ ఓ శ్రీరామ॥

## 132

భజనలు చేసెద శ్రీరామ నిన్నువేడెద శ్రీరామ ॥భ॥
రామ రామ శ్రీరామ రామ రామ సీతారామని ॥భ॥
నీ సన్నిధి వేడెద శ్రీరామ నను కరుణించుము శ్రీరామా ॥భ॥
జయరామ జానకిరామ కారుణ్యరామ కరుణాలవాలని ॥భ॥
చరణాలు వీడను శ్రీరామ శరణొసగుము శ్రీరామ ॥భ॥
రామరామ సీతారామ సరోజాక్షా సర్వేశ్వరా అని ॥భ॥

## 133

రాతినాతిగ చేసి రక్షించిన రామా మమువీడకు శ్రీరామ ॥రా॥
గుహుని ప్రేమతో కౌగలించిన రామా మమువీడకు శ్రీరామ॥
శబరి భక్తిని మెచ్చి ఆనందమిచ్చిన రామా మమువీడకు శ్రీరామ॥
కృపతో జటాయువుకు మోక్షమిచ్చిన రామా మము వీడకు శ్రీరామ॥
హనుమ హృదయంలో నిల్చినరామా మమువీడకు శ్రీరామ॥
ఎందరినో రక్షించిన సరోజాక్షా మమువీడకు శ్రీరామ॥

# 134

రఘువీరుడు శ్రీరామచంద్రుడు అయోధ్యప్రజల కాపాడిన రాముడు॥
కోదండపాణి శ్రీరామచంద్రుడు దండకారణ్య మునుల కాపాడిన రాముడు॥
వీరాధి వీరుడు శ్రీరామచంద్రుడు దుష్టుల శిక్షించి శిష్టులకాపాడిన రాముడు॥
ధర్మపాలకుడు శ్రీరామచంద్రుడు సత్యన్యాయముల కాపాడిన రాముడు॥
పుణ్యపురుషుడు శ్రీరామచంద్రుడు భక్తుల కాపాడిన శ్రీరాముడు॥
ఎల్లరినీ కాపాడే దీనదయాళా నన్ను కాపాడుమా సరోజాక్షా॥

# 135

అందరూ కూడి ఆనందముగా భజనలు చేతాము శ్రీరామునికి
భజనలు చేతామూ ॥అం॥
భజనలుచేసి తన్మయతతో చప్పట్లు కొడదామూ శ్రీరామునికి
భజనలు చేతాము ॥అం॥
చప్పట్లుకొట్టి చప్పట్లుకొట్టి నర్తనచేతాము శ్రీరామునికి
భజనలు చేతాము ॥అం॥
నర్తనచేస్తూ పరవశించి పాటలు పాడెదము శ్రీరామునికి
భజనలు చేతాము ॥అం॥
భక్తితోటి రామరామని ధ్యానముతో పలికెదము శ్రీరామునికి
భజనలు చేతాము ॥అం॥
సరోజాక్షుడు కరుణామూర్తిని ఆనందముతో భజనలు చేతాము
రామ రామ రామ రామని ॥అం॥

# 136

శ్రీరామ జయ శ్రీరామ కారుణ్యవాల శ్రీరామ ॥శ్రీ॥

నామనస్సు కలిగిన కలతను దీర్చి స్థిరముగ నీ నామము
నిలుపుము శ్రీరామ ॥శ్రీ॥

అవకతవకగా అల్లలాడే ఈ మనస్సున స్థిరముగ నీ నామము
నిలుచుశక్తి నొసగుము శ్రీరామ ॥శ్రీ॥

అయోమయులము అజ్ఞానులము జ్ఞానమొసగి నీ నామము
మనస్సున నిలుపుము శ్రీరామా ॥శ్రీ॥

దారితెలియని దీనులమయ్య శక్తి నొసగి స్థిరమున నీనామము
మనస్సున నిలుపుము శ్రీరామ ॥శ్రీ॥

ఎంతో దయగలవాడవని నిన్నే నమ్మినామయ్య సరోజాక్షా నీ
నామము స్థిరముగ మనస్సున నిలుపయ్య ॥శ్రీ॥

# 137

రామ రామ రావ మమ్మేలను రావా ॥రా॥

రామ రామ రామ తప్పులు క్షమించు రామ ॥రా॥

రామ రామ రామ దయచూడుము రామ ॥రా॥

రామ రామ రామ కరుణ చూపుము రామ ॥రా॥

రామ రామ రామ కలతలు దీర్చుము రామ ॥రా॥

రామ రామ రామ మా పిలుపు వినుము రామ ॥రా॥

రామ రామ రామ సరోజ పూజిత రామ ॥రా॥

# 138

నిన్నెందు వెదికేము రామ మేమెట్లు వెదికేము ॥ని॥
నీ బంగారు పిలుపువిన ఎంతో ఆశతో కాచియున్నాము ఎంత
వేడిన నీ పిలుపు రాదేమిరామా ॥ని॥
నీ చల్లని చూపు కావాలని ఎంతో ఆశతో కాచియున్నాము
ఎంతవెదికినా నీ చూపు దొరకదేమి రామ ॥ని॥
నీ కరుణకోసం ఎంతో ఆశతో కాచున్నాము ఎంతవేడినా నీ
కరుణ కలుగదేమి రామ ॥ని॥
నీవుతప్ప దిక్కెవ్వరు మాకు నముకరుణించి దరిచేర్చు
సరోజాక్షా నీకు సాషాంగము చేసేము ॥నీ॥

# 139

రామ రామ సూర్యవంశ రామ (2)
రామ రామ రఘుకుల రామ (12)
రామ రామ అయోధ్య రామ (2)
రామ రామ దశరథ రామ (2)
రామ రామ కౌసల్య రామ (2)
రామ రామ సీతారామ (2)
రామ రామ జానకిరామ (2)
రామ రామ సర్వేశ్వరరామ (2)
రామ రామ సరోజరామ (2)

# 140

ఎందరో మహానుభావులు నిన్ను ప్రార్థించి నీ సన్నిధి
చేరారు శ్రీరామ శ్రీరామ శ్రీరామ ॥ఎం॥
నిన్ను ప్రార్థించేమార్గము ఏమి నిన్ను సేవించే దారి ఏమి
శ్రీరామ శ్రీరామ శ్రీరామ ॥ఎం॥
ఏదారి తెలియని మేము తాళలేక తపించుతాము
శ్రీరామ శ్రీరామ శ్రీరామ ॥ఎం॥
మా తపనను దీర్చి మాకు దారిచూపుము శ్రీరామ
శ్రీరామ శ్రీరామ ॥ఎం॥
నీ సన్నిధి చేర వేడేము రామ మముకరుణించుము సరోజాక్ష
శ్రీరామ శ్రీరామ ॥ఎం॥

# 141

సీతారాముల పూజలు చేయగ
॥వెలువలారా రారండి వకవక రారండి॥
సీతాదేవికి సీతాఫలములు శ్రీరామునికి రామా ఫలముల
బుట్టల నిండుగ తేరండి ॥వె॥
సీతమ్మకు చక్కటి సువాసన పూలు కోదండ పాణికి కోటిరకాల
పూలు బుట్టల నిండుగ తేరండి ॥వె॥
జానకిదేవికి చందన పునుగు జవ్వాజులు రఘురామునికి ధూప
దీప హారతులు ఇవ్వగ రారండి ॥వె॥
సీతాదేవి సరోజాక్షుని చెంతనుండ మనకు కొరతలేదు పూజలు
చేసి భక్తిని కోరను రారండి ॥వె॥

## 142

రామచంద్ర రామచంద్ర మము బ్రోవరా నాస్వామి ॥రా॥

మముబ్రోవకున్న మేము ఏమి చేయవలెను స్వామి ॥రా॥

ఎల్లవేళల నిన్ను మేము తలచి తలచి సోలినాము ॥రా॥

మమ్ముకాచి కరుణచూపు నిన్నువీడము బ్రోవవాస్వామి ॥రా॥

సరోజాక్ష సుందరాంగ భక్తిమార్గము నేర్పవాస్వామి ॥రా॥

## 143

మమ్ము బ్రోవమయ్య సీతాపతీ మా భాగ్యమా శ్రీరామచంద్ర ॥మ॥

నీవు బ్రోవకున్న ఎవరు బ్రోతురు మాకు దిక్కు ఎవరు

కరుణించుమయ్య ॥మ॥

కావు కావుమని నిన్నే వేడగ జాగుచేయవలదు సీతాపతి ॥మ॥

నిన్నే నమ్మినాము దయచూపుస్వామి సరోజ పూల పూజ

చేతుము స్వామి ॥మ॥



నమస్కారము నమస్కారములు మా కన్నతల్లి

# 144

నమస్కారము నమస్కారములు మాకన్నతల్లి సీతాదేవికి
నమస్కారము ॥న॥

మము రక్షింపమని శ్రీరామునితో చెప్ప నిన్నుకోరేమూ
సీతమ్మ తల్లి ॥న॥

భాగ్యాలు కోరలేదు మీ సన్నిధి కోరామని జగన్నాధునితో
చెప్పు జానకి తల్లి ॥న॥

మమ్మేలుకొని ముక్తినిమ్మని మహీపాలునితో చెప్పు మైథిలిదేవి ॥న॥

పట్టిన పాదముల వీడమని తెలుపు పట్టపు రాణి మా
పట్టాభి రామునితో ॥న॥

మమ్ము మరువకుతల్లి సరోజాక్షునితో చెప్పి మమ్ము కావుమమ్మ
మా భాగ్యరాశి ॥న॥

# 145

తృప్తిలేక శాంతిలేక విందులుతొక్కకే మనసా రామ నామ
స్మరణలు చేయవే మనసా ॥తృ॥

తృప్తిలేని మనుజునికి శాంతిలేదు మనసా శాంతిలేని మనుజునికి
సౌఖ్యము లేదు మనసా ॥తృ॥

మనస్సుకు శాంతికోసము శ్రీరామ నామము విడువక
జపించు మనసా ॥తృ॥

రామ నామము పలికి పలికి తన్మయ మొందవే మనసా
సరోజాక్షుని హృదయమున నిలుపుకొనవే మనసా ॥తృ॥

## 146

ఎందు వెదికేది శ్రీరామా నిన్నెందు వెదికేది ॥ఎం॥
బ్రహ్మాండములో లీనమైన రామా నిన్నెందని వెదికేది ॥ఎం॥
భక్తులంతా నిన్ను పట్టుకొని ఉన్నారు నాకిక కనికరమా
శ్రీరామా ॥ఎం॥
ఏమితెలియని అల్పులము నిన్ను కనుగొను శక్తిని
ప్రసాదింపుమా ॥ఎం॥
దారి తెలియని అంధులమయ్యా రామా మాకండ్లు తెరిపించు
సరోజాక్షా ॥ఎం॥

## 147

మరువకురా రామయ్య మమ్ము మరువకుము శ్రీరామ ॥మ॥
నీవు మరచిన శ్రీరామ సీతమ్మ లేదా శ్రీరామ ॥మ॥
సీతమ్మ మరచిన ఓరామా హనుమంతుడులేడా శ్రీ రామ ॥మ॥
భక్తులంతా నీవారే నీవెట్లు మరతువు శ్రీరామ ॥మ॥
పాహిమాం శ్రీరామ రామఅని మొరపెట్టెదము శ్రీరామా ॥మ॥
మామొరలు విని సీతమ్మ నీతో చెప్పును శ్రీరామ ॥మ॥
మా మొరలువిని హనుమంతుడు నీతో చెప్పును శ్రీరామ ॥మ॥
మా మొరాలించి కాపాడుమయ్య సరోజాక్షా సీతారామా ॥మ॥

## 148

రామ రామ రామ శ్రీరామయని మదిని తలవండి మనుజులారా
విడువక పలకండి ॥రా॥
రామనామమే దివ్యనామము మదిని తలవండి మనుజులారా
విడువక పలకండి ॥రా॥

ఎంత తలచిన అంత ఫలితము రాముని తలవండి మనుజులారా
విడువక పలకండి ॥రా॥
భక్తులారా పరవశించి ఆనందముతో పలికిన నామము
మనసా విడువక పలకండి ॥రా॥
సరోజాక్షుని సర్వేశ్వరుని సర్వవేళల శ్రీఘ్రగత లవండి
మనుజులారా వీడక పలకండి ॥రా॥

# 149

సర్వేశ్వర రామ సర్వమంగళ రామ ॥రా॥
నీవే దిక్కు రామ దీనదయాళూ రామ॥
1 నిన్ను వీడము రామ విలుకొనుము రామ॥
కనికరించుమూ రామ కారుణ్య రామ॥
2 ఎంతని వేడేము రామ వీడకు రామ॥
పద్మ దళాక్షరామ సరోజ పూజిత రామ॥

# 150

రామ రామ రామ రామ రామ రామ జగదభిరామ ॥రా॥
వెలుగుతో సమానముగా నిర్మలమైనవాడు మా శ్రీరాముడురా ॥రా॥
నీటితో సమానమైన చల్లని మనస్సు కలది మా సీతమ్మ తల్లి
॥రామ రామ సీతారామ రామ రామ సీతారామ॥
నీడతో సమానంగా రాముని విడువనివాడు మా లక్ష్మణస్వామి
॥రామ రామ కోదండరామ రామ రామ కోదండరామ॥
గాలితో సమానమైన వేగము కలవాడు హనుమంతు
॥రామ రామ పట్టాభిరామ రామ రామ పట్టాభిరామ॥
సీతారామ లక్ష్మణ హనుమంతులకు సరోజపూల పూజలు చేతము
॥రామ రామ జగదభిరామ రామ రామ జగదభిరామ॥

# 151

దశరథరాజు కోర్కె దీర్చిన శ్రీరామా శుభమంగళం శ్రీరామ శుభమంగళం॥

కౌసల్య దేవిని సంతోషపెట్టిన శ్రీరామా శుభమంగళం శ్రీరామ శుభమంగళం॥

విశ్వామిత్రునికి తృప్తికలిగించిన శ్రీరామ శుభమంగళం శ్రీరామ శుభమంగళం॥

సీతమ్మకు ఆత్మానందమిచ్చిన శ్రీరామ శుభమంగళం శ్రీరామ శుభమంగళం

సరోజాక్ష సూర్యవంశ॥ సర్వమంగళం మా ఇంటి దైవమా శుభమంగళం॥

# 152

సూర్యవంశోద్ధారుడా మమ్మేలు స్వామి॥
ఈ అయోధ్యపాలక మమ్మేలు స్వామి॥
దశరథనందన మమ్మేలు స్వామి॥
కౌసల్య తనయ మమ్మేలు స్వామి॥
సీతమ్మ ప్రియుడ మమ్మేలు స్వామి॥
ధర్మసంస్థాపక మమ్మేలు స్వామి॥
సరోజాక్ష సుందరాంగ మమ్మేలు స్వామి॥

## 153

శ్రీరామ జయరామ దీనదయాళూ శ్రీరామ కోరికలు కోరము
మేము నిన్ను కోరికలు కోరము శ్రీరామా ॥శ్రీ॥
భజనలు చేతుము మేము నీకు భజనలు చేతుము శ్రీరామా ॥శ్రీ॥
పెన్నిధి కోరము మేము నిన్ను పెన్నిధి కోరము శ్రీరామ ॥శ్రీ॥
సన్నిధిచాలును మాకు నీ సన్నిధేచాలును శ్రీరామా ॥శ్రీ॥
సరోజపూల పూజలు చేతుము మేమునిన్ను శ్రీరామా ॥శ్రీ॥

## 154

కన్న తండ్రి మాపై కరుణ చూపవా రామ ॥క॥
ఎంత వేడినాను ఎంత కొలచినాను దయలేద మాపై దీన
రక్షక రామ ॥క॥
శబరి తల్లి నీకు పండ్లు ఇవ్వగానే ముక్తినొసగి నీవు కృప
చూపలేదా రామ ॥క॥
అంజనీ సుతుడు అంజలి నిడగానే అలింగనమిచ్చి కృప
చూపలేదా రామ ॥క॥
విభీషణునకు శరణు వేడగానే శరణొసగి నీవు కృప
చూపలేదా రామ ॥క॥
చిన్ని ఉడుత వారధిపై ఇసుక రాల్చగానే ప్రేమతోడ నీవు
కృప చూపలేదా రామ ॥క॥
సరోజ పూలతో నీకు పూజలు చేతాము (రామ) ముక్తినొసగి
మాపై కృపచూపుము స్వామి ॥క॥

## 155

నేనెవరిని వేడేది రామ నేనెవ్వరితో చెప్పుకునేది రామ ॥నే॥

నీవుతప్ప దిక్కెవరు నాకు దయతో నన్ను కాపాడుము రామ ॥నే॥

నిన్నే నమ్మినాను రామా నా ప్రార్థనలందుకో రామ ॥నే॥

పదములు పట్టినదానిని రామ పట్టిన పట్టు వీడను రామ ॥నే॥

భక్తుల కంటా ముక్తి నొసగిన సరోజాక్షా నన్నేలుకో రామ ॥నే॥

## 156

రామ రామ అని అనగానే ఆనందం పొంగుతుంది ॥రా॥

రామ రామ అని పలికి పలికి శాంతిని పొందవే మనసా ॥రా॥

రామ రామ అని తలచి తలచి తన్మయం పొందవే మనసా
ఆత్మానందం పొందవే మనసా ॥రా॥

రామ రామని స్మరణలుచేసి స్వర్గానందం పొందవేమనసా
సరోజాక్షుని విడువక స్మరించవే మనసా ॥రా॥

## 157

వందనాలన్నామయ్యా రామ నీకు వందనాలన్నామయ్యా ॥వం॥

ప్రార్థనలు చేశామయ్యా రామ నీకు ప్రార్థనలు చేశామయ్యా ॥వం॥

సాష్టాంగాలు చేశామయ్యా రామ నీకు సాష్టాంగాలు చేశామయ్యా ॥వం॥

భజనలు చేశామయ్యా రామ నీకు భజనలు చేశామయ్యా ॥వం॥


పూజలు చేశామయ్యా సరోజాక్షా నీకు పూజలు చేశామయ్యా ॥వం॥

# 158

ఏలుకోవయ్య మమ్మేలుకోవయ్య ॥ఏ॥
శ్రీరామ చంద్ర నిన్నే నమ్మినామయ్య ॥ఏ॥
రామ రామ సీతారామ శృంగార రామ యన్న మమ్ము ॥ఏ॥
కోదండముపట్టి శిష్టుల రక్షించిన కోదండరామ యన్న మమ్ము ॥ఏ॥
పితృవాక్య పరిపాలనచేసిన జగదభి రామయన్న మమ్ము ॥ఏ॥
ఎలుగెత్తి నిన్నువేడి శ్రీరామచంద్రయన్న మమ్ము ॥ఏ॥
భక్తులకు అభయమిచ్చి కాపాడిన సరోజాక్షాయన్న మమ్ము ॥ఏ॥

# 159

నీ పాదములను విడువము శ్రీరామా మమ్ము పాలించవా
ఓ రామా ॥నీ॥
అహల్య పట్టి ముక్తినొందిన ॥నీ॥
గుహుడు పట్టి విడువక సేవించిన ॥నీ॥
భరతుడు పట్టి శిరమున ధరించిన ॥నీ॥
శబరి పట్టు వీడక పూజలు చేసిన ॥నీ॥
హనుమంతుడు భక్తితో పూజించిన ॥నీ॥
శరణు వేడి విభీషణుడు పట్టిన ॥నీ॥
భక్తులంతా సరోజపూల పూజలు చేసిన ॥నీ॥



రామ రాము పరంధామ నీ పాదములు

## 160

రామ రామ శ్రీరామ రఘుపతి రాఘవ సీతారామ ॥రా॥
దశరథ నందన ధర్మపాలక ఆనందమొసగే అయోధ్యరామ ॥రా॥
కౌసల్య తనయ కారుణ్యరామ కైవల్యమొసగే కరుణాలవాల ॥రా॥
విశ్వామిత్ర ప్రియ విశ్వమేలిన రామ విజ్ఞానమొసగే విశ్వనాథ ॥రా॥
సీతామనోహర సత్యపాలక రామ సంరక్షించే సరోజాక్ష రామ ॥రా॥

## 161

ఏమి రామ కౌసల్యరామ కోపమెందుకు మామైన నీకు ॥ఏ॥
ఏమి తెలియని మూఢులమయ్య మమ్ము కాచేది నీవేకదయ్య ॥ఏ॥
కోపము నీకొద్దు మాకనులు తెరిపించి మము కావుమయ్య ॥ఏ॥
నీవు కోపగించకు మమ్ము కన్నతండ్రి నిను నమ్మినాము
శ్రీరామచంద్ర ॥ఏ॥
సర్వమేలే సరోజాక్షుడవని నిన్ను నమ్మి మేము పూజలుచేసేము ॥ఏ॥

## 162

రామ రామ శ్రీరామ ధర్మపాలక శ్రీరామ అని
భజనలు చేతామా ॥రా॥
చిందులు త్రొక్కుతు చిటికలు వేస్తూ ఆనందముతో
భజనలు చేతామా ॥రా॥
తాళాలువేసి పాటలుపాడి పరవశించి భజనలు చేతామా ॥రా॥
తధికిణ తోం అని నర్తనవేసి తన్మయతతో భజనలుచేతామా ॥రా॥
సరోజపూలు సమర్పణచేసి మహానందంతో భజనలుచేతామా ॥రా॥

## 163

శ్రీరాముని కల్యాణ కాక్షి చూచను రారండి భక్తులారా
చూచను రారండి ॥శ్రీ॥

రాముని మెడలో మాలవేయను సీతమ్మ వయ్యారముగా
నున్న కాక్షి ॥రా॥శ్రీ॥

విశ్వామిత్రుడు పట్టలేని ఆనందముతో పరవశించిన
సుందర కాక్షి ॥రా॥శ్రీ॥

జనకరాజు సౌదామిని పొంగిన ఆనందముతో
పులకితులైన కాక్షి ॥రా॥శ్రీ॥

దశరథరాజు గర్వముతో సీతను చేకొని కౌసల్యతో
ఆనందం పంచుకున్న కాక్షి ॥రా॥శ్రీ॥

జానకమ్మను చేపట్టి సరోజాక్షుడు ఓరమాపుల చూచి
సౌభాగ్య రాశిగా తలచిన కాక్షి ॥రా॥శ్రీ॥

## 164

లాలి ఊవరె అమ్మలారా నీలమేఘ శ్యామునికి ॥లా॥

పునర్వసున పుణ్యపురుషుడు ప్రజలకాపాడ ఉద్భవించిన
రామునికి ॥లా॥

ముగ్గురు తల్లులకు ముతిపెముతో విరుపమ్మలా చూపించిన
రామునికి ॥లా॥

కౌసల్య తల్లిని ప్రేమతోటి కౌగలించి ఆనందమిచ్చిన
శ్రీరామ చంద్రునికి ॥లా॥

దశరథ రాజునకు బోసినవ్వులతో పిలిచి వేష్టలు చూపి
సంతోషపరచిన రామునికి ॥లా॥

సరోజాక్షుడు సుందరాంగుడు దీవెనలొసగే దివ్యమూర్తి
శ్రీరామచంద్రునికి ॥లా॥

## 165

రామచంద్ర రామచంద్ర మమ్ము బ్రోవ రావయ్యా ॥రా॥
నీవు బ్రోవకున్న మాకు దిక్కు ఎవరు లేరయ్యా ॥రా॥
ఎందరినో బ్రోచినావు మమ్ము బ్రోవలేవయ్యా ॥రా॥
ఎందరినో బ్రోచినావు మమ్ము బ్రోవలేవయ్యా ॥రా॥
భక్తులను కాచినావు మమ్ము కావవేమయ్యా ॥రా॥
సరోజాక్షా నిన్ను మేము పూజచేసి వేడెదమూ ॥రా॥

## 166

చదువులు చదువగానే పండితుడు కాలేడు మనసా పట్టుదల
సాధన దైవకృప కావాలి మనసా ॥చ॥
కలము పట్టి రాయగానే కవిసామ్రాట్టు కాలేడు మనసా.
పట్టుదల సాధన దైవకృప కావాలి మనసా॥
శంఖములోని తీర్థము త్రాగగానే భక్తులు కాలేరు మనసా.
పట్టుదల సాధన దైవకృప కావాలి మనసా॥
పట్టుదలగా సరోజాక్షుని స్మరణలు చేయాలి మనసా
మనోవాంఛలు దైవకృపతో సాధించాలి మనసా।

## 167

శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామ అని
అనరండి ॥శ్రీ॥
సూర్యవంశోద్ధారక రామ రఘువంశ నాయకరామ
అని అనరండి ॥శ్రీ॥
దశరథ తనయ శ్రీరామ కౌసల్యనందన శ్రీరామ అని అనరండి ॥శ్రీ॥

విశ్వామిత్ర అనుచరుడా రామా తాటకి సంహార శ్రీరామ
అని అనరండి ॥శ్రీ॥
అహల్య పూజిత శ్రీరామ ముని జన సేవిత శ్రీరామ
అని అనరండి ॥శ్రీ॥
సీతా మనోహర శ్రీరామ లక్ష్మణ సేవిత శ్రీరామా అని
అనరండి ॥శ్రీ॥
భరతప్రాణ శ్రీరామ అయోధ్యపాల శ్రీరామ అని అనరండి ॥శ్రీ॥
సర్వమేలే శ్రీరామ సరోజ పూజిత శ్రీరామ అని అనరండి ॥శ్రీ॥
శుభముల నొసగే శ్రీరామ సర్వమంగళ శ్రీరామ అని అనరండి ॥శ్రీ॥

## 168

ద్వారము తెరవవా రామ నీ హృదయద్వారము తెరచి
మమ్ము చేర్చుకోవా రామ ॥ద్వా॥
భక్తులు కాచుకొని ఎదురుచూచే నీ హృదయ ద్వారము తెరచి
కావవా రామా ॥ద్వా॥
హనుమంతు హృదయంలో దాగిన రామ నీహృదయంలో
మమ్ము దాచుకోవా రామ ॥ద్వా॥
భక్తులకాచే సరోజాక్ష దీనులము మమ్ము నీహృదయంలో
పదిలముగా దాచుకో ॥ద్వా॥

## 169

సీతారాముల పూజించను బంగరు పీఠము అమర్చను రారండి
భక్తులారా రారండి ॥సీ॥
సీతరాముల పూజించను రారండి ॥సీ॥
పీఠము రంగుల రంగవల్లులతో అలంకరించను
భక్తులారా రారండి ॥సీ॥

మల్లె జాజి సంపంగి చామంతి తులసి దవనము మరువములతో
మాలలు కట్టి తేరండి ॥సీ॥
పట్టు పీతాంబరాలు రామునికి అమ్మ సీతమ్మకు రంగు రంగుల
సరిగ చీరెల భక్తితో తేరండి ॥సీ॥
పునుగు జవ్వాజి గంధములు పసుపు కుంకుమ అగరవత్తులు
సీతారాములకు అర్పించండి ॥సీ॥
సర్వమంగళ సీతారాములకు సరోజపూల పూజించి భక్తితో
మంగళ హారతులు ఇవ్వండి ॥సీ॥

# 170

రామ నన్ను కావవా శ్రీరామా నన్ను కావవా ప్రేమతోటి
నన్ను కావవా ॥రా॥
నా తప్పులను క్షమించి నన్ను ప్రేమతోటి కావవా ॥రా॥
నీవు కావకున్న నన్ను తాళలేను శ్రీరామచంద్ర కావవా ॥రా॥
నీ పాదములను నమ్మి నేను ఎల్లవేళల పూజ చేసెద ॥రా॥
రామ రామ రామ శ్రీరామ అని సరోజాక్షి
నిన్నే తలచెదనయ్య ॥రా॥

# 171

నేరాలెంచకు శ్రీరామా మా నేరాలెంచకు రఘురామ ॥నే॥
తెలిసి తెలియని అజ్ఞానులమయ్యా శ్రీరామ ॥నే॥
దుష్ట కాకాసురుని దయతో కాపాడిన రామా ॥నే॥
నీవే దిక్కని నమ్మిన మమ్ము కాపాడుము శ్రీరామా ॥నే॥
ఎల్లవేళల స్మరించేము నిన్ను సరోజాక్షి శ్రీరామా ॥నే॥

## 172

రామ రామ రామ రామ సీతారామా అని అనరండి ॥రా॥
సీతారామ అనగానే శాంతి కల్గును తెలియండి ॥రా॥
నిర్మలుడైన సీతారాముని మనమున నిలపండి ॥రా॥
సీతారామ సీతారామని విడువక పలకండి ॥రా॥
సీతారాముని పలికి పలికి పరవశింపండి ॥రా॥
సీతారాముని తలచి తలచి తన్మయమొందండి ॥రా॥
తన్మయములో శాంతిఉన్నది సరోజాక్షుని కనరండి ॥రా॥

## 173

భక్తుల ప్రార్థన మన్నించేది శ్రీరామచంద్రుడు కాదా మనసా
శ్రీరామచంద్రుడు కాదా ॥భ॥
నీవే దిక్కన దీవించేది శ్రీరామచంద్రుడు కాదా మనసా
శ్రీరామచంద్రుడు కాదా ॥భ॥
ప్రార్థనచేయ కరుణించేది శ్రీరామచంద్రుడు కాదా మనసా
శ్రీరామచంద్రుడు కాదా ॥భ॥
పదములు పట్టిన ముక్తినిచ్చేది శ్రీరామచంద్రుడు కాదా
మనసా శ్రీరామచంద్రుడు కాదా ॥భ॥
సరోజ పూజలు చేయ శాంతినిచ్చేది శ్రీరామచంద్రుడు కాదా
మనసా శ్రీరామచంద్రుడు కాదా ॥భ॥

## 174

చిత్రముగా ఉన్నదయ్యా నిన్ను కొలవను కొలవను రామా
శ్రీరామా ॥చి॥
ఎంతని కొలవను ఏమని కొలవను ఎట్లని కొలవను
రామా శ్రీరామా ॥చి॥

నిన్ను తలవను తలవను అర్థముకాకున్నదయ్యా రామ శ్రీరామ ॥వి॥
నా తపనను తీర్చి నీలో చేర్చుకోవా సరోజాక్ష రామ శ్రీరామ ॥వి॥
రామ రామ శ్రీరామా నన్ను మరువకు శ్రీరామ ॥వి॥

# 175

భూపుత్రిని చేకొని భూపాలుడైన భద్రాదీశ మమ్ము మరువకు
మహీపాల ॥భూ॥
కోదండము పట్టి అరణ్యపాలన చేసిన కోదండరామ
మమ్ము మరువకు మహీపతి ॥భూ॥
ధర్మాన్ని చేకొని ధర్మపాలుడైన దశరథ నందనా మమ్ము
మరువకు మహీపతి ॥భూ॥
భక్తుల చేకొని బ్రహ్మానందమిచ్చిన సరోజాక్షా మమ్ము
మరువకు మహీపతి ॥భూ॥

# 176

అహో అహో శ్రీరామ నీవెంత ఘనుడవు శ్రీరామ ॥అహో॥
దశరథ తనయుడవై ధర్మపాలనచేశావు శ్రీరామ ॥అ॥
కౌసల్య పుత్రుడవై కరుణామూర్తివైనావు శ్రీరామ ॥అ॥
భూపుత్రిని చేకొని భూపాలుడైనావు శ్రీరామ ॥అ॥
విశ్వామిత్రుని కోర్కెదీర్చి మునుల మెప్పు కొన్నావు శ్రీరామ ॥అ॥
వాలిని చంపి వానరుల కానందమిచ్చావు శ్రీరామ ॥అ॥
రావణుని చంపి దుష్టశిక్షణ శిష్టరక్షణ చేశావు శ్రీరామ ॥అ॥
నీ ఘనత ఏమని పొగడను సరోజాక్షా మమ్మేలుకో శ్రీరామ ॥అ॥

## 177

రక్షింపు రక్షింపు రక్షింపుమన మమ్మేలు ఓ రామచంద్ర
శ్రీరామచంద్ర సీతామనోహరా ॥ర॥
నీవు రక్షింపకున్న మమ్ము రక్షింపేవెవడూ ఏలవా ఓ
రామచంద్ర శ్రీరామచంద్ర సీతామనోహరా ॥రా॥
ప్రేమలు చూపేటి మా పుణ్యరాశి మము ఏలవా ఓ
రామచంద్ర శ్రీరామచంద్ర సీతామనోహరా ॥రా॥
పదములు పట్టి వీడము సరోజాక్షా మము ఏలవా ఓ
రామచంద్రా శ్రీరామచంద్రా సీతామనోహరా ॥రా॥

## 178

రామ రామ సీతారామ రామ రామ శ్రీరామ॥
విజయులై సీతారామ లక్ష్మణులు అయోధ్య విచ్చేసినారు దీవెన
పొందను రారండి రారండి ॥రా॥
విశ్వామిత్రుని కోర్కెపై తాటకి సంహారముచేసి విశ్వానికి
క్షేమము చేకూర్చి వచ్చినారు ॥రా॥
సుబాహుని చంపి మారీచుని తరమగొట్టి యజ్ఞము కాపాడి
మునుల సంతోషపరచి వచ్చినారు ॥రా॥
రాతిని నాతిగచేసి గౌతమునికి అహల్య నొప్పించి పూజ
లందుకొని అయోధ్య వచ్చినారు ॥రా॥
విశ్వామిత్రుని ఆజ్ఞపై మిథిలలో శివవిల్లు విరిచి జానకిని చేకొని
సీతాపతియై వచ్చినారు ॥రా॥
విజయుడై అయోధ్యను ఆనందంలో ముంచి దశరథ కౌసల్యల
ప్రేమ గొన్న సరోజాక్షా మమ్ము దీవించు రామా ॥రా॥

## 179

తేనెలొలుకు శ్రీరామనామము రుచిచూచి తెలియండి ॥తే॥
ఎందరో భక్తులు రుచి అనుభవించి ఆనందించి ముక్తి
నొందిన నామము ॥తే॥
త్యాగరాజు రామదాసు రుచిచూచి అనుభవించి ఆనందించి
ముక్తినొందిన నామము ॥తే॥
రామ నామాన్ని మించిన నామము ఇలలో లేదని తెలియండి ॥తే॥
రామ రామ శ్రీరామ అని ఎల్లప్పుడు పల్కి సరోజాక్షుని
కనగొనండి ॥తే॥

## 180

ఏమయ్య రామయ్య మానేరమేమయ్య మాకు। తెలియచేయవయ్య ॥ఏ॥
నేరాలు తెలియక తపించుతామయ్య మా నేరాలేమిటో
మాకు తెలుపవయ్య ॥ఏ॥
నీదృష్టిలో మమ్ము చేర్చుకోవా రామ మా తప్పులు మాకు
తెలియ చెయ్యయ్య ॥ఏ॥
సరోజాక్షా నీపై ఆశ ఉంచామయ్య మా తపన తీర్చి
మమ్మేలుకొని కావుమయ్య ॥ఏ॥

## 181

భద్రాదీశుడు మా రాముడు మమ్మేలుకొనే సీతారాముడు
॥రామ రామ శ్రీరామ భద్రాదీశ శ్రీరామ॥

గుంపులు గుంపులుగా పోయి భద్రాచలమును పూజించెదము
ఫలములు పూలు సుగంధద్రవ్యాలు చేకొనిపోయి అర్పించెదము ॥రా॥భ॥
సరోజ పూల పూజలుచేసి భద్రాచలమునకు సాష్టాంగము
చేసెదము ॥రా॥భ॥

# 182

మాచెయ్యి విడువకు శ్రీరామా మమ్ము మరచిపోకుమా
జయరామ ॥మా॥
నిన్ను వేడుకుంటాము కరుణచూపుము జయరామ శ్రీరామ ॥మా॥
నీవేకదా మాకు దారి చూపేది మా కలత దీర్చి మమ్ము
కావుమయ్యా ॥మా॥
పట్టిన పట్టు విడువము సరోజాక్ష నీలో చేర్చుకో
కరుణామయా శ్రీరామ ॥మా॥

# 183

రామ రామ శ్రీరామ రామ రామ అయోధ్య రామ ॥రా॥
హనుమంతుడు ఆనందంతో చిప్పిగంతులు వేసి రామ రామ
అని పలికిన నామము ॥రా॥
శబరితల్లి భక్తితోటి పరవశించి రామ రామ శ్రీరామ
అని పల్కిన నామము ॥రా॥
జటాయువు తపనతో రామ రామ శ్రీరామ అని స్మరించి
పల్కిన నామము ॥రా॥
గుహుడు పదములు పట్టి విడువక రామ రామ శ్రీరామ
అని పల్కిన నామము ॥రా॥
సరోజాక్షుని రామ రామ శ్రీరామ రామ రామ అయోధ్యరామ
అని స్మరించి తరించండి ॥రా॥

# 184

మనసార ఆశతీర సీతారాముని భజనలు చేయండి ॥మ॥
దశరధరామ కౌసల్యారామ జనకరాజ తనయ భూపుత్రి అని ॥మ॥
సూర్యవంశరామ రఘువంశోద్ధారక అయోధ్యరాణి కౌసల్య
కోడల అని ॥మ॥
నీలమేఘశ్యామ అజానుబాహు పద్మదళాక్షి స్వేత వర్ణఅని ॥మ॥
మమ్మేలుమయ్య మహీపాల సరోజాక్షి సర్వమంగళకరి అని ॥మ॥

# 185

తాటకి మర్దన శ్రీరామ దుష్టశిక్షక శ్రీరామ॥
శ్రీరామ శ్రీరామ శ్రీరామ జయ శ్రీరామ ॥శ్రీ॥
సీతా మనోహర శ్రీరామ శృంగార రామ శ్రీరామ ॥శ్రీ॥
వాలి సంహార శ్రీరామ శిష్టరక్షక శ్రీరామ ॥శ్రీ॥
దశముఖ మర్ధన శ్రీరామ ధర్మపాలక శ్రీరామ ॥శ్రీ॥
సరోజ పూజిత శ్రీరామ సర్వమేలే శ్రీరామ ॥శ్రీ॥

# 186

మా రామునికి కల్యాణం సీతమ్మతోటి కల్యాణం ॥మా॥
శివవిల్లు విరిచి సీతమ్మ కోసరం కాచున్నాడు ॥మా॥
సీతమ్మ శృంగారముగా అలంకరించుకొని వయ్యారముగా
వస్తున్నాది ॥మా॥
ఓరచూపులతో శ్రీరాముడు సీతమ్మనుచూచి పొంగిపోయాడు ॥మా॥
అందమైన పూలమాలతో వస్తున్న సీతమ్మను చూచి
మురిసి పోయాడు ॥మా॥


అందరూ ఆనందించగ సరోజాక్షుడు సీతమ్మ మాలలుమార్చారు ॥మా॥
సీతాకల్యాణ వైభోగమే మా రామయ్యకు కల్యాణమే
అని అందాము ॥మా॥

# 187

రామలాలి నీలిమేఘ వర్ణలాలి ॥రా॥
కౌసల్య దశరధుల తనయాలాలి ॥రా॥
బంగరుతొట్టిలో నిద్రించవే శ్రీరామలాలి ॥రా॥
ముగ్గురు తల్లుల మురిపించవే శ్రీరామ లాలి ॥రా॥
ముత్యాలహారము ఉరమున మెరయు రామలాలి ॥రా॥
సరోజాక్ష సుందరాంగ సర్వమంగళ శ్రీరామలాలి ॥రా॥

# 188

రామ రామ పరంధామ నీపాదముల స్మరింపవేము శ్రీరామ ॥రా॥
మా రామపాదము రాతిని నాతిగచేసి కైవల్యమిచ్చిన
పావన పాదము ॥రా॥
మా రామపాదము గుహుడు ప్రేమతో పూజించి కాంతి
నొందిన పావన పాదము ॥రా॥
మా రామపాదము భరతుడు భక్తితోపూజించి నమ్మిన
పావన పాదము ॥రా॥
మా రామపాదము మారుతి మరల మరల భజించేటి
పావన పాదము ॥రా॥
మా రామపాదము విభీషణుడు శరణుకోరి ముక్తి గొన్న
పావన పాదము ॥రా॥
మా రామపాదము భక్తులమంతా సరోజ పూల పూజచేసే
పావన పాదము ॥రా॥



రామ రామ పరంధామ నీ పాదములు

## 189

రామ రామ శ్రీ రామ రామ రామ సీతారామ ॥రా॥

నీ ఆశీర్వాదమే కదా మా రక్షణ నీ నామమే కదా మా
ముక్తి మార్గము ॥రా॥

నీ దీవెనేకదా మా పాపహరణము నీ స్మరణే కదా మా
భక్తి మార్గము ॥రా॥

నీ సన్నిధేకదా మా శాంతి మార్గము నీలో చేర్చుకోవా
మము సరోజాక్షా ॥రా॥

## 190

మాకెందుకు విచారము రామయ్యా నిన్నే నమ్మినామయ్యా ॥మా॥

నిన్ను నమ్మిన హనుమంతుని అలింగిన మొసలి కాపాడలేదా ॥మా॥

నిన్ను నమ్మిన శబరికి మోక్ష మొసగి కాపాడలేదా స్వామి ॥మా॥

సరోజాక్షుని నమ్మినవారికి శాంతికల్గును ముక్తి కల్గునుకదా ॥మా॥

## 191

వాయునందన వేగముగపోయి శ్రీరామునికి చెప్పు ॥వా॥

భక్తులంతా నీకోసం వేచి ఉన్నారని ॥వా॥

వాయువేగమున పోయి సంజీవితెచ్చి లక్ష్మణుని కాపాడి
శ్రీరాముని మన్నన పొందిన ॥వా॥

నర్తన కీర్తన భజన పూజలు చేస్తూ నిన్నే నమ్మి ఉన్నారని ॥వా॥

సీతమ్మ ఇచ్చిన చూడామణిని తెచ్చి రామునికిచ్చి ఆనంద
పరవిన భక్తాగ్రేసుడు ॥వా॥

నీ చరణముల నమ్మి నీ దీవెనల కోరి కాచుకొని ఉన్నారని ॥వా॥

అంజనీసుత చెప్పు అంజలి విది భక్తులంతా సరోజాక్షా
నిన్నే స్మరణలు చేస్తున్నారని ॥వా॥

## 192

మా దేవుడు శ్రీరాముడు మమ్మేలుకొనే మైథిలినాథుడు ॥మా॥
తల్లులకెల్లా తల్లి మా సీతమ్మ తల్లి చల్లగాచూచేటి
శ్రీరామ పత్ని ॥మా॥
మా ఇంటి దేవుళ్ళు సీతారాములు ఎల్లప్పుడు కాచేటి కరుణా
మూర్తులు ॥మా॥
పూజలు చేసేము సరోజ పూలతో సాష్టాంగాలు చేసేము
భక్తితో సర్వవేళల ॥మా॥

## 193

దశరథ రాముడు కౌసల్య తనయుడు మురిపాలు ఒలికించి
ఆనంద మిచ్చిన రాముడు॥
రాముడమ్మ రాముడు ఆనంద రాముడు॥
సీతాపతి రాముడు జనకరాజు అల్లుడు సీతను పెండ్లాడి
అయోధ్యకు రాణిని తెచ్చిన కల్యాణ రాముడు॥
రాముడమ్మ రాముడు కల్యాణ రాముడు ॥రా॥
అరణ్య రాముడు కుటీరవాసుడు దుష్టులచంపి శిష్టులరక్షించి
మునుల కాపాడిన శౌర్యరాముడు॥
రాముడమ్మ రాముడు శౌర్య రాముడు ॥రా॥
కారుణ్యరాముడు అయోధ్యపాలుడు సత్య న్యాయ ధర్మాల
పాలించి ప్రజల కాపాడిన కరుణాల వాలుడు॥
రాముడమ్మ రాముడు కరుణాల వాలుడు ॥రా॥
సరోజాక్షుడు సర్వమంగళకరుడు ఎల్లరిని ప్రేమతో పాలించి
కాపాడిన పట్టాభిరాముడు॥
రాముడమ్మ రాముడు పట్టాభిరాముడు ॥రా॥

# 194

రామ రామ శ్రీరామ సరోజాక్ష శ్రీరామా ॥రా॥
రామ నామము వాల్మీకి స్మరణలు చేసి తన్మయము పొందిన
రామ నామము ॥రా॥
రామనామము త్యాగరాజు కీర్తించి తన్మయము పొందిన
రామ నామము ॥రా॥
రామనామము రామదాసు భజనలు చేసి తన్మయము పొందిన
రామ నామము ॥రా॥
రామనామము తుకారాము పలికి పలికి తన్మయం పొందిన
రామ నామము ॥రా॥
రామ నామము భక్తులంతా ధ్యానముచేసి తన్మయమొందే
రామ నామము ॥రా॥

# 195

రామ రామ శ్రీరామ జై జై రామ శ్రీరామ ॥రా॥
తులసీ దళముల పూజ చేసెద దశరథ తనయ శ్రీరామ ॥రా॥
కనకాంబరాల పూజ చేసెద కౌసల్య తనయ శ్రీరామ ॥రా॥
మల్లెపూల పూజ చేసెద మైథిలిపతి శ్రీరామ ॥రా॥
చామంతి పూల పూజ చేసెద చక్రవర్తి శ్రీరామ ॥రా॥
సంపంగి పూల పూజచేసెద సర్వపాలక శ్రీరామ ॥రా॥
సన్నజాజుల పూజ చేసెద సర్వమంగళ శ్రీరామ ॥రా॥
సరోజపూల పూజచేసెద మము సంరక్షింపుము శ్రీరామ ॥రా॥

## 196

రండమ్మా రారండి రామునిపాదాలు కడుగను రారండి ॥రం॥
పాదాలు కడుగను బంగరు బిందెల నిండుగ పవిత్ర
జలాలుతో రండి ॥రం॥
పాదాలు కడిగిన జలాలు శిరస్సున దాల్చి మంచి వస్త్రముతో
తుడవను రారండి ॥రం॥
సుగంధ పూల మనసార పూజించి సరోజాక్షుని ధ్యానించి
పరమ పదము కోరండి ॥రం॥

## 197

రామ రామ శ్రీరామ రామ రామ శ్రీరామ ॥రా॥
దాశరథి ధర్మపాలక దయతో చూడుము శ్రీరామ ॥రా॥
కౌసల్యా తనయ కారుణ్యమూర్తి దయతో చూడుము శ్రీరామ ॥రా॥
అహల్య పూజిత పావనరామ దయతో చూడుము శ్రీరామ ॥రా॥
సరోజాక్ష సుందరాంగ దయతో చూడుము శ్రీరామ ॥రా॥

## 198

శ్రీరామ నామము శాంతి [illegible] ॥శ్రీ॥
కపులంతా సీతాన్వేషణకై [illegible] స్మరించిన నామము ॥శ్రీ॥
లంకను దాటి కార్యసిద్ధికై మారుతి [illegible] స్మరించిననామము ॥శ్రీ॥
సీతను కనుగొని ఆనందముతో (కపి) అంజనేయుడు
స్మరించిన నామము ॥శ్రీ॥
లంకను కాల్చి [illegible] హనుమంతుడు స్మరించిననామము ॥శ్రీ॥
చూచితి సీతనని [illegible] తెల్పి కపి శాంతితో
స్మరించిన నామము ॥శ్రీ॥

## 199

చిర చిర చర చర చిరుగులు చేయు సన్నిధి చేరాలి రాముని
సన్నిధి చేరాలి ॥చి॥

గల గల గలగల గజ్జలు కట్టి సన్నిధి చేరాలి
మా రాముని సన్నిధి చేరాలి ॥చి॥

గణ గణ గంగం గంటలు వాయించి సన్నిధి చేరాలి
మారాముని సన్నిధిచేరాలి ॥చి॥

చప్పట్లు కొట్టుచూ భజనలుచేస్తూ సన్నిధి చేరాలి మా
రాముని సన్నిధి చేరాలి ॥చి॥

పాటలుపాడి నర్తనచేసి ఫలమును కోరాలి మా రాముని
సన్నిధి చేరాలి ॥చి॥

సరోజాక్షుని సాష్టాంగముచేసి సన్నిధిచేరాలి మా రాముని
సన్నిధి చేరాలి ॥చి॥

## 200

రామ భజన చేయాలి శ్రీ రాముని భజన చేయాలి ॥రా॥

రామ రామ శ్రీరామ జయ జయరామ జగదభిరామ ॥రా॥

రామ రామ శ్రీరామ సీతారామ శృంగార రామాని ॥రా॥

రామ రామ శ్రీరామ పట్టాభిరామ పరంధామాని ॥రా॥

రామ రామ శ్రీరామ ధర్మపాలన దయానిధి అని ॥రా॥

రామ రామ శ్రీరామ సరోజాక్ష సుందరాంగాని ॥రా॥

## 201

పిలచిన పలుకుము శ్రీరామ మము పాలించుము శ్రీరామ ॥పి॥
విసువెందుకు శ్రీరామ మము పాలించను శ్రీరామ ॥పి॥
భక్తుల పాలించే శ్రీరామ మము పాలించవా శ్రీరామ ॥పి॥
దయకల వాడవే శ్రీరామ మము పాలించవా శ్రీరామ ॥పి॥
సరోజాక్షా నిను స్మరించేము మము పాలించుము శ్రీరామ ॥పి॥

## 202

అమ్మ సీతమ్మ నీ వయ్యారమేమి సీతమ్మ ॥అ॥
మా రాముని చూడను ఓరచూపులు చూచేవు ॥అ॥
మా రాముని చేపట్టి ఎంత సిగ్గు ఒలికించావు ॥అ॥
మా రాముని పరిణయమాడి లోకమాత వైనావు ॥అ॥
సరోజాక్షి సుందరాంగి నీవే మా పుణ్యరాశివి తల్లి ॥అ॥

## 203

మా రాముడేకదా జీవాధారము రాముడే కదా ॥మా॥
ఎల్లప్పుడు ఎల్లవేళల ఎంతో ప్రేమతో కాపాడేది ॥మా॥
మా సీతమ్మేకదా జీవాధారము సీతమ్మే కదా ॥సీ॥
ఎల్లప్పుడు ఎల్లవేళల ఎంతో చల్లని చూపుల చూసేది ॥సీ॥
సీతారాములే మనపాలి దైవాలు సరోజపూల పూజించండి ॥సీ॥

## 204

పావనగుణ రామ మము పాలించుము శ్రీరామ ॥పా॥
సుగుణాలవాల శ్రీరామ మము సంరక్షింపుము శ్రీరామ ॥సు॥
కరుణాలవాల శ్రీరామ మము కరుణించుము శ్రీరామ ॥క॥

దయానిధి శ్రీరామ మము దయజూడుము శ్రీరామ ॥ద॥
శాంతమూర్తి శ్రీరామ వడిగ కాపాడుము శ్రీరామ ॥శాం॥
సరోజ పూజిత శ్రీరామ మమ్మేలుకో శ్రీరామ ॥స॥

## 205

రామ రామ సీతారామ అంజనేయ సీతారామ ॥రా॥
సీతమ్మ మాయమ్మ శ్రీరాముడు మా తండ్రి హనుమంతుడు
మా గురువు ॥సీ॥
తల్లులందరికి తల్లి మా సీతమ్మతల్లి చల్లగా కాపాడి మము
కరుణించు మా కల్పవల్లి ॥రా॥
తండ్రు లందరి తండ్రి మా తండ్రి శ్రీరాముడు దయతో
పాలించి రక్షించు ధర్మపాలుడు ॥రా॥
భక్తులెల్లరిలో మేటి ఆంజనేయుడు రాముని హృదయంలో
నిల్చిన మార్గదర్శకుడు ॥రా॥
మమ్మెల్లప్పుడు కాపాడు సీతారామాంజనేయులు వీరి పదముల
పూజింతుము సరోజపూలలో ॥రా॥

## 206

మా మొరలు వినవా మా చింత దీర్చవా జనకుల తిలకమా
రామచంద్ర ॥మా॥
మా రామచంద్ర రఘువీర మా పాలి దైవమా మమ్ము
పాలించుము ॥మా॥
దిక్కులేని మాకు దిక్కు నీవేనయ్య దీనులము మేము
దయతో కాపాడు ॥మా॥
మా సరోజాక్షా సర్వమేలే రామా మమ్మెప్పుడు మరువక
మాచింత దీర్చుము

# 207

రాముని తెలియండి శ్రీరాముని తెలియండి ॥రా॥
దుష్టుల శిక్షించి శిష్టుల రక్షించెనని తెలియండి ॥రా॥
శబరి పూజలందుకొని మోక్షమిచ్చెనని తెలియండి ॥రా॥
చిన్న ఉడుతను ప్రేమించి కైవల్య మొసగెనని తెలియండి ॥రా॥
సత్యన్యాయ ధర్మముల పాలించెనని తెలియండి ॥రా॥
నీవే దిక్కని నమ్మినవారిని సంరక్షించునని తెలియండి ॥రా॥
సరోజాక్షుని భక్తితో పూజించ శాంతి కల్గునని తెలియండి ॥రా॥

# 208

శ్రీరాముడు చెంతనుండగా చింతలు ఏలనే మనసా మనల
కాపాడునుగా మనసా ॥శ్రీ॥
చింత చిగురుకు ఆశపడి చిద్విలాసుని మరువకు మనసా
స్మరణలుచేయవే మనసా ॥శ్రీ॥
వెర్రి వెర్రి ఆశలకు పోయి వెర్రివాడివి కాకు మనసా శ్రీరాముని
విడువకు మనసా ॥శ్రీ॥
రామ రామ శ్రీరామయని ఎల్లప్పుడు మనన చేయవే మనసా
సరోజాక్షుని సన్నిధికోరవే మనసా ॥శ్రీ॥

# 209

నిన్నేమని పిలిచేను ఏమని పొగడేను ఏమని కొలిచేను రామ ॥ని॥
జగదభిరామ జానకివల్లభ జగదోద్ధారక అని పిలవనా ॥ని॥
కరుణామయ కౌసల్య తనయా కైవల్యరామా అని పొగడనా ॥ని॥
పదములపట్టి ఫలములఒసగి హృదయములో దాచి కొలవనా ॥ని॥
ఏమి తెలియని దీనులము మా తపనను తీర్చు సరోజాక్షా రామా ॥ని॥

## 201

భక్తిని మించిన పాయసము లేమకదా ॥భ॥
రామ రామ శ్రీరామ రామ రామ పావన రామ ॥రా॥
పాయసములోని తీపికన్నా భక్తిలోని తీపి రుచికాదా శుచికాదా ॥రా॥
అన్యము తలచక భక్తిని తెలపిన శాంతికాదా శాంతికాదా ॥రా॥
తలచి తలచి తన్మయమునొంది సరోజాక్షుడు మనలవిడువడు ॥రా॥

## 211

బంగారం బంగారం శ్రీరామ నామము బంగారం వెలలేని బంగారం ॥బం॥
బంగారం బంగారం పరిశుద్ధనామము బంగారం వెలలేని బంగారం ॥బం॥
బంగారం బంగారం భక్తినొసగు నామము బంగారం వెలలేని బంగారం ॥బం॥
బంగారం బంగారం శాంతినొసగు నామము బంగారం వెలలేని బంగారం ॥బం॥
శ్రీరామ నామము పరిశుద్ధ నామము భక్తినొసగు బంగారు నామము ॥బం॥
సరోజాక్షుని పూజలుచేసి వెలలేని నామాన్ని విడువక పలకండి ॥బం॥

## 212

సరిగమా సరోజాక్షా శ్రీరామ
రిగమపా రఘునందన శ్రీరామ
గమపదా గుణఘనరామ శ్రీరామ
మపదని మహీపతి శ్రీరామ
పదనిస పట్టాభిరామ శ్రీరామ

సనిదప సత్యపాల శ్రీరామ
దపమగ ధర్మపాల శ్రీరామ
పమగరి పుణ్యమూర్తి శ్రీరామ
మగరిస మంగళమూర్తి శ్రీరామ

## 213

వినోదం వినోదం రామ రామ శ్రీరామ నీ నామ స్మరణే
వినోదం ॥వి॥
తధికిణతోం తధికిణతోం అని నర్తనచేసి స్మరణచేయ వినోదం ॥వి॥
రామ రామ జై జై రామ శ్రీరామా అని భజనచేసి
స్మరించ వినోదం ॥వి॥
రామ నీ సన్నిధిని మించిన పెన్నిధి లేదని కీర్తించి
స్మరించ వినోదం ॥వి॥
నీ స్మరణే మా ముక్తిమార్గము సరోజాక్షా మా కోర్కె
తీర్చుటే నీ వినోదం ॥వి॥

## 214

పదములు వీడము శ్రీరామ నీ పదములే కదా భక్తికి
రూపము ఓ రామా శ్రీరామ ॥ప॥
స్మరణలు వీడము శ్రీరామ నీ స్మరణలేకదా భక్తికి రూపము
ఓరామ శ్రీరామ ॥స్మ॥
రామ రామ శ్రీరామ నీ స్మరణలు వీడము శ్రీరామా ॥రా॥
భజనలు వీడము శ్రీరామ నీ భజనలేకదా భక్తికి రూపము
ఓరామా శ్రీరామ ॥భ॥
రామ రామ శ్రీరామ నీ భజనలు వీడము శ్రీరామా ॥రా॥
నీ భజనలు స్మరణలు పదములే మా కాంతికి రూపము
సరోజాక్షా ఓ రామా శ్రీరామ ॥నీ॥

## 215

ఏమయ్య రామయ్య ఓ తల్లి సీతమ్మ మా మీద కృప
చూపరా మీరు ॥ఏ॥
మీ కొరకు వేచి వేచి అలసిపోయినాము స్వామి ॥ఏ॥
మిమ్మే నమ్మిన దీనులము కదా దీనదయాళా రామా
చల్లని తల్లి సీతమ్మ మేము ॥ఏ॥
మామీద కృప చూపుమా కమలాదళాక్ష రక్షించు మాతల్లి
సరోజాక్షి సీతమ్మ ॥ఏ॥

## 216

కనుగొంటినయ్యా నీ నామమే శాంతి మార్గమని కనుగొంటినయ్యా ॥క॥
ఓ శ్రీరామాయనమః ఓ శ్రీరామాయనమః అని స్మరణచేయ
కనుగొంటినయ్యా ॥క॥
భక్తులంతా నీ నామమే స్మరించి శాంతి సాధించిరని
కనుగొంటినయ్యా ॥క॥
నిన్నే నమ్మితినయ్యా సరోజాక్షా నీ నామమే మా పెన్నిధి
అని కనుగొంటినయ్యా ॥క॥

## 217

నిను తలచను మనస్సుకు అధిక శాంతి కల్గును శ్రీరామా ॥ని॥
నీ నామము పలుకను పలుకను జిహ్వకు అధిక రుచి
దొరుకును శ్రీరామా ॥నీ॥
నిను పూజించను పూజించను చేతులకు నిండుపని దొరకును
శ్రీరామా ॥ని॥

నీ భజనలు వినగా వినగా వీనులకు అధికమైన విందు
దొరకును శ్రీ రామా ॥ని॥
నిను స్మరించ స్మరించ సరోజాక్షా ఆత్మానందము
దొరకును శ్రీరామా ॥ని॥

# 218

పల్లకి అమర్చను రారండి మగువలారా పూల పల్లకి
అమర్చను రారండి ॥ప॥
మన శ్రీరామచంద్రుడు ఒయ్యారి సీతతోటి కల్యాణ రాముడై
వచ్చుచున్నాడు ॥ప॥
చామంతి పూలను చక చక కోసి సన్నజాజుల సరములు కట్టి
కనకాంబరాలు కళకళలాడ పూల పల్లకి అమర్చను రారండి ॥ప॥
పల్లకిలోని సీతారాముల నగుమోముల చూచి ఆత్మానందం
పొందను రారండి ॥ప॥
ధూప దీప నైవేద్యాలను భక్తితోటి సమర్పించిన సరోజాక్షుని
దీవెన పొందను రారండి ॥ప॥

# 219

రామచంద్రుడే కదా మము కరుణించేది కౌసల్య తనయుడే కదా ॥రా॥
కోదండ రాముడే కదా మము కరుణించేది కల్యాణ
రాముడే కదా ॥రా॥
అరణ్య రాముడే కదా మము కరుణించేది అహల్య
పూజితుడే కదా ॥రా॥
దండ కారుణ్య వాసుడే కదా మము కరుణించేది
దశరథ తనయుడే కదా ॥రా॥

## 220

నిన్ను విమర్శించను మాకు శక్తిలేదు శ్రీరామ ॥ని॥
నిను మా దైవమని మాత్రమే కొలిచేము శ్రీరామ ॥ని॥
నీ శక్తిని మాకొసగి కరుణించెదవని నమ్మేము శ్రీరామ ॥ని॥
నిను మరువక స్మరించి తరించే శక్తి మాకొసగు సరోజాక్ష
శ్రీరామ ॥ని॥

## 221

శ్రీరామ నాపై నీకు జాలిలేదా నిన్నే నమ్మిన నాపైన
జాలిలేదా శ్రీరామా ॥శ్రీ॥
అహల్య శబరి జటాయువుపై జాలి చూపలేదా నిన్నే నమ్మిన
నాపై జాలిలేదా ॥శ్రీ॥
భక్తులంతా నిన్ను భక్తాగ్రేసరుడని చెప్పుతారు నిన్నే నమ్మిన
నాపై జాలిలేదా ॥శ్రీ॥
సర్వము నీవే సరోజాక్ష శ్రీరామ అని నమ్మిన నాపై జాలి
చూపి కరుణించు శ్రీరామ ॥శ్రీ॥

## 222

ఆనందం శ్రీరాముని భజనలో మునిగిన ఆనందం
పరమానందం ఆత్మానందం ॥ఆ॥
రామ రామ శ్రీరామ సీతారామ అని భజనలో మునిగిన
ఆనందం పరమానందం ఆత్మానందం ॥ఆ॥
నిను భజించుటకన్న మించిన ఆనందం ఇలలోలేదు కదా
రామా ఇలలో లేదు కదా ॥ఆ॥
పద్మ దళాక్ష నీ పదములపట్టి సరోజదళముల పూజించి
భజనలో మునిగిన ఆనందం పరమానందం ఆత్మానందం ॥ఆ॥

## 223

రాముని వారము మేము శ్రీరాముని కొలిచే వారము ॥రా॥
రామ రామ రామ రామ రామ రామ శ్రీరామా అని
సర్వవేళల తలచేవారము సరోజాక్షుని విడువక కొలిచేవారము ॥రా॥
రాముని సన్నిధి కోరేవారము శ్రీరాముని విడువక
తలచే వారము ॥రా॥
రామ రామ రఘుకుల తిలక సత్యన్యాయ ధర్మపాలుడని
నమ్మేవారము సరోజాక్షునే నమ్మే వారము ॥రా॥

## 224

రావ రావ రామయ్య మమ్ము ఏలను రావయ్య ॥రా॥
రమ్మనగానే వచ్చేస్తావని భక్తులంతా చెప్పతారు ॥రా॥
మమ్ముకూడా వారిలో చేర్చి మమ్ము ఏలను రావయ్య ॥రా॥
సర్వపాలుడే సరోజాక్షుడని నమ్మిన మమ్ము ఏలను రావయ్య ॥రా॥

## 225


చింతలు తీర్చే శ్రీరాముడుండగ చింతలు ఏలనే మనసా
మనమున చింతలు ఏలనే మనసా ॥చిం॥
రామ రామ శ్రీరామ చిద్విలాసా శ్రీరామా అని చిందులువేసి
స్మరించ చింత పోదా మనసా మనమున చింతలుపోవా మనసా ॥చిం॥
సీతారామ శ్రీరామ సరోజాక్షా శ్రీరామా అని విడువకపలికిన
చింతలుతీరవా మనసా మనమున శాంతికలుగదా మనసా ॥చిం॥

## 226

సంసారములోని సుఖరంపిముకన్న మహాపాఖుని మనస్సున
నిలుప రుచికదా తెలుసుకో మనసా శాంతిపొందుము మనసా ॥సం॥
సర్వవేళల వ్యర్థ వ్యసనాలకు లోబడకు మనసా రామ రామ
శ్రీరామా అని నిర్మలుడవు కమ్ము మనసా ॥సం॥
నిర్మలత్వమే ముక్తికి మార్గము బాగుగ తెలుసుకో మనసా ॥సం॥
పరుల పూజించక పరమాత్ముని పూజించుము మనసా సరోజ
పూల రాముని పూజించి వ్యధను తీర్చుకో మనసా ॥సం॥

## 227

ఉత్సవము జరుపుదమా కల్యాణోత్సవము జరుపుదమా ॥ఉ॥
మురిపముతోటి ముగ్గులువేసి ముత్యాలపందిరి ధగ ధగమెరయ ॥ఉ॥
భక్తితోటి అమర్చిన పీఠము కళ కళ లాడుచు కాంతులు
వెదజల్ల ॥ఉ॥
సిగ్గుతోటి సీతమ్మతల్లి మా రాముని ప్రక్కను శృంగారము
ఒలకగా ॥ఉ॥
జయమంగళం సీతారాములకు శుభమంగళం అని వనితలు
పాడగ ॥ఉ॥
సరోజపూల పూజలు చేసి కల్యాణ రాముని కనికరంపొందను ॥ఉ॥



పల్లకి కదలింది

## 228

ముని లాలించు మునిపాల రాముడు కౌసల్య తనయుడు
మా శ్రీరామచంద్రుడు ॥ము॥
దిగ్విజయము చేసిన ధర్మపాలుడు రాముడు రఘుపతి రాముడు
మా శ్రీరామచంద్రుడు ॥ము॥
శివవిల్లు విరచి సీతాపతైన రాముడు శృంగార రాముడు
మా శ్రీరామచంద్రుడు ॥ము॥
దుష్టశిక్షణ శిష్టరక్షణ చేసిన రాముడు కోదండరాముడు
మా శ్రీరామచంద్రుడు ॥ము॥
సత్య న్యాయ ధర్మాల స్థాపనచేసి పాలించిన రాముడు పట్టాభి
రాముడు మా సరోజాక్షుడు ॥ము॥

## 229

రామ రామ శ్రీరామ గుణఖని రామ శ్రీరామ ॥రా॥
నీలమేఘశ్యాముడ శ్రీరామ నిత్యానందుడ మా రామ ॥రా॥
అజానుబాహుడ శ్రీరామా ఆనందనిలయుడ మా రామ ॥రా॥
కమల దళాక్షుడ శ్రీరామా కరుణాకరుడ మా రామ ॥రా॥
నిర్మలాకారుడ శ్రీరామ నిశాచర వినాశకుడ మా రామ ॥రా॥
సర్వమంగళుడ శ్రీరామ సరోజాక్షుడా మా రామ ॥రా॥

## 230

రామ రామ శ్రీరామ పట్టాభిరామ శ్రీరామ ॥రా॥
పద్మనాభ శ్రీరామ పట్టాభిరామ శ్రీరామ ॥రా॥
పుణ్యమూర్తి శ్రీరామ పట్టాభిరామ శ్రీరామ ॥రా॥

పద్మదళాక్షా శ్రీరామ పట్టాభిరామ శ్రీరామ ॥రా॥
పావనమూర్తి శ్రీరామ పట్టాభిరామ శ్రీరామ ॥రా॥
పరమ పురుష శ్రీరామ పట్టాభిరామ శ్రీరామ ॥రా॥
పరబ్రహ్మ శ్రీరామ పట్టాభిరామ శ్రీరామ ॥రా॥
సర్వపాలక శ్రీరామ పట్టాభిరామ శ్రీరామ ॥రా॥

# 231

నను పాలింపవా రామ నిను కనుగొనేదెట్లు శ్రీరామ ॥న॥
దిక్కుతెలియలేదు రామ దారిచూపుము శ్రీరామ ॥న॥
ధర్మపాలుడవు కాదా రామా దారిచూపలేవా శ్రీరామ ॥న॥
చరణాలు పట్టినాము రామ చల్లగచూడుము శ్రీరామ ॥న॥
స్మరించేము సరోజాక్షా సర్వమేలుము శ్రీరామ ॥న॥

# 232

దరిచేర్చుకో శ్రీరామా దారిచూపి నీ దరి చేర్చుకో ॥ద॥
దారి తెలియదు దాశరధి ధర్మపాల నీ దరిచేర తపించుచున్నాము॥ద॥
ఎట్లు వెదికేము ఎక్కడ వెదికేము నిన్ను నమ్మినాము నీ
దరి చేర్చుకో ॥ద॥
సర్వపాలక సరోజాక్షుడా దారి చూపి మమ్ము దరిచేర్చు
కొనుమా శ్రీరామచంద్రా ॥ద॥

# 233

రామచంద్రుని భజనలుచేసి భజనలుచేసి భక్తితో కొలవండి ॥రా॥
రామచంద్రుని జపించి జపించి జ్ఞానము సాధించండి ॥రా॥
రామచంద్రుని తలచి తలచి తన్మయము చెందండి ॥రా॥
రామచంద్రుని కీర్తించి కీర్తించి కరుణను పొందండి ॥రా॥
సరోజాక్షుడే మము పాలి దైవమని సర్వవేళల స్మరించండి ॥రా॥

## 234

తృప్తి లేనిదే శాంతి లేదు శాంతి లేనిదే ముక్తి కలుగదు
మనసా ॥తృ॥
శ్రీరామ నామమే తారక నామము తృప్తి శాంతి నొసగును
మనసా ॥తృ॥
రామ రామ ఓ సీతారామ రామ రామ జగదభిరామ
అను మనసా ॥తృ॥
సరోజాక్షుని నిశ్చింతగా స్మరించి సన్మార్గము పొందుము మనసా ॥తృ॥

## 235

ధీరవీరాధి వీరా విశ్వామిత్ర ప్రియ నమస్కారం నమస్కారం ॥ధీ॥
అభయహస్త ఆనందరామ అహల్యా పూజిత నమస్కారం
నమస్కారం ॥ధీ॥
కోటి ఋషులు కొలిచిన కోదండరామ నమస్కారం నమస్కారం ॥ధీ॥
రఘువీర రణధీర రఘువంశోద్ధార నమస్కారం నమస్కారం ॥ధీ॥
సరోజాక్షా సర్వమేలే సీతాపతి నమస్కారం నమస్కారం ॥ధీ॥

## 236

ఆనందం ఆనందం శ్రీరామ స్మరణ ఆత్మానందం ॥ఆ॥
ఆనందం ఆనందం అచ్యుతస్మరణ పరమానందం ॥ఆ॥
ఆనందం ఆనందం శ్రీరామ జపమే మోక్షానందం ॥ఆ॥
ఆనందం ఆనందం శ్రీరామ భజనే వెలలేని ఆనందం ॥ఆ॥
ఆనందం ఆనందం పుణ్యపురుష స్మరణే పూర్తి ఆనందం ॥ఆ॥
ఆనందం ఆనందం స్మరించ స్మరించ సన్నిహితానందం ॥ఆ॥
ఆనందం ఆనందం పరమాత్ముని తెలియ పరమానందం ॥ఆ॥
ఆనందం ఆనందం సరోజాక్షుని నామమే స్వర్గానందం ॥ఆ॥

## 237

రామ రామ జయరామ రామ రామ శ్రీరామ ॥రా॥
జగన్నాధ జానకిరమణ జగదోద్ధార నమస్కారం ॥రా॥
ధర్మపాల దశరధ తనయ ధర్మప్రభు నమస్కారము ॥రా॥
మహీపతి మైథిలినాథా మహారాజ నమస్కారము ॥రా॥
సర్వపాల సీతాపతి సర్వేశ్వర నమస్కారము ॥రా॥
బ్రహ్మపాల భద్రాదీశ భగవంత నమస్కారం ॥రా॥
సర్వమంగళ సరోజాక్షా శ్రీరామా నమస్కారము ॥రా॥

## 238

ఇకనైన మాపైన కరుణచూపరాదా ఇక్ష్వాకుల తిలక
శ్రీరామచంద్ర ॥ఇ॥
నీవేదిక్కు మాకని ఎంతో వేడుతాము ॥ఇ॥
ఎంతవేడినాను పలుకవేమి స్వామి ఏమికోరలేదు నీ స్మరణే
కోరినాము ॥ఇ॥
నీ స్మరణే చాలు మాకు సరోజాక్షా రామ ॥ఇ॥

## 239

ఏమి మారామ దయలేదా మాపై ఏమి శ్రీరామా ॥ఏ॥
శ్రీరామ శ్రీరామ శ్రీరామ శ్రీరామా అని పలుమార్లు పలికేము ॥ఏ॥
ఎందు వెదికేము నిన్ను ఏమని పిలిచేము కృపచూపు మాపైన
కృపా సాగర ॥ఏ॥
రామ రామ సరోజాక్షా అని ఎలుగెత్తి పిలిచేము శ్రీరామ ॥ఏ॥

# 240

శ్రీరాముని నీ హృదయములో దాచి ఆనందం పొందావు
ఆంజనేయ మాకది నేర్పవా ॥శ్రీ॥
శ్రీ రాముని చరణాలే కైవల్యమని ఆనందం పొందావు
గుహరాజ మాకది నేర్పవా ॥శ్రీ॥
శ్రీ రామునికి ఎంగిలి ఫలముల నిచ్చి ఆనందం పొందావు
శబరితల్లి మాకది నేర్పవా ॥శ్రీ॥
శ్రీరాముని పాదధూళే పావనమైనదని ఆనందం పొందావు
అహల్యతల్లి మాకది నేర్పవా ॥శ్రీ॥
సర్వమేలే సర్వేశ్వరుడు సర్వోత్కృష్టుడని నమ్మిన భక్తులారా
ఆ భక్తిని మాకు నేర్పరా ॥శ్రీ॥

# 241

భద్రాద్రీశుడు శ్రీరాముడు భక్తులనేలే మా రాముడు ॥భ॥
భక్తుడైన రామదాసు స్మరించ కైవల్య మొసగి ఏలలేదా ॥భ॥
భక్త తులసీదాసు శ్రీరాముని భజించ కైవల్య మొసగి ఏలలేదా ॥భ॥
మహర్షి వాల్మీకి రామాయణము రచింప కైవల్య మొసగి
ఏలలేదా ॥భ॥
ఘనుడైన త్యాగరాజు రాముని కీర్తించ కైవల్య మొసగి
ఏలలేదా ॥భ॥
భక్తులమీద దయకలవాడు భద్రాద్రీశుని సరోజపూల
పూజించండి కైవల్యము పొందండి ॥భ॥

## 242

రామచంద్రుడు మాపై దయచూపకున్నాడు

॥సీవైనా చెప్పరాదా సీతమ్మతల్లి మముకావమని చెప్పరాదా॥

తల్లులకెల్లా తల్లి సీతమ్మతల్లి కరుణతో చూచేటి మా కల్పవల్లి ॥సీ॥

శరణు వేడేమమ్మ చరణాలుపట్టి చల్లగా చూడమని గట్టిగా

చెప్పవా తల్లి ॥సీ॥

సరోజాక్షుడేమో మము కావకున్నాడు ఇంకెవరిని వేడేము

నినుకాక తల్లి ॥సీ॥

## 243

జానకిని చేపట్టి జగదభిరాముడు కల్యాణ రాముడై వస్తున్నాడు

పరుగుపరుగున రారండి కల్యాణరాముని ఆశీర్వాదము

పొందను రారండి ॥జా॥

సీతారాముల పాదాలు కడిగి మల్లెపూలతో పూజలుచేసి

పాదజలాలు శిరస్సున దాల్చను పరుగు పరుగున రారండి

సీతారాముల ఆశీర్వాదము పొందను రారండి ॥జా॥

సర్వపాలకులు సీతారాములు భక్తితో సర్వము అర్పించి

సరోజపూల పూజలుచేయను పరుగు పరుగున రారండి

సీతారాముల ఆశీర్వాదము పొందను రారండి ॥జా॥

## 244

శ్రీరామ భక్తుడు వారధి దాటిన వాయునందనుడు ॥శ్రీ॥

లంకిణిని చంపి లంకనుకాల్చి శ్రీరాముని మన్నన పొందిన ॥శ్రీ॥శ్రీ॥

సీతమ్మను చూచి చూడామణి ఇచ్చి శ్రీరాముని మన్నన

పొందిన ॥శ్రీ॥శ్రీ॥

సంజీవని తెచ్చి లక్ష్మణుని బ్రతికించి సరోజాక్షుని
మన్నన పొందిన ॥శ్రీ॥శ్రీ॥
రాముని కీర్తించి హృదయములో దాచుకొని ఆనందం
పొందిన శ్రీరామభక్తుడు అంజనీసుతుడు అంజనేయుడు ॥శ్రీ॥
భక్తాగ్రేసరుడా హనుమంతుడా శ్రీరాముని మన్నన పొందు
మార్గము మాకు చెప్పవా నిమ కరములజోడించి వేడుకుంటాము ॥శ్రీ॥

## 245

జై జై జై జై జై జై రామ జై జై జై జై జై శ్రీరామ ॥రా॥
పునర్వసు నక్షత్రాన నవమినాడు నవమివేళనే శ్రీరామచంద్రుడు
ప్రజల కాపాడ జన్మించినాడు ॥జై॥
ధర్మపాలుడు దశరథరాజు పుత్రకామేష్టి చేయ పుణ్యపురుషుడు
శ్రీరామచంద్రుడు ప్రజలకాపాడ జన్మించాడు ॥జై॥
దుష్టశిక్షణ శిష్టరక్షణచేసి ధర్మసంస్థాపనచేయ సత్యపాలుడు
సరోజాక్షుడు జన్మించాడు ॥జై॥

## 246

మంగళం మంగళం మంగళము పాడరే
॥శ్రీరామచంద్రునికి మంగళం పాడరే॥
జయమంగళం నిత్య శుభమంగళం అని రఘునందనునికి
మంగళం పాడరే ॥శ్రీ॥
జయమంగళం నిత్యశుభమంగళం అని కల్యాణరామునికి
వేగ మంగళం పాడరే ॥శ్రీ॥
జయమంగళం నిత్య శుభమంగళం అని సీతామనోహరునకు
వేగ మంగళం పాడరే ॥శ్రీ॥
మంగళం మంగళం మంగళం పాడరే సరోజ పూల పూజలు
చేసి మంగళం పాడరే ॥శ్రీ॥

## 247

రామ రామ కోదండరామ రామ రామ రామ కరుణామూర్తి ॥రా॥
కోటి ఋషుల కాపాడిన కోదండరాముడు మమ్ము కాపాడును
కరుణతోను ॥రా॥
దండకారణ్యమున దుష్టశిక్షణ చేసిన ధర్మపాలుడు మమ్ము
కాపాడును కరుణతోను ॥రా॥
పదితలల రావణుని పరిమార్చిన పట్టాభిరాముడు మమ్ము
కాపాడును కరుణతోను ॥రా॥
సత్యపాలన చేసిన సరోజాక్షుడు సర్వమంగళుడు మమ్ము
కాపాడును కరుణతోను ॥రా॥

## 248

పలవరించి పలవరించి నిను కనుగొన్నారు భక్తులంతా శ్రీరామ ॥ప॥
మా పలవరింతలు విని నీవెవరో తెలపవా రామ ॥ప॥
మమ్మెట్లు కాచేవో నీదే భారము రామా నిన్ను నమ్మి
కలవరించుచున్నాము శ్రీరామా దయచూడుమా ॥ప॥
మా భారమంత దీర్చు సరోజాక్షా సర్వపాలక సర్వమంగళరామా ॥ప॥

## 249

ప్రభు శ్రీరామచంద్ర ప్రభూ నీ పాదముల పూజించేము
మము పాలించు శ్రీరామచంద్ర ప్రభు ॥ప్ర॥
నిను కనుగొనేదెట్లా నిను కొలిచేదెట్లా అని కలతచెంది
ఉన్నాము ప్రభూ ॥ప్ర॥

సీతాప్రియ అహల్యా ప్రార్థిత శబరీపూజిత పక్షికి దయతో
అభయమిచ్చిన మహాప్రభూ ॥ప్ర॥
సర్వము విడిన సరోజాక్షా సాష్టాంగాలు చేసేము మమ్ము
ఏలు ప్రభూ ॥ప్ర॥

# 250

నేరాలెంచడు మా రాముడు మము పాలించును శ్రీరాముడు ॥నే॥
కైకేయి వరముల శిరసావహించి ధర్మం పాలించలేదా
శ్రీరాముడు ॥నే॥
దుష్ట కాకాసురునికి శరణొసగి కరుణించలేదా శ్రీరాముడు ॥నే॥
దుష్టరావణునికి కైవల్య మొసగి కరుణించలేదా శ్రీరాముడు ॥నే॥
సరోజాక్షుని నమ్మి శరణన్నవారిని కరుణించు కదా
మా రాముడు ॥నే॥

# 251

పూలూ పూలూ పూలోయమ్మ పూలూ పూలూ ॥పూ॥
మల్లెమాలతి జాజి సంపంగి చామంతి కనకాంబరాలు ॥పూ॥
సీతారాముల పూజలుచేసి ఆత్మానందం పొందే పూలు ॥పూ॥
ఘుమ ఘుమ ఘుమ ఘుమ ఘుమలాడి కళ కళ కళ కళ కళ
కళలాడే పూలు ॥పూ॥
దవనము మరువము తులసీదళాల కలిపి రంగు రంగుల
మాలలు కట్టి సీతారాముల అలంకరించేపూలు ॥పూ॥
భక్తితో సరోజ దళాలు పూజలుచేసి సమస్త పూలు సీతారాము
లకు సమర్పించ పరమానందమిచ్చే పూలు ॥పూ॥

# 252

కనుగొంటిని శ్రీరామ నామమే మన పెన్నిధి కనుగొంటిని ॥క॥
కలలోనైన నను మరువని నామమా మన పెన్నిధని కనుగొంటిమి ॥క॥
పర్వవేళల (సర్వావస్థల) సరోజాక్షుని నామమే మన పెన్నిధని
కనుగొంటిని ॥క॥

# 253

రామ రామ రామ రామ రామ రామ శ్రీరామ రామ రామ
రామ రామ రామ అని అనరే ॥రా॥
రామ నామామృతమును పలికి పలికి రుచి చూచి శాంతి
మార్గమును తెలుసుకొనరే ॥రా॥
రామ నామము మించిన నామము ఇలలో లేదని మనమున
నిల్పి తెలుసుకొనరే ॥రా॥
రామనామము తలచి తలచి తన్మయము చెందును
సరోజాక్షుని ఎల్లప్పుడు పూజించరే ॥రా॥

# 254

రామనామము దివ్యనామము రామ చంద్రుని నామము ॥రా॥
పలుక పలుకను పుణ్యమొసగును రామచంద్రుని నామము ॥రా॥
భక్తులంతా తలచి (తలచి) తన్మయముచెందే రామచంద్రుని
నామము ॥రా॥
నామ స్మరణ చేయ చేయ సరోజాక్షుని కృప కల్గును ॥రా॥

## 255

రామ మంత్రము అందమైన మంత్రము చెవుల కింపగు
మంత్రము మనస్సునకు ఆనందమొసగు మంత్రము ||రా||
మ మంత్రము అందమైన మంత్రము [illegible]
మంత్రము భక్తులకు కైవల్యమొసగు మంత్రము ||రా||
రామ మంత్రము అమితానంద మంత్రము [illegible]
మంత్రము భక్తులు ఆనందముతో [illegible] మంత్రము ||రా||
సరోజాక్షి మంత్రము అమూల్య మంత్రము జపించ జపించ
ఆనందం కైవల్యము కలిగించు మంత్రము ||రా||

## 256

రామ నిన్ను ఎందువెదికేది ఎట్లు వెదికేది తెలుపుము రామ ||రా||
భక్తులంతా నిన్ను నిర్వికారుడంటారు ||రా||
ఎక్కడైనా నీవే ఉన్నావంటారు ||రా||
నిన్ను తెలుసుకొనే దెట్లు నిన్ను ఎట్లా వెదికేది ||రా||
నా తపన తీరేదెప్పుడు నీవు నాకు దారి తెల్పేదెప్పుడు ||రా||
సరోజాక్షి నిన్ను కనుగొనే దారిచూపుము కరుణానిధి ||రా||

## 257

నీవుతప్ప దిక్కు ఎవరు రామ మాకు దిక్కుఎవరు ||నీ||
నిన్నునమ్మి కాచున్నాము కరుణాపయోనిధి ||నీ||
నీవే మాపాలి దైవము నీవే మా రక్ష అని నమ్మినాము ||నీ||
నమ్మినవారిని కాచే సరోజాక్షి మమ్ము కాపాడుమయ్య ||నీ||

## 258

రామ రామ నీ స్మరణేచాలు స్మరించి స్మరించి శాంతిని
పొందను నీ స్మరణేచాలు ॥రా॥
రామ రామ నీ భజనేచాలు భజించి భజించి శక్తినిపొందను
నీ భజనే చాలు ॥రా॥
రామ రామ నీ కీర్తనే చాలు కీర్తించి కీర్తించి తన్మయం
పొందను నీ కీర్తనే చాలు ॥రా॥
రామ రామ నీ ప్రార్థనేచాలు ప్రార్థించి ప్రార్థించి ఆనందం
పొందను నీ ప్రార్థనే చాలు ॥రా॥
రామ రామ సరోజాక్షా నిను ప్రార్థించి కీర్తించి భజించి
స్మరించ కల్గు పరమానందం ॥రా॥

## 259

రామ రామ శ్రీరామ రామ రామ రామ జయరామ ॥రా॥
శ్రీరాముని దయచేతను అహల్యకు కలిగెను శాపవిమోచనము
ముక్తిమార్గము ॥రా॥
శ్రీరాముని దయచేతను గుహునికి లభ్యమయ్యెను రాముని
సోదర స్థానము ॥రా॥
శ్రీరాముని దయచేతను జటాయువుకు లభించె పితృ
స్థానము కైవల్యము ॥రా॥
శ్రీరాముని దయచేత ఎందరో భక్తులు సరోజ పూల పూజించి
సాధించిరి ముక్తి మార్గం ॥రా॥

## 260

మా రాముడు శ్రీరాముడు భక్తులంతా పూజించేటి
పరంధాముడు ॥మా॥
మా రాముడు శ్రీరాముడు భక్తరామదాసు భజించిన
పరంధాముడు ॥మా॥
మా రాముడు శ్రీరాముడు భక్తతులసీదాసు భజించిన
పరంధాముడు ॥మా॥
మా రాముడు శ్రీరాముడు భక్త త్యాగరాజు కీర్తించిన
పరంధాముడు ॥మా॥
భక్తులంతా సరోజపూల పూజలుచేసి భక్తితో ధ్యానించిన
పరంధాముడు ॥మా॥

## 261

శ్రీరామ జయరామ దయచూపుము మాపైన శ్రీరామ ॥శ్రీ॥
చరణముల పట్టిన గుహరాజు మాకు దొరకనిచ్చునా
నీ పాదధూళి ॥శ్రీ॥
శబరి ఇచ్చిన ఫలముల అరగించి ఆమెలో నిలిచావే
మాకెట్లు దొరికెదవు ॥శ్రీ॥
అంజనీసుతుడు అంజలినిడి నిను హృదయంలో దాచాడు
మాకెట్లు దొరికేవు ॥శ్రీ॥
నిన్ను నమ్మిన మాపై కరుణించి కాపాడు సరోజాక్షా నీకు
సాష్టాంగాలు చేసేము ॥శ్రీ॥

## 262

రామ ఓ రామ మమ్ముూరించి ఉప్పొంగించేది నీ నామమే కదా ॥రా॥
రామ ఓ రామ మమ్ము పలికించి పరవశింప చేసేది
నీ నామమే కదా ॥రా॥
రామ ఓ రామ మేము స్మరించ స్వర్గానంద మిచ్చేది
నీ నామమే కదా ॥రా॥
రామ ఓ రామ భజించ భక్తి నొసగేది నీనామమే కదా ॥రా॥
రామ ఓరామ మేము కీర్తింప కైవల్యమొసగేది
నీ నామమే కదా ॥రా॥
రామ ఓరామ మా మనస్సులో నిలిచి ముక్తినొసగేది
సరోజాక్షా నీవేకదా ॥రా॥

## 263

అడుగడుగున రామా నీవే ఉన్నావు నీ అడుగుజాడలు
మేము వీడము ॥అ॥
నీ నామము వీడము నిన్ను అనలే వీడము నీవు మమ్ము
వీడకు శ్రీరామ ॥అ॥
నిన్ను నమ్మిన మమ్ము నవ్వులపాలు కానీకు రామా
నీలో చేర్చుకోవయ్య ॥అ॥
నీవే మాపాలి దైవము సరోజ దళ నేత్రా నిన్నెప్పుడు వీడము
శ్రీరామచంద్ర ॥అ॥

## 264

సీతమ్మ తల్లి మము కన్నతల్లి నీవైన చెప్పమ్మ మా రామునితోటి
॥నీవైన॥

మా తండ్రి రామయ్య మా మొరలు మరిచాడు ॥నీవైన॥

మా మొరలు వినకున్న మేము తాళజాలమని ॥నీవైన॥

మిమ్ము నమ్మిన మేము మీ పాదాలు విడువమని ॥నీవైన॥

సరోజాక్షుని రాణి సీతమ్మతల్లి సర్వమంగళం కరి ॥నీవైన॥

## 265

శ్రీరామ జై జై జై జై శ్రీరామ ॥శ్రీ॥

శ్రీరామచంద్ర దశరథ తనయ దయతో చూడుమా
వేనోళ్ళ వేడేము ॥శ్రీ॥

శ్రీరామచంద్ర కౌసల్య తనయా కరుణతో చూడుము
వేనోళ్ళ వేడేము ॥శ్రీ॥

శ్రీరామచంద్ర సీతాపతి చల్లగా చూడుమయ్య వేనోళ్ళవేడేము ॥శ్రీ॥

శ్రీరామచంద్ర అహల్య పూజిత ఆదరముతో చూడుమా
వేనోళ్ళ వేడేము ॥శ్రీ॥

శ్రీరామ చంద్ర హనుమంత ప్రియ హత్తుకొనుమయ్యా
వేనోళ్ళ వేడేము ॥శ్రీ॥

శ్రీరామచంద్ర సరోజ పూజిత సర్వవేళల కాపాడయ్యా
వేనోళ్ళ వేడేము ॥శ్రీ॥

## 266

శ్రీరాముని పాదములే పాపహరణము ఇరవొందిన సోపానం ॥శ్రీ॥
భరతుడు పట్టి పూజించి ముక్తి సాధించిన ॥శ్రీ॥
గుహరాజు వీడకపట్టి ముక్తికి సోపానమైన ॥శ్రీ॥
అహల్యాదేవి ప్రేమతో పూజించి ముక్తిపొందిన ॥శ్రీ॥
భక్తులంతా సరోజపూల పూజించి ముక్తి సాధించిన ॥శ్రీ॥

## 267

శ్రీరాముని భజనచేయరే ఓ అమ్మలారా [illegible] ॥శ్రీ॥
శ్రీరాముని భజన చేయకల్గమ్మ ఆనందము ॥శ్రీ॥
అమ్మలంతా ఆనందంతో పాటలు పాడి నర్తనచేసి ॥శ్రీ॥
గొంతెత్తి సరోజాక్షుని రామ రామ కాపాడుమని ॥శ్రీ॥

## 268

ఏమయ్య రామయ్య ఎక్కడున్నావయ్యా పిలిచి పిలిచి
బాలాయెనయ్యా పలుకవేమి ॥ఏ॥
రామ రామ రామ రామ పాహి రామా అని ఎలుగెత్తి పిలువ
దయరాకున్నదే పలుకవేమయ్యా ॥ఏ॥
ఎలుగెత్తి పిలిచిన పరుగున వచ్చి కాపాడావంటారు మా పిలుపు
వినవా స్వామి పలుకవేమయ్యా ॥ఏ॥
సరోజాక్షా శ్రీరామా నిన్ను ఎల్లవేళల తలచేము మా పిలుపు
విని కరుణించి కాపాడుమయ్యా ॥ఏ॥

## 269

శ్రీరాముని ప్రేమను కొలవను కొలతబడ్డలేదు మనుజా ॥శ్రీ॥
పట్టాభిరాముని ప్రేమను శక్తి భక్తి కొలది సాధించాలిమనుజా ॥శ్రీ॥
రామ రామ సీతారామ అని సన్నిధికి చేరాలి మనుజా ॥శ్రీ॥
సరోజాక్షుని సన్నిధి చేర శక్తి భక్తే కొలతబద్ద తెలుసుకో
మనుజా ॥శ్రీ॥

## 270

గమనించుమయ్యా మా వేదనను గమనించి మమ్మెప్పుడు
కాపాడుమయ్యా మా రామస్వామి ॥గ॥
గబగబ నిన్నే చేరాలని భక్తులంతా ఎంతో వేదన పడుతున్నారు
కాపాడుమయ్యా మా రామస్వామి ॥గ॥
నిన్ను చేరే దారి చూపించుమయ్యా తపనతో మేము తాళ
లేకున్నాము కాపాడుమయ్యా మా రామస్వామి ॥గ॥
నిన్ను నమ్మిన మాకు వేదన తీర్చు మా సరోజాక్ష రామా
ఎల్లవేళల నిన్ను నమ్ముకున్నాము మా రామస్వామి ॥గ॥

## 271

నీవే మా దిక్కయ్య నీవే మా దైవమయ్య శ్రీరామచంద్ర
ఓ రామచంద్ర ॥నీ॥
నిన్ను చేర మేము ఎన్ని మెట్లు దాటాలి ఆ దారి ఏమిటో నేర్పవేమి
రామచంద్ర ॥నీ॥
ఆ మెట్లు ఎక్కే కష్టాలుతీర్చి మాకు దారి చూపమని వినయముగా
వేడేము వాల్మీకి ప్రియ ॥నీ॥
దశరథ తనయుడవు ధర్మస్థాపకుడవని నమ్మియున్న మమ్ము
దారి చూపి కాపాడు సరోజాక్షా శ్రీరామా ॥నీ॥

# 272

రామ శ్రీరామ నీవే మా రక్ష నిన్ను వీడము శ్రీరామ ॥రా॥
నిన్ను పట్టి మనస్సున నిల్పి పూజించి స్మరించేము ॥రా॥
కలలోకూడా స్మరించేము నిన్ను నీవు తప్ప వేరెవరు తెలియదు ॥రా॥
నిన్నే నమ్మాము నిన్నే స్మరించేము మముబ్రోవకు సరోజపూజిత ॥రా॥

# 273

శ్రీరామునికి పూజలు చేయాలని ఉంటుంది పదములు పట్టి
పూజలు చేసి పూజలు చేసి ఫలములు కోరాలని ఉంటుంది ॥శ్రీ॥
భరతుడు గుహుడు విభీషణుడు పట్టిన పాదాలు దొరికేదెప్పుడు
తనివి తీర పూజలు చేసేదెప్పుడు ॥శ్రీ॥
నీ పాదాలు దొరికే మార్గము రామా నీవే నేర్పాలి రామా
నీవు తప్ప దిక్కులేదు నిన్నే నమ్మి ఉన్నామయ్యా ॥శ్రీ॥
సర్వమంగళ శ్రీరామా సరోజపూజిత శ్రీరామా అని పలువేళల
పూజించేము భక్తిముక్తి మాకొసగి కాపాడుమయ్యా ॥శ్రీ॥

# 274

మమ్ము బ్రోవరావా శ్రీరామచంద్ర నేరాలెంచక మమ్ము
కాపాడవయ్యా ॥మ॥
తెలిసి తెలియని మమ్ము కాపాడవయ్యా ॥మ॥
జ్ఞానమొసగి మమ్ము కాపాడవయ్యా ॥మ॥
నిన్ను కనుగొను దగ్గర దారిచూపి కావుమయ్యా ॥మ॥
సరోజపూలతో పూజ చేతము మమ్ము కావుమయ్యా ॥మ॥

## 275

లోకాభిరామ శ్రీరామచంద్ర మమ్ము బ్రోవరావా వినయముతో
వేడేము మము బ్రోవరావా ॥లో॥
రఘుకుల తిలక రఘునందన నీ చల్లని చూపుల మము చూడరావా
మము చూడరావా ॥లో॥
సూర్యవంశోద్ధార సరోజాక్షా చల్లని తల్లి సీతమ్మతోకూడా మము
కావరావా మము కావరావా ॥లో॥
భక్తులపాలి భక్తాగ్రేసర శ్రీరామా నిన్ను నమ్మిన మమ్ము నిత్యమూ
కాపాడు ప్రేమతో నిర్మలాకారా ॥లో॥

## 276

ఏమయ్య రామయ్య నిద్రవేళాయెను లేచి రావేమయ్యా
ఊయలలూగనూ ॥ఏ॥
లాలి ఊచేము మేఘవర్ణునకు కిలకిల నవ్వేటి కారుణ్యరామునకు ॥ఏ॥
ఊగి ఊగి రామ చల్లగ నిద్రపో ప్రొద్దున లేవగానే భక్తులు
కాచుంటారు ॥ఏ॥
సరోజపూల మాలలెన్నో కట్టి స్వాగతమిచ్చి నీకు సర్వమూ
సమర్పించేరు ॥ఏ॥

## 277

స్వామి రామస్వామి చరణాలు పట్టిన చరణదాసులము మన్నించు
మమ్ము స్వామి రామస్వామి ॥స్వా॥
స్వామి రామస్వామి ఎన్నో తప్పులు చేసేము ఏమి తెలియని
వారము మన్నించు మమ్ము స్వామి రామస్వామి ॥స్వా॥

స్వామి రామస్వామి నీవు మన్నించకున్న దిక్కెవ్వరు మాకు
మన్నించు మమ్ము స్వామి రామస్వామి ॥స్వా॥
నిన్ను పూజ చేసేము సరోజపూలతో, నిన్ను ప్రార్థించేము ఫలముల
నొసగి మన్నించు మమ్ము మా రామస్వామి ॥స్వా॥

# 278

పాడవా శ్రీరాముని కీర్తన పాడవా రామ రామ రామ
శ్రీరామా అని పాడవా ॥పా॥
వేడవా శ్రీరాముని భక్తితో వేడవా నీవే మమ్ము
కాపాడాలని వేడవా ॥పా॥
అడగవా శ్రీరాముని దయచూపని అడుగవా నీ నామస్మరణ
మదిలో నిల్పని అడగవా ॥పా॥
పిలువవా శ్రీరాముని ఎలుగెత్తి పిలువవా సరోజాక్షా
నీవే మాకు రక్షకుడవని పిలువవా ॥పా॥

# 279

అందాలరామ ఆనందరామ మామీద అనురాగం చూపవా ॥అం॥
ఇక్ష్వాకుల రామ ఇలవేల్పు రామా మమ్ము ఇంపుగా చూడవా ॥అం॥
ఊళ్ళు ఏలే రామా ఉత్సవరామా మేము ఉన్నామయ్య నీకోసం॥అం॥
మమ్ము కాచి కాపాడవా సరోజాక్షా ఎల్లప్పుడు చల్లగా ॥అం॥

# 280

పలుకవేమి మా దైవమా శ్రీరామచంద్రా ॥ప॥
పిలిచి పిలిచి నిన్ను మా గొంతెండి పోయెను ॥ప॥
నిన్నే నమ్మిన మాపై దయరాదేమి (దయరాదుకదా) రామ ॥ప॥

భక్తులంతా నిన్నే నమ్మినారు కదా రామా ॥ప॥
మాపై దయరాకున్న తాళలేము శ్రీరామ ॥ప॥
నీవు పలుకకున్న ఇంకా పిలిచెదము రామ ॥ప॥
సరోజాక్షా రామా అని పిలిచేము శ్రీరామ ॥ప॥

# 281

మా యమ్మ మా యమ్మ సీతమ్మ మాయమ్మ మహీపాల పత్ని
మమ్మేల రావమ్మ ॥మా॥
మాఅయ్య మాఅయ్య శ్రీరామచంద్రయ్య మైథిలీనాథా
మమ్మేల రావయ్య ॥మా॥
సీతమ్మ మాయమ్మ మా తండ్రి రామయ్య మేము భక్తితో కొలిచేటి
మా ఇంటి దైవాలు ॥మా॥
సన్నజాజి మాలలు సీతమ్మ తల్లికి అర్పించేము
సరోజదళాలు శ్రీరామునికి ॥మా॥

# 282

శ్రీరామ శ్రీరామ అని వీనుల విందుగ పాడండి భజనలు చేస్తూ
భక్తిని కోరండి ॥శ్రీ॥
శ్రీరామ శ్రీరామ అని తీయగ పలకండి భజనలు చేస్తూ
ప్రేమను కోరండి ॥శ్రీ॥
శ్రీరామ శ్రీరామ అని మనస్సున తలవండి భజనలు చేస్తూ
శాంతిని కోరండి ॥శ్రీ॥
శాంతి భక్తి ప్రేమల కొరకు సరోజాక్షుని భజనలు చేస్తూ
వినయముగా కోరండి ॥శ్రీ॥

## 283

చిరుగజ్జలతో పాదాలు చిందులు వేయగా హృదయానంద
మొందే చిన్నిపాదాలు చూచి కౌసల్యాదేవి ॥చి॥
తాటకిని వధింప విశ్వామిత్రునితో శ్రీరాముని పాదాలు కదిలగా
పోవ హృదయానంద మొందె దశరథ మహారాజు ॥చి॥
అహల్యకు శాపవిముక్తి కల్గ మునిపత్ని శ్రీరాముని పాదపూజ
చేయ హృదయానందమొందె విశ్వామిత్ర మహర్షి ॥రా॥
సీతమ్మతల్లి శ్రీరాముని చేపట్టి పాదాభి వందనం చేయు
హృదయానందమొందిరి సౌదామిని జనకమహారాజులు ॥శ్రీ॥
శ్రీరామా నీ పాదాలు స్పృశించి పూజించి ఎందరో
హృదయానంద మొందిరి ఆ భాగ్యమెప్పుడుకల్గు సరోజాక్ష
రామా ॥శ్రీ॥

## 284

కావవేమయ్య కరుణాపయోనిధి కావ కావుమని ఎంతవేడినాము ॥కా॥
కాచావే ఇసుకలో పొర్లిన ఉడుతను కాచావే ఋషులందరిని,
కాచావే అయోధ్య ప్రజలను, కాచావే నిన్ను నమ్మినవారిని,
మేము అంతటివారమే కదా రామా ॥కా॥
సరోజాక్షుడవు సర్వ మంగళకరుడవు భక్తులనంతా గావే
వాడివని నిన్ను నమ్మాము ॥కా॥

## 285

రామ రామ శ్రీరామ రామ రామ సీతారామ ॥రా॥

మము పాలించేది సీతారాములు ॥రా॥

మా పాలి దైవాలు సీతారాములు ॥రా॥

మేము కీర్తించేది సీతారాములను ॥రా॥

మేము పూజించేది సీతారాములను ॥రా॥

మేము భజించేది సీతారాములను ॥రా॥

మేము ప్రార్థించేది సీతారాములను ॥రా॥

మా చేయి విడువరు సీతారాములు ॥రా॥

వారినే నమ్మి పూజించేము సరోజ పూల ॥రా॥

## 286

మా మనవిని విని మమ్ము మన్నించుమయ్యా శ్రీరామా
మా రామా ॥మా॥

మా మనవి ఇంతేనయ్యా నీ నామము మదిలో నిలుపుమయ్యా
శ్రీరామ మా రామ ॥మా॥

మా తప్పు ఇంతేనయ్యా నిను మా మదిలో నిలుపుకో
నిలుపుకో లేకుండుటయ్యా శ్రీరామ మా రామ ॥మా॥

మా మదిని పరిశుద్ధము చేయవయ్యా మమ్ము నీలో చేర్చవయ్యా
సరోజాక్షా శ్రీరామ ॥మా॥

## 287

కరముల జోడించి కరుణానిధిని నమస్కరించేము ॥క॥

పదముల పట్టి పావనమూర్తిని శరణని వేడేము ॥ప॥

భజనలు చేసి భక్తపాలుని స్మరణలు చేసేము ॥భ॥

కీర్తనచేసి కరుణాకరుని కృపను కోరేము ॥కీ॥

పూజలుచేసి పుణ్యమూర్తిని పరమ పదమడిగేము ॥పూ॥

సాష్టాంగాలు చేసి సరోజాక్షునికి ఆత్మను సమర్పించేము ॥సా॥

## 288

శ్రీరామా శ్రీరామా అని నీ భజనలు చేసేము శ్రీరామా ॥శ్రీ॥

శ్రీరామా శ్రీరామా నీ భజనలే ముక్తికి మార్గము శ్రీరామా ॥శ్రీ॥

శ్రీరామా శ్రీరామా నీ కీర్తనలే పాడేము శ్రీరామా ॥శ్రీ॥

శ్రీరామా శ్రీరామ నీ కీర్తనలే సవ్య మార్గము శ్రీరామా ॥శ్రీ॥

శ్రీరామ శ్రీరామా నీ నామమే పఠించేము శ్రీరామా ॥శ్రీ॥

శ్రీరామా శ్రీరామా నీ నామమే మనశ్శాంతి శ్రీరామా ॥శ్రీ॥

భజనలుచేసి కీర్తనపాడి నామము పఠించి తన్మయత్వము
చెందేము సరోజాక్షా సర్వపాల శ్రీరామా ॥శ్రీ॥



బంగరు తొట్టిలో

## 289

బంగరు తొట్టిలో పదిలముగా పరుండి కౌసల్య తనయా లాలి
లాలి అని నీకు పడతులంతా లాలి పాడేరయ్యా ॥బం॥
జో జో మా బాల జోలల్లి బాల మము కన్న మా తండ్రి
మా బంగరుతండ్రి అని నీకు పడతులంతా జోలపాడేరయ్యా ॥బం॥
జోలలు పాడేరు జోకొట్టేరు నిను ప్రార్థించేరు మము
పాలించమని సరోజాక్షా హారతులిచ్చేరు పడతులందరు ॥బం॥

## 290

చాలదా రామా మా మీద నీ పరీక్ష చాలదా ॥చా॥
తప్పటడుగులు వేసి తపించేము మా మీదనా పరీక్ష ॥చా॥
తప్పటడుగులు నిలిపి గట్టిఅడుగులు నేర్పవా రామా ॥చా॥
నీ నామమే మా పెన్నిధని నమ్మిన మా మీదనా పరీక్ష ॥చా॥
నీ నామము విడువక మనమున నిలిచే మార్గము నేర్పవారామా ॥చా॥
నిన్నే నమ్మినాము సరోజాక్షా మామీద పరీక్ష వద్దు రామా ॥చా॥

## 291

రామ రామ శ్రీరామ రామ రామ కోదండరామ ॥రా॥
కైకవరముల విని శ్రీరాముడు తన కర్తవ్యము శిష్టరక్షణని
కోదండ రాముడైనాడు ॥రా॥
సీతాలక్ష్మణుల తోడుకొని తన కర్తవ్యము శిష్టరక్షణని
కోదండ రాముడైనాడు ॥రా॥
వల్కలధారుడై తలముడి వేసి కరముల శరచాపములు ధరించి
కోదండ రాముడైనాడు ॥రా॥
ధృఢ నిశ్చయముతో ఉన్న కోదండరాముని సరోజపూల
పూజించి సరమము అర్పించండి ॥రా॥

## 292

రాముడంతటి వాడు మాకెవరూ లేరండి శ్రీరామునే
నమ్మి భజించేము ॥రా॥
శ్రీరాముని సత్యన్యాయ ధర్మపాలనే శాంతి శ్రీరామునే
నమ్మి భజించేము ॥శ్రీ॥
శ్రీరాముని దుష్టశిక్షణ శిష్టరక్షణే శాంతి మార్గము శ్రీరామునే
నమ్మి భజించేము ॥శ్రీ॥
శ్రీరాముని నమ్మినవారికి శాంతి తప్పదు శ్రీరామునే నమ్మి
భజించేము ॥శ్రీ॥
శ్రీరాముడే మా రక్ష సరోజాక్షుడే మా పెన్నిధి శ్రీరామునే
నమ్మి భజించేము ॥శ్రీ॥

## 293

శరణమయ్యా శరణం శ్రీరామచంద్ర శరణం ॥శ॥
శరణమయ్యా శరణం రఘుకుల తిలక శరణం ॥శ॥
శరణమయ్యా శరణం సూర్యవంశోద్ధారక శరణం ॥శ॥
శరణమయ్యా శరణం ధర్మసంస్థాపక శరణం ॥శ॥
శరణమయ్యా శరణం సత్యపాల శరణం ॥శ॥
శరణమయ్యా శరణం దుష్టశిక్షక శరణం ॥శ॥
శరణమయ్యా శరణం శిష్టపరిపాలక శరణం ॥శ॥
శరణమయ్యా శరణం సరోజాక్షా శరణం ॥శ॥

## 294

నిన్ను చూడను మా కన్నులు కాచున్నాయి కనులలో నీ కాంతి
నిలుపుము శ్రీరామ శ్రీరామ ॥ని॥
నీ నామము వినను మా వీనులు వేచున్నాయి రామ రామ అని
వినిపించుము వీనులకు శ్రీరామ శ్రీరామ ॥ని॥
రామా అని నిను పిలువను గొంతెంతో తపించుచున్నది
నీ నామమే పలుకుగా మార్చుము శ్రీరామా ॥ని॥
మా అణువణువు నిన్నే నమ్మి స్మరింపచేయి శ్రీరామ శ్రీరామ
చేతులుఎత్తి నిన్ను మొక్కెము సరోజాక్ష శ్రీరామ ॥ని॥

## 295

రామయ్య శ్రీరామ మా మదిలో నిలువవయ్య ॥రా॥
నీ నామమే మా ధ్యానము నీ పిలుపే మా పెన్నిధి నీవే మా
సర్వము మా మదిలో నిలువవయ్య ॥రా॥
నిన్ను నమ్మిన మాకు నీవేరక్ష నీ పాదములే మా భాగ్యము
నీ నామమే మా సన్నిధి నీవే మా సర్వస్వము మా మదిలో
నిలువవయ్యా ॥రా॥
నేనేమి చేయలేను నిన్ను కోరేదే నావవి మా కోర్కె దీర్చి
మా మదిలో నిలువవయ్య ॥రా॥
సరోజాక్ష శ్రీరామ కావుమయ్య మా రామ ॥రా॥

## 296

శ్రీరామ నిను ప్రార్థించిన పాపము హరించునుగా ||శ్రీ||
శ్రీరామ నిను భజించిన భక్తిమార్గము దొరకునుగా ||శ్రీ||
శ్రీరామ నిను స్మరించిన శాంతి మార్గము దొరుకునుగా ||శ్రీ||
శ్రీరామ నిను పూజించిన పరమానందము కలుగగా ||శ్రీ||
శ్రీరామ నిను వేడిన వేదనలన్నీ తీరునుగా ||శ్రీ||
శ్రీరామ నిను కొనియాడిన కైవల్యమే దొరుకునుగా ||శ్రీ||
శ్రీరామ సరోజాక్షా శ్రీరామా మము మన్నించేది నీవేగా ||శ్రీ||

## 297

చాలదా శ్రీరామా మా మీద నీ పరిక్ష ||వా||
దీనుల రక్షించే దయామయా చాలయ్యా మా మీద పరిక్ష ||వా||
చకచక పోయి నినుచేరాలనే వారి మీద నా పరిక్ష ||వా||
దివ్యతేజా సరోజాక్షా మా హృదయములో దీపమెలిగించి
ఆపవయ్యా ఈ పరిక్ష ||వా||

## 298

నిన్ను చేరాలనిఉంది ఎన్ని మెట్లు ఎక్కాలి తెలుపవా రామా ||ని||
ఎన్నిమెట్లు ఎక్కాలి ఎట్లు ఎక్కాలి తెలియనివారము
తెలుపవా రామా ||ని||
మెట్లు ఎక్కేటప్పుడు కుంటుపడుతామేమో దారి తెలుపవా
రామా ||ని||
దరిచేర్చుకో సీతాపతి ఎల్లవేళల నిన్ను పూజించేము
సరోజ పూలతో ||ని||

## 299

శ్రీరామ సీతారామ జయరామ జగదభిరామ ॥శ్రీ॥

దశరథ నందన శ్రీరామ కౌసల్య శ్రీరామ ॥శ్రీ॥

వాల్మీకి పూజిత శ్రీరామ విశ్వామిత్ర ప్రియ శ్రీరామ ॥శ్రీ॥

తాటకి సంహార శ్రీరామ తాపస రక్షక శ్రీరామ ॥శ్రీ॥

అహల్య పూజిత శ్రీరామా ఆపద్బాంధవ శ్రీరామ ॥శ్రీ॥

శివవిల్లు విరచిన శ్రీరామ సీతామనోహర శ్రీరామ ॥శ్రీ॥

జగన్నాధుడవు శ్రీరామ తారక జన్ముడవు శ్రీరామ ॥శ్రీ॥

కోదండపాణి శ్రీరామ ఋషుల రక్షించిన శ్రీరామ ॥శ్రీ॥

సర్వమంగళ శ్రీరామ సరోజ పూజిత శ్రీరామ ॥శ్రీ॥

## 300

గంతులువేసి గంతులువేసి గబగబ పోదామా మా రాముని చేరను
సీతమ్మను చేరను పరుగు పరుగున పోదామా ॥గం॥

చేతులనిండా చేమంతులు చేకొని బుట్టలనిండా ఫలముల ఇడుకొని
మనస్సు నిండా సీతారాముల నిల్పుకొని ॥గం॥

చేమంతులతో చేతము పూజలు ఫలములనిచ్చి సీతారాముల
పదముల పట్టి కైవల్యము కోరను ॥గం॥

సరోజాక్షులు చల్లనివారు చకచక పోయి చరణాలు పట్టి చల్లగా
సీతారాముల చేరను ॥గం॥

## 301

పాదాల కడిగెదమా శ్రీరామునికి పావనజలాలు తెచ్చి
పాదాలు కడిగెదమా ॥పా॥
పూజలు చేశేమా పుణ్యపురుషునికి సుగంధ సుమాలను కోసి
పూజలు చేసేమా ॥పూ॥
నైవేద్య మిచ్చేమా నీరజాక్షునికి తీయని ఫలముల నొసగి
నైవేద్య మిచ్చేమా ॥నై॥
నీరాజన మిచ్చేమా నిత్యానందునకు మంచి కర్పూరముతో
నీరాజన మిచ్చేమా ॥నీ॥
మంగళము పాడేమా సరోజాక్షునకు సదామంగళం పాడేమా ॥మం॥

## 302

వాల్మీకి సృష్టించిన రాముడే వాలి సంహరుడు వాలిసంహరుడే
వాయునందనుని పూజితుడు ॥వా॥
కౌసల్య రాముడే కోదండరాముడు కోదండ రాముడే
కరుణాకటాక్షుడు ॥కౌ॥
దశరథ రాముడే దండకారణ్య వాసుడు దండకారణ్య వాసుడే
దయామయుడు ॥ద॥
సీతాపతే శిష్టరక్షకుడు శిష్టరక్షకుడే శరణొసగే వాడు ॥సీ॥
అహల్య పూజితుడే ఆనంద రాముడు ఆనందరాముడే
అయోధ్య రాముడు ॥అ॥
సర్వపాలకుడే సరోజాక్షుడు సరోజాక్షుడే సర్వమంగళ కరుడు ॥స॥

## 303

శ్రీరాముని దయ మనపై ఉండగా దడ ఏలనే మనసా ॥శ్రీ॥
దయామయుడు ధర్మపాలుడు మనల విడుచునా మనసా ॥శ్రీ॥
నిర్మల మనస్సుతో నిర్వికారుని నిరతము ధ్యానించవే మనసా ॥శ్రీ॥
శ్రీరామ రామ రామ రామ రామ అను నామము మనమున
నిలుపుము మనసా ॥శ్రీ॥
సరోజాక్షుడే సంరక్షకుడు రామ రామ శ్రీరామ అని వినయముతో
తలచుము మనసా ॥శ్రీ॥

## 304

రాముడవు నీవే భక్తులపాలిట పట్టాభి రాముడవు నీవే ॥రా॥
రాముడవు నీవే శరణన్నవారికి శరణొసగిన వాడివి నీవే ॥రా॥
రాముడవు నీవే రామ రామ అన్నవారిని రంజింప
చేసేవాడివి నీవే ॥రా॥
రాముడవు నీవే దుష్టుల శిక్షించి శిష్టుల రక్షించే వాడవు నీవే ॥రా॥
రాముడవు నీవే నిన్ను నమ్మిన వారిని ఆదరించే వాడవు నీవే ॥రా॥
రాముడవు నీవే సర్వజనుల కాపాడే సరోజాక్షుడవు నీవే ॥రా॥

## 305

నిను ప్రార్థించెద నిను పూజించెద నిను కొనియాడెద నీవే
నా దైవము శ్రీరామ శ్రీరామ ॥ని॥
నిను ధ్యానించెద నిను జపించెద నిను స్మరించెద నీవే నా దైవము
శ్రీరామ శ్రీరామ ॥ని॥
నీ పదముల పట్టెద నిను మదిలో నిలిపెద నిను నే మరువను
నీవే నా దైవము శ్రీరామ శ్రీరామ ॥ని॥

నను పాలించుము నను రక్షించుము నను దీవించుము
నీవే నా దైవము శ్రీరామ శ్రీరామ ॥ని॥
నీవే నా సర్వస్వము నీవే నా ఇలవేల్పు నీవే నా దైవము
సరోజాక్షా శ్రీరామ శ్రీరామ ॥ని॥

# 306

నీ చరణదాసులు వచ్చారు ఎన్నో విన్నపాలు చేసేరు
లేవవయ్యా శ్రీరామ లేవవయ్యా శ్రీరామ ॥నీ॥
నీ దాసుల ఏలుకో నీ కరుణను చూపించు తపించుచున్నారు
లేవవయ్యా శ్రీరామ ॥నీ॥
మంచి పూలను తెచ్చారు సుగంధద్రవ్యాలు తెచ్చారు మంగళ
హారతులు ఇచ్చేరు లేవవయ్యా శ్రీరామ ॥నీ॥
మము రక్షించమని మము దీవించమని విన్నపించుటకు వచ్చారు
లేవవయ్యా సరోజాక్షా శ్రీరామ ॥నీ॥

# 307

రామ రామ రఘుకులసోమా రారా ॥రా॥
నిన్ను కోరి వచ్చినారు భక్తులంతా చేరున్నారు ॥రా॥
భజనలు పాడుతారు పదములు పట్టుతారు ॥రా॥
నీవే దిక్కు మాకంటారు నిన్ను విడిచేది లేదంటారు ॥రా॥
సదా నిన్ను వేడుతారు సర్వం నీకు అర్పిస్తారు ॥రా॥
సరోజపూల పూజిస్తారు సర్వమంగళం పాడుతారు ॥రా॥

# 308

ఏలుకో రామయ్య మమ్మేలు కోవయ్యా ॥ఏ॥
నీ కోసమే ఎప్పుడు ఎదురుచూస్తున్నాము ॥ఏ॥
నీ సన్నిధికోసం స్మరణలు చేసేము దరిచేర్చు కోవయ్య
మమ్మేలు కోవయ్య ॥ఏ॥
భక్తులంతా నిన్ను కొనియాడి కొనియాడి కొనియాడి తన్మయతతో
నిన్ను ఏలుకో మంటారు ॥ఏ॥
సరోజపూల రత్నహారాలు కట్టి నీ మెడలో వేసి పరవశించి
నిన్ను ఏలుకోమంటారు ॥ఏ॥

# 309

శ్రీరామ నామము ఎనలేని నామము ॥శ్రీ॥
గుహరాజు పాదాలుపట్టి హృదయములో నిల్పుకొన్న ॥శ్రీ॥
శబరి తీయని ఫలాలొసగి హృదయములో నిల్పుకొన్న ॥శ్రీ॥
జటాయువు సీత వార్త తెల్పి హృదయములో నిల్పుకొన్న ॥శ్రీ॥
అంజనేయులు సీత జాడ తెల్పి హృదయములో నిల్పుకొన్న ॥శ్రీ॥
విభీషణుడు శరణుకోరి హృదయములో నిల్పుకొన్న ॥శ్రీ॥
ఉడుత వారధిపై ఇసుక రాల్చి హృదయములో నిల్పుకొన్న ॥శ్రీ॥
సరోజపూల పూజలుచేసి భక్తులంతా హృదయములో నిల్పుకొన్న ॥శ్రీ॥

# 310

ఏమయ్యా రామా నిన్నెంతు పట్టలేకున్నామే స్వామి ॥ఏ॥
ఎక్కడ వెదికేము ఎట్లా వెదికేము మార్గము తెలియదే స్వామి ॥ఏ॥
ఎంతని వేడేము ఎంతని కొలిచేము మాపై దయరాదా స్వామి ॥ఏ॥
ఎలాగైనా దారిచూపుము నిన్నే నమ్మాము సరోజాక్ష శ్రీరామ ॥ఏ॥

# 311

పలుకు పలుకున నీ నామమే పలికించవా శ్రీరామా ॥ప॥
శబ్దమంతా నీ నామమే వినిపించవా శ్రీరామా ॥శ॥
సృష్టి అంతా నీవే కనిపించవా రామా ॥సృ॥
మా మదిలో నీ నామాన్నే మరవక నిల్పవా శ్రీరామా ॥మా॥
నిన్ను నమ్మిన మాకు ఈ చిన్న ఉపకారము చేయవా సరోజాక్షా ॥ని॥

# 312

పరంధామ పట్టాభిరామ పలుకుమయ్యా మాతో శ్రీరామ ॥ప॥
కౌసల్యరామ కారుణ్యరామ కనపడుమయ్యా కలలోనైనా ॥కౌ॥
విశ్వామిత్ర ప్రియ విజయరామ వీనులవిందు చేయి శ్రీరామ ॥వి॥
నీ పలుకు నీ రూపము నీ నామ శబ్దమే మా పెన్నిధి
సరోజాక్షా శ్రీరామ ॥నీ॥

# 313

సీతారాములకు హారతులివ్వండమ్మ ॥సీ॥
కోదండపాణియై తాటకిని వధించి అహల్యదేవికి శాపము బాపి
శివువిల్లు విరచి సీతను చేకొని జయవిజయుడై సరోజాక్షుడు
వస్తున్నాడు ॥సీ॥

# 314

మా రాముడెవరో తెలుసా అమ్మ మా రాముడే
సీతా మనోహరుడు ॥మా॥
సీతను చేపట్టి జయవిజయుడైనది మా రాముడే ॥మా॥
విష్ణువిల్లు చేకొన పరశురాముని జయించినది మా రాముడే ॥మా॥

దశకంఠుని దునుమాడి ధర్మస్థాపన చేసినది మా రాముడే ॥మా॥
సత్యన్యాయ ధర్మపాలనచేసి ప్రజల కాపాడినది మా సరోజాక్షుడే ॥మా॥

# 315

శ్రీరాముని కథను వినరండి మా రాముని కథను వినరండి ॥శ్రీ॥
మా రాముడేనయ్య ధర్మపాలుడు ॥శ్రీ॥
పంచవటిలో దుష్టశిక్షణ శిష్టరక్షణ చేసిన ॥శ్రీ॥
మా రాముడేనయ్య భక్తులకు కైవల్య మిచ్చినది ॥శ్రీ॥
గుహరాజు హనుమంతు విభీషణుల హృదయంలో దాగిన ॥శ్రీ॥
మా రామునే పూజించండి సర్వవేళల సరోజపుష్పాలతో ॥శ్రీ॥

# 316

భక్తులనంతా ప్రేమతో చూచిన॥ పట్టాభిరాముడు మనలను
విడువడు నమ్మండి ॥భ॥
హనుమంతుని హృదయములో నిలచిన॥ పట్టాభిరాముడు
మనలను విడువడు నమ్మండి ॥భ॥
ఉడుత చేసిన సహాయమును మెచ్చిన॥ పట్టాభిరాముడు
మనలను విడువడు నమ్మండి ॥భ॥
శరణడిగిన విభీషణునకు పట్టమిచ్చిన॥ పట్టాభిరాముడు
మనలను విడువడు నమ్మండి ॥భ॥
సర్వవేళల సరోజాక్షుని కొలచిన మనలను విడువడు నమ్మండి ॥భ॥

# 317

రాముని వారము నిను జపించువారము నిను భజించువారము ॥రా॥

జపతప భజనలు చేసి నిన్నే నమ్మి స్మరించు వారము ॥రా॥

నీ జపములచే మా జన్మ తరించునని నమ్మి స్మరించువారము ॥రా॥

ఎల్లప్పుడు నిన్నే స్మరించు వారము సరోజపుష్పాల పూజించు వారము ॥రా॥

# 318

ఎవరయ్యా శ్రీరామా నీవు ఎందు దిక్కునున్నావు ఎవరవయ్యా ॥ఎ॥

ఎట్లు నిన్ను తెలుసుకొనేది ॥ఎ॥

నీ రూపమేమి నీ రంగు ఏమి నీవు ఎట్లా వుంటావు

దిక్కు తెలియకున్నది రామా ॥ఎ॥

నీవే దిక్కని నమ్మిన మాకు జ్ఞానమొసగి కాపాడవయ్యా

సరోజాక్ష శ్రీరామ ॥ఎ॥

# 319

కారుణ్య రాముడు మన చెంతనుండ చింతలు ఏలనే మనసా

రాముని స్మరించవే మనసా ॥కా॥

సర్వము తానని నమ్మిన మనకు చింతలు ఏలనే మనసా

రాముని స్మరించవే మనసా ॥కా॥

రామ రామ శ్రీరామ నీవే మాకు శ్రీరామ అనిన చింతలు

తీరును మనసా రాముని స్మరించవే మనసా ॥కా॥

రాముని స్మరించిన సర్వము లభించును మనసా ఎల్లవేళల

రాముని పూజించవే సరోజ కుసుమాల మనసా ॥కా॥

## 320

సర్వవేళల శ్రీరాముని సర్వము తానని స్మరణలు చేయండి
సర్వము కోరండి ॥స॥
సర్వము కోరి స్మరణలు మరచి గర్వము పడకండి
ఇంకా స్మరణలు చేయండి ॥స॥
స్మరణల వలననే శ్రీరాముని దయకల్గును స్మరణ వలననే
శాంతి కల్గును తెలియండి ॥స॥
స్మరించి స్మరించి సర్వము అర్పించి సరోజాక్షా శ్రీరామా అని
తన్మయత్వ మొందండి ॥స॥

## 321

వందనాలందుకో శ్రీరామచంద్ర నీ భక్తుల వందనాలందుకో ॥వం॥
ఎల్లవేళల నీకు వందనాలు చేసేము కోరేము నిన్ను
మా మనమున నిలువుమని ॥వం॥
నిన్ను తప్ప వేరే ధ్యానమేలేదు రామా మా వందనాలందుకొని
మా ఆశ తీర్చు ॥వం॥
సరోజ కుసుమాల సర్వవేళల పూజించేము మా తప్పులు క్షమించి
మా వందనాలందుకో ॥వం॥

## 322

శ్రీరామా మాపై చలము చేయకయ్యా ఇంకెవరికి తెల్పేము
నీకు కాక మావేదన శ్రీరామా ॥శ్రీ॥
సీతమ్మకు చెప్పుదామంటే నీకడనే ఉంటుంది తీరికెక్కడిది
తల్లికి మా మొరలు వినుటకు ॥శ్రీ॥
మా వేదనలన్నీ వాయునందునకు చెప్పుదామంటే నీ ధ్యానమే నాదమె
మా మొరలు వినపడునా నిను కొలిచే మారుతికి ॥శ్రీ॥
మా వేదన చాలా విన్నదయ్యా సరోజాక్షా నీవు మా మనమున
నిలిచిన చాలు మాకు శ్రీరామ ॥శ్రీ॥

# 323

శ్రీరామ శ్రీరామ ఓ రామ ఓ రామ ॥శ్రీ॥

ముదుసలి శబరి నీరాకకై ఎంతో శ్రద్ధతో ఎదురుచూచెను
సంతసించెను ॥శ్రీ॥

గుడిసెకు రంగులు వేసెను అందముగా ముగ్గులు దిద్దెను
నీకు స్వాగత మివ్వను ॥శ్రీ॥

మామిడి తోరణాలు కట్టెను రుచిగల ఫలములు తెచ్చెను
నిన్ను భక్తితో కొలవను ॥శ్రీ॥

సరోజాక్షా శ్రీరామా సర్వము నీవేనని భక్తితో ఫలముల
నొసగి పరమ పదమడిగెను ॥శ్రీ॥

# 324

భక్తితో శ్రీరాముని కొలవను మారుతికి అబ్బెను ఆనంద
సామ్రాజ్యం ఆనంద సామ్రాజ్యం ॥భ॥

చరణాలు పట్టి శ్రీరాముని శరణడుగ విభీషణునికి అబ్బెను
ఆనంద సామ్రాజ్యము ఆనంద సామ్రాజ్యము ॥భ॥

చరణాలు పట్టి శ్రీరామునికి భక్తితో కొలచిన అబ్బును
ఆనంద సామ్రాజ్యము ఆనంద సామ్రాజ్యము ॥భ॥

సరోజాక్షుడు శ్రీరాముడు భక్తులనేలే పరమ పావనుడు విడువక
కొలవండి ఆనంద సామ్రాజ్యం పొందండి ॥భ॥

# 325

రాముడే రాముడు జగదభి రాముడు ॥రా॥
వేయి సూర్యుల తేజస్సుతో రఘువంశాన్ని ఉద్ధరించిన
రాముడు ॥రా॥
వీరాధి వీరుడై సూర్యవంశానికి కీర్తితెచ్చిన ఓంకారాభిరాముడు ॥రా॥
దశకంఠుని దునుమాడి సత్యన్యాయ ధర్మాలతో పాలించిన
అయోధ్య రాముడు ॥రా॥
అయోధ్యరాముడు సరోజ పూజితుడు భక్తులనంతా ఆనంద
పరిచే రాముడు ॥రా॥

# 326

రాముని వేడెదను నను కాపాడని శ్రీరాముని వేడెదను ॥రా॥
భక్తులనెల్లా కాపాడే రాముడు తప్పక నన్ను కాపాడుననినమ్మి ॥రా॥
భక్తితో వేడెదను పాదాలుపట్టి విడువక నన్ను రక్షించుమని ॥రా॥
సరోజాక్షుడు చల్లనివాడు భక్తుల కాపాడే పరమ పావనుడని ॥రా॥

# 327

శ్రీరాముని పాదరక్షలే తన భాగ్యమని నమ్మి భరతుడు
న్యాయపాలనచేసి తన్మయత్వము చెందాడు ॥శ్రీ॥
శ్రీరాముని తోడుగా ఉండి సేవలుచేయుటే లక్ష్మణుడు తన
భాగ్యమని నమ్మి తన్మయత్వము చెందాడు ॥శ్రీ॥
సీతమ్మ తల్లి ఎన్నికష్టాలు అయినా పతిచెంత ఉండుటే తన
భాగ్యమని నమ్మి తన్మయత్వము చెందినది ॥శ్రీ॥

రామ కార్యము సాధించి రామ స్మరణే తన భాగ్యమని
హనుమంతుడు నమ్మి తన్మయత్వము చెందాడు ॥శ్రీ॥
సరోజాక్షుడు శ్రీరాముడు తనను నమ్మినవారికి తప్పక శాంతి
మార్గము చూపును నమ్మండి ॥శ్రీ॥

# 328

రఘుకుల నందన రామ్ రామ్ జై రాజీవలోచన రామ్
రామ్ జై ॥ర॥
రాజీవ లోచన రామ రామ జై సూర్యవంశోద్ధారకా రామ
రామ జై ॥ర॥
సూర్యవంశోద్ధారకా రామ్ రామ్ జై సర్వపాలక రామ్ రామ్‌జై ॥ర॥
సర్వపాలక రామ్ రామ్ జై సర్వమంగళ రామ్ రామ్ జై ॥ర॥
సర్వమంగళ రామ్ రామ్ జై సరోజపూజిత రామ్ రామ్ జై ॥ర॥

# 329

బ్రోవ భారమా రామ చంద్ర మమ్ము బ్రోవ భారమా ॥బ్రో॥
అహల్యను బ్రోచిన రామచంద్ర మమ్ము బ్రోవ భారమా ॥బ్రో॥
శిష్టుల బ్రోచిన రామచంద్ర మమ్ము బ్రోవ భారమా ॥బ్రో॥
కాకాసురుని బ్రోచిన రామచంద్ర మమ్ము బ్రోవ భారమా ॥బ్రో॥
ఋషుల బ్రోచిన రామచంద్ర మమ్ము బ్రోవ భారమా ॥బ్రో॥
భక్తుల బ్రోచిన రామచంద్ర మమ్ము బ్రోవ భారమా ॥బ్రో॥
సరోజాక్షా రామా నిన్నే నమ్మాము బ్రోచి కావుమయ్యా రామా ॥బ్రో॥

# 330

ఊయలూపరే శ్రీరామచంద్రుడు నిద్రకువచ్చాడు ఊయలూపరే ॥ఊ॥

కౌసల్యాదేవి శ్రీరామచంద్రునికి అభ్యంగస్నానము చేయించి
ధూపము వేసినది ॥ఊ॥

మంచి గంధము పునుగు జవ్వాజులు కాటుకతో అలంకరించినది
కౌసల్యరాముని ॥ఊ॥

పట్టుబొక్కా తొడిగి బుజ్జిరామునికి బుగ్గన దృష్టిబొట్టు పెట్టి
పరుండ పెట్టినది కౌసల్య ॥ఊ॥

సరోజాక్షుడు శ్రీరామచంద్రుడు చక్కని కలలు కంటాడు
భక్తుల ఎట్లు కాపాడాలని ॥ఊ॥

# 331

కరుణా కటాక్ష కమలా దళాక్ష నీ కెంత దయ రామ
భక్తుల పైన ॥క॥

చిన్న ఉడుతమీద చల్లని చూపు చూచి ప్రేమతో నిమిరావు
గురుతులు మాయకుండా ॥క॥

నిన్ను నమ్మిన అంజనీ సుతునకు ఆలింగనమిచ్చి శాశ్వతముగా
హృదయంలో దాగావు ॥క॥

రామదాసు, త్యాగరాజ, తులసీదాసులు నిను కీర్తింప ఆనంద
మిచ్చి ముక్తినొసిగావు ॥క॥

నీ దయ మాపై నిర్మలంగా ఉండాలని పూజ చేసేము నిన్ను
సరోజ కుసుమాలతో రామా ॥క॥

## 332

శ్రీరామా సుంతైనా దయ చూపవా శ్రీరామా ॥శ్రీ॥
నీవే మా రక్షకుడని నీవే మా దైవానివని మా పాలకుడని
నమ్మిన మాపై ॥శ్రీ॥
నీ పూజలే చేసేము నిన్నే స్మరించేము నిన్నే భజించేము
ఎల్లప్పుడు ॥శ్రీ॥
సర్వము నీకే అర్పించేము సర్వము నీవని తలచేము సరోజ
పుష్పాల పూజించేము ॥శ్రీ॥

## 333

శ్రీరామా జయరామా శ్రీరామా జయరామ ॥శ్రీ॥
రఘుకుల వీరా శ్రీరామ రఘు వంశోద్ధార శ్రీరామ ॥శ్రీ॥
సూర్య వంశోద్ధార శ్రీరామ సత్యపాల శ్రీరామ ॥శ్రీ॥
దుష్ట శిక్షక శ్రీరామ శిష్టరక్షక శ్రీరామ ॥శ్రీ॥
సర్వపాలక శ్రీరామ సరోజ పూజిత శ్రీరామ ॥శ్రీ॥

## 334

ఎవరివయ్యా నీవు శ్రీరామ ఎట్లా కొలిచేము నిన్ను శ్రీరామ ॥ఎ॥
మా ఇంటి దైవానివి శ్రీరామ నిన్ను కొలిచేము భక్తితో
శ్రీరామ ॥ఎ॥
మము పాలించయ్యా శ్రీరామ నిన్ను విడువమయ్యా శ్రీరామ ॥ఎ॥
కలలోనైనా నీవే శ్రీరామ కనికరము చూపుము శ్రీరామ ॥ఎ॥
నిన్ను నమ్మినామయ్యా శ్రీరామ నీ చరణాలు పట్టాము శ్రీ రామ ॥ఎ॥
సర్వమంగళుడవు శ్రీరామ సరోజ పూజితుడవు శ్రీరామ ॥ఎ॥
శ్రీరామ జయ శ్రీరామ శ్రీరామ జయ శ్రీరామ శ్రీరామ
శ్రీరామ ॥ఎ॥

## 335

నేనెందు వెదికేది రామా నిన్నెందు వెదికేది ॥నే॥
రామ రామ సీతారామా మమ్ము ఏలుమయ్య అని పిలిచిన
పలుకకున్నావే ॥నే॥
రామ రామ జై జై శ్రీరామ జై జై అని భజించిన
పలుకకున్నావే ॥నే॥
రామ రామ శ్రీరామ రామ రామ శ్రీరామ అని స్మరణలు
చేసిన పలుకకున్నావే ॥నే॥
నిన్ను నమ్మినామయ్య నీవే దిక్కు మాకయ్యా అని కీర్తించిన
పలుకకున్నావే ॥నే॥
నిన్ను వెదికే శక్తి ఇవ్వు సరోజాక్షా శ్రీరామా సాష్టాంగాలు
చేసేమయ్యా ॥నే॥

## 336

దయకలవాడవే రామా దయచూపవా మాపై శ్రీరామ ॥ద॥
దండును వేర్చుకొని లంకను చేరి రావణుని చంపి సీతనుతెచ్చి
పశ్చాత్తాప మొందిన రావణునకు మోక్షమిచ్చావే ॥ద॥
ధర్మ ప్రభుడవు దశరధనందన దయామయుడవు శ్రీరామ ॥ద॥
దయచూపు మాపైన దీనతతో నిన్ను వేడుతాము జ్ఞానదీపము
వెలిగించి మాలోని చింతలు దీర్చు సరోజాక్షా శ్రీరామచంద్ర ॥ద॥

## 337

శ్రీరాముని తలవగ కలతలు తీరును మనసా ॥శ్రీ॥
రాముని మనస్సున నిలిపిన కలతలు తీరును మనసా ॥శ్రీ॥

శ్రీరాముని భజించిన భక్తి కలుగును మనసా ॥శ్రీ॥
రాముని మనమున నిలిపిన భక్తి కలుగును మనసా ॥శ్రీ॥
శ్రీరాముని కీర్తించగానే ముక్తికలుగును మనసా ॥శ్రీ॥
రాముని మనమున నిలిపిన ముక్తికలుగును మనసా ॥శ్రీ॥
సరోజాక్షుడైన శ్రీరాముని విడువక స్మరించికల్గు భక్తి
ముక్తి మనసా ॥శ్రీ॥

# 338

ఏమి సేతుము శ్రీరామచంద్ర మే మేమి సేతుము ॥ఏ॥
నిన్నే నమ్మి ఉన్నాము శ్రీరామా నీ వేలఉన్న ॥ఏ॥
దిక్కు తెలియని దీనులమయ్య మాపై నీకు దయరాకున్నా ॥ఏ॥
ఎంత వేడినాను మాపై నీవు కరుణచూపి కావకున్నావు ॥ఏ॥
సరోజపూల పూజలువేసి ఆత్మార్పణ చేతుమురామ ఇంకా ॥ఏ॥

# 339

సీతమ్మ తల్లి శ్రీరాములు తండ్రి ప్రియముగా మమ్ము
కాచేటి పుణ్య దంపతులు ॥సీ॥
సీతమ్మ తల్లి చల్లనితల్లి చల్లగామాడుమని మేము వందన
తాంబూలాలిచ్చి చామరలు వీచేము ॥సీ॥
శ్రీరామతండ్రి సత్యపాలుడు మమ్ము పాలించుమని వందన
తాంబూలాలిచ్చి చామరలు వీచేము ॥సీ॥
సీతమ్మ తల్లికి సాష్టాంగాలు వేసేము శ్రీరామచంద్రుని పాదాలు
పట్టి సరోజపూల పూజించేము ॥సీ॥

# 340

సీతా దేవమ్మ చిలకల కొలకమ్మ నీ శృంగారమంతా
శ్రీరాముని కొరకేనమ్మ ॥సీ॥
నీ శృంగారాన్ని శ్రీరామచంద్రుడు చూచి ఆనందిమెుంది
భక్తులనంతా కాపాడునోయమ్మ ॥సీ॥
భక్తులంతా నిన్ను సుగంధ ద్రవ్యాలు రమ్యమైన రంగులపూలు
తెచ్చి శ్రీరాముడు నిన్ను పొగడ అలంకరించెదరు ॥సీ॥
సరోజాక్షుడు శ్రీరామచంద్రుడు నిన్ను పొగడ చెప్పమ్మ
భక్తులంతా మీ ఆశీర్వాదమునకై కాచున్నారని ॥సీ॥

# 341

ప్రభూ ప్రభూ శ్రీరామచంద్ర ప్రభూ మమ్ము కావరావేమయ్యా ॥ప్ర॥
మమ్ము కావరావే విన్న ఉడుతను ప్రేమతో ఎట్లుకాచావయ్యా ॥ప్ర॥
నీవే దిక్కని నమ్మిన మమ్ము కావరావే శబరి తల్లిని
ఎట్లు కాచావయ్యా ॥ప్ర॥
నీవే శరణన్న మమ్ము కావరావే రావణసోదరుని ఎట్లు
కాచావయ్యా ॥ప్ర॥
మమ్ము కావరావయ్య సరోజాక్షా శ్రీరామ నీకు సాష్టాంగాలు
చేసి వేడేమయ్యా ॥ప్ర॥

# 342

సీతారామ సీతారామ సీతారామ శ్రీరామ ॥సీ॥
నందన వనమున సీతమ్మను చూచి మురిసిపోయిన ॥సీ॥
శివువిల్లు విరిచి జానకిని చేకొని జగమెల్ల ఏలిన ॥సీ॥

రావణుని చంపి సీతమ్మను చేకొని సత్యపాలన చేసిన ॥సీ॥
సీతారామ నిన్ను పూజించేము సరోజపుష్పాల పసు కావుము
ప్రేమతో ॥సీ॥

# 343

రాముని ఎట్లా చూచేది మన రాముని ఎట్లా చూచేది ॥రా॥
భక్తితో భజనలు చేసిన శ్రీరాముడు కనపడును రారండి ॥రా॥
నిర్మల మనస్సుతో స్మరించిన శ్రీరాముడు కనపడును రారండి ॥రా॥
కైవల్య మిచ్చుని కీర్తన చేసిన శ్రీరాముడు కనపడును రారండి ॥రా॥
సరోజాక్షుడు శ్రీరామునికి నర్తన కీర్తన భజనలు చేయను
రారండి ॥రా॥

# 344

కష్టాలు తీర్చేటి కరుణామూర్తి నిన్ను మరువము శ్రీరామ
॥శ్రీరామ శ్రీరామ శ్రీరామ జయ శ్రీ రామ॥
కళ కళ లాడేటి కౌసల్య తనయ నిన్ను మరువము శ్రీరామ ॥శ్రీ॥
సీతమ్మ పొందిన శ్రీరామచంద్ర నిన్ను మరువము
శ్రీరామ ॥శ్రీ॥
మునులు మెచ్చిన మునిజన పాల నిన్ను మరువము శ్రీరామ ॥శ్రీ॥
కపులంతా కొనియాడిన రామయ్య నిన్ను మరువము శ్రీరామ ॥శ్రీ॥
రావణ సంహార రణధీర శ్రీరామా నిన్ను మరువము శ్రీరామ ॥శ్రీ॥
సరోజపూజిత శ్రీరామచంద్ర నిన్ను మరువము శ్రీరామ ॥శ్రీ॥

## 345

వేగముగా ఏగుదమా వాల్మీకి వర్ణించిన శ్రీరామ నిను కొలువను ॥వే॥
వాల్మీకి కొలచిన శ్రీరామచంద్రుడు ధర్మపాలుడు సత్యపాలుడు ॥వే॥
సుగంధ పుష్పాలెన్నో తెచ్చి పలుమారులు చిరకాలము
సంతోషముతో పూజలుచేసి భక్తితో కొలవను ॥వే॥
శ్రీరామచంద్రుడు సరోజాక్షుడు సుందరాంగుడు వాల్మీకి
పూజితుడు ॥వే॥

## 346

వినయముతో వేడేము శ్రీరామచంద్రుని దయచూపి
మమ్ము కావుమని ॥వి॥
శాంతమూర్తి మా రామచంద్రుడు మమ్మేలుకొనేటి
మా భాగ్యరాశిని ॥వి॥
మా రామచంద్రుడు మా పుణ్యమూర్తి మమ్మేలుకొనే
మా భాగ్యరాశి ॥వి॥
ప్రేమమూర్తి మా రామచంద్రుడు భక్తుల కాచేటి భగవంతుడు ॥వి॥
సదా కాపాడే సర్వేశ్వరుని సరోజ కుసుమాల పూజించి వేడేము ॥వి॥

## 347

విడువకుమయ్యా శ్రీరామ మమ్ము విడువకుమయ్యా శ్రీరామ ॥వి॥
నీవే దిక్కని నమ్మిన మమ్ము ॥వి॥
నిన్నే నమ్మి కొనియాడే మమ్ము ॥వి॥
నీవు కాక ఎవరు బ్రోవరన్న మమ్ము ॥వి॥
నిన్నెప్పుడు స్మరించె మమ్ము ॥వి॥
నిన్ను కీర్తించి కావుమనే మమ్ము ॥వి॥
సదా ఏలే సరోజాక్షా అన్న మమ్ము ॥వి॥

## 343

రామా నేనేమి చేసితి నిన్నెంతని వేడెది ||రా||

తపసు తీర్చి పిలిచేటే దారి చూపవేమయ్యా ||రా||

ఏ తీరుగ నిన్ను కొలిచిన వారి బ్రోచుకునో ||రా||

నా తప్పులు క్షమించి వారి చూచుకున్న ||రా||

నీవే నన్ను విడచిన నాకెట్లు బ్రోచుదువయ్యా ||రా||

ఏమి తెలియని నేను సరోజపుష్పాల పూజ చేసెద ||రా||

## 349

కౌసల్యాతనయుడు కోదండరాముడు కోరికలు తీర్చేటి

కరుణా సముద్రుడు ||కౌ||

తాటకని చంపి తాపసుల రక్షించి మారీచుని మధ్య

సముద్రాన విసరిన విశ్వపాలుడు ||కౌ||

విశ్వామిత్రుని కోర్కె దీర్చి విల్లువిరచి వైదేహిని చేకొన్న

విశ్వపాలుడు ||కౌ||

జగమెల్ల కొనియాడ జానకీపతియై సత్యన్యాయ ధర్మాల

సంరక్షించిన విశ్వపాలుడు ||కౌ||

సదా స్మరించాలి సత్యసంధుని సరోజాక్షుడైన శ్రీరామచంద్రుని ||కౌ||

## 350

చిందులు వేసి చిటికలువేసి భజనలు చేయను రారండి శ్రీరామ

మా రామ నీవే దిక్కు మాకని ||భజనలు చేయను రారండి|| ||చిం||

రామ రామ శ్రీరామ జై జై రామ శ్రీరామ అని ||భ||చిం||

అనగా అనగా ఆనందముతో అమరత్వము పొందను

రారండి ||భ||చిం||

శ్రీరాముని భజనే ఆనందం సరోజాక్షుడే సర్వస్వం అని ||భ||చిం||

# 351

రామయ్య రావయ్య మా మదిలో నిలువవయ్య నీ కొరకు
ఆశతో వేచి ఉన్నామయ్యా ॥రా॥
సుస్వాగత మివ్వను కనులు కాయలు కాయగ కాచుకొని
ఉన్నామయ్య ॥రా॥
నీ కొరకు మదిలో ఎన్నో ఊహలు పెంచి తపించు
చున్నామయ్యా ॥రా॥
నీవు రాకున్న మమ్మ కాచేవారెంకెవ రున్నారయ్య ॥రా॥
నిన్ను పూజించేము సరోజ పుష్పాల మా మదినిల్చి మా
ఆశ తీర్చుమయ్యా ॥రా॥

# 352

గణ గణ గంటలు మ్రోయగ గణఖని రాముని గుణముల
పాడుదమా శ్రీరామునికి పూజలు వేయుదమా ॥గణ॥
కళకళ లాడే కౌసల్యా తనయునికి మేకొట్టి జోలలు పాడుదమా
శ్రీరామునికి పూజలు వేయుదమా ॥గణ॥
గబ గబ పోయి రాతిని నాతిగచేసిన రాముని పదములు
పట్టెదమా శ్రీరామునికి పూజలు వేయుదమా ॥గణ॥
చక చక నడిచే చక్కని రామునికి ఛత్రము పట్టెద మా
శ్రీరామునికి పూజలు వేయుదమా ॥గణ॥
సర సర పోయి సీతను చేకొన్న సరోజాక్షునకు సాష్టాంగము
వేయుదమా శ్రీరామునకు పూజలు వేయుదమా ॥గణ॥

# 353

ఎందుకు దయరాదురా శ్రీరామచంద్ర మాపై నీ కెందుకు
దయరాదురా ॥ఎం॥
దయామయుడవట కరుణాపయోనిధి వట ॥ఎం॥
నీ దయ మాపై కలుగకయున్న మమ్మెవరు కాచేరు శ్రీరామ ॥ఎం॥
భక్త పాలుడవట వరములొసగేవట ॥ఎం॥
నీ దయే మా సంపద మమ్ము కావుమయ్య సరోజాక్ష శ్రీరామ ॥ఎం॥

# 354

సీతారామ సీతారామ జై జై రామ జానకి రామ అని భజనలు
చేయండి భక్తి కలుగునని తెలియండి ॥సీ॥
శ్రీరామ నీపాదాలు నమ్మాము మమ్ము కాపాడుమని పాటలు
పాడండి భక్తికలుగునని తెలియండి ॥సీ॥
రామ రామ శ్రీరామ రామ రామ సీతారామా అని సదా
విడువక స్మరణలు చేయండి భక్తికల్గునని తెలియండి ॥సీ॥
ఎల్లవేళల సరోజ పుష్పాల విడువక శ్రీరామునికి పూజలు
చేయండి భక్తి కల్గునని తెలియండి ॥సీ॥

# 355

రాముడే నాప్రాణము శ్రీరాముడే నా దైవము రామునే నే
ప్రార్థించేను శ్రీరాముడే నా భాగ్యము ॥రా॥
రాము నెప్పుడు మరువలేను శ్రీరాముడే నా దైవము రామునే
నే ప్రార్థించేను శ్రీరాముడే నా భాగ్యము ॥రా॥
రామునే నే నమ్మినాను శ్రీరాముడే నాదైవము రామునే
స్మరించేను శ్రీరాముడే నా భాగ్యము ॥రా॥

రాముడే నా సర్వము శ్రీరాముడే నా దైవము రామునే నే
భజించేను శ్రీరాముడే నా భాగ్యము ॥రా॥
సర్వ వేళల సరోజాక్షుడే నా చెంతనుండే దైవము పాదములనే
పట్టినాను శ్రీరాముడే నా భాగ్యము ॥రా॥

# 356

హనుమంతుని హృదయములో దాగిన శ్రీరామా మా
హృదయములో దాగవా కృపానిధి ॥హ॥
నిను అడిగేము నీ సన్నిధి దయచూపుము మా పైన దయానిధి ॥హ॥
చరణాలు పట్టేము గుహరాజు మాదిరి ఫలముల నొసగేము
శబరి మాదిరి ॥హ॥
శరణు కోరేము విభీషణు మాదిరి మా కోర్కె దీర్చు
కరుణాపయోనిధి ॥హ॥
నీ సన్నిధే మా పెన్నిధని నమ్మేము సరోజాక్ష దరిచేర్చుకో
మమ్ము దీనబంధు ॥హ॥

# 357

సీతాదేవమ్మను అలంకరించెదమా మా రాముడు మెచ్చను
అలంకరించెదము ॥సీ॥
అభ్యంగ స్నానము చేయించెదమా పన్నీటి జలాలలో ఘుమ
ఘుమ లాడను స్నానము చేయించెదమా ॥సీ॥
పాదాలకు గోరింటాకుతో పారాణి పెట్టెదమా ఒయ్యారి
నడక రాముడు చూడను పారాణి పెట్టెదమా ॥సీ॥
సుగంధపూలను జడలో ముడుచుదమా పిరుదల మీద వాలుజడ
చూచి రాముడు ఆనందమొందను పూలు ముడుచుదమా ॥సీ॥
ఆనంద రామునికి సాష్టాంగము చేసెదమా దీవెనపొందము
సరోజ పుష్పాల పూజలుచేసి సాష్టాంగము చేసెదమా ॥సీ॥

## 358

శ్రీరామ చంద్రుడా సత్యపాలుడా మమ్మేలుకొనేటి మాపాలి
దైవమా ॥శ్రీ॥
మాపాలి దైవమా మా పుణ్యరాశి కనులతో చూచి మమ్ము
కాపాడుమా ॥శ్రీ॥
మా పుణ్యరాశి మా పాపాలు తొలగించి నీదరి చేర్చుకో
దయామయా ॥శ్రీ॥
దయామయా దశరథ తనయా దశకంఠుని దునుమాడిన
ధర్మరక్షక ॥శ్రీ॥
సర్వవేళల మమ్ము సంరక్షించు మా సరోజ పుష్పాలతో మేము
పూజ చేసేము రామ ॥శ్రీ॥

## 359

రారమ్మ రండమ్మ శ్రీరామ చంద్రునకు హారతి పట్టను మైథిలి
నాథుడు మంగళకరుడు మమ్మేలుకోమంటే ముందుకు వచ్చేను ॥రా॥
కౌసల్య తనయుడు కైవల్యనాథుడు మమ్మేలుకోమంటే
గబ గబ వచ్చేను ॥రా॥
సరోజాక్షుడు సర్వపాలకుడు చల్లగా చూడయ్య పరుగు
పరుగున వచ్చేను ॥రా॥

## 360

తులసీ దళాల పూజలు చేయండి శ్రీరామునికి తృప్తితీర
పూజలు చేయండి ॥తు॥
మల్లెపూల పూజలు చేయండి శ్రీరామునికి మనసార
పూజలు చేయండి ॥మ॥

కనకాంబరాల పూజలు చేయండి శ్రీరామునికి కోటికోటి
పూజలు చేయండి ॥క॥
చామంతిపూల పూజలు చేయండి శ్రీరామునికి నీ చరణాలే
శరణ్యమని పూజలు చేయండి ॥చా॥
సరోజ పుష్పాల పూజలు చేయండి శ్రీ రామునికి స్వర్గానంద
మొంది పూజలు చేయండి ॥స॥

# 361

రామ రామ ఓ రామ రామ రామ శ్రీరామ ॥రా॥
నీవు ప్రేమించేది భక్తులనే కదా రామా నీవు పాలించేది
భక్తులనే కదా శ్రీరామా ॥రా॥
నీవు కనికరించేది భక్తులనేకదా రామా నీవు కైవల్య మొసగేది
భక్తులకే కదా శ్రీరామా ॥రా॥
నీవు మొరాలించేది భక్తులదే కదా రామ నీవు మోక్షమిచ్చేది
భక్తులకే కదా శ్రీరామా ॥రా॥
నిన్ను నమ్మిన భక్తులేకదా నీ ప్రేమికులు రామ నిన్ను
పూజించేరు సదా సరోజ పుష్పాల శ్రీరామా ॥రా॥

# 362

రఘువంశ సుధా నీ చంద్రవదనము చూడాలని ఉంది మా
కెప్పుడు కల్గు ఆ భాగ్యము శ్రీరామచంద్ర ॥ర॥
రఘువంశ సుధా నిన్ను రామ రావా అని అనాలని ఉంది
మాకెప్పుడు కల్గు అభాగ్యము శ్రీరామచంద్ర ॥ర॥
రఘువంశ సుధా నీవు రమ్మనగానే వస్తావంటారు మా కెప్పుడు
కల్గు అభాగ్యము శ్రీరామచంద్ర ॥ర॥
రఘువంశ సుధా మాకా భాగ్యము కల్గించవయ్యా పూజించేము
నిన్ను సరోజ పుష్పాల శ్రీరామ ॥రా॥

# 363

రామ రామ శ్రీరామ రామ రామ జయరామ ॥రా॥
రాముడు మా రాముడు సాటిలేని దేవుడు మా రాముడు ॥రా॥
సత్య న్యాయ ధర్మాల పాలించిన మా రాముడు సాటిలేనిదేవుడు ॥రా॥
దుష్టశిక్షణ శిష్టరక్షణ చేసిన మా రాముడు సాటిలేని దేవుడు ॥రా॥
భక్తుల కరుణతో పాలించిన మా రాముడు సాటిలేని దేవుడు ॥రా॥
దేవుడోయమ్మ దేవుడు సరోజపుష్ప పూజితుడు మా
సాటిలేని దేవుడు ॥రా॥

# 364

శ్రీరాముని బంటు అంజనీసుతుడు. రామ రామని అనరండి
అంజనేయుని తృప్తిపరచండి ॥శ్రీ॥
శ్రీరాముని సతి సీతమ్మ రామ రామని అనరండి అమ్మను
తృప్తి పరచండి ॥శ్రీ॥
శ్రీరాముని కొలిచిన శబరమ్మ రామ రామ అని అనరండి
అమ్మను తృప్తిపరచండి ॥శ్రీ॥
ఎల్లరును తృప్తిపరచిన రామ నామము విడువక పలకండి
సరోజ పుష్పాల పూజలు చేయండి ॥శ్రీ॥

# 365

రఘునందన రఘుకుల తిలక రఘువంశోద్ధార శ్రీరామచంద్ర ॥రఘు॥
నీవు బ్రోవకున్న మమ్మెవరు బ్రోతురు సీతాపతి సూర్యవంశ
రాజ ॥రఘు॥
కావుమయ్య మమ్ము మా మొరాలించవయ్య అన కరుణ
కలుగదాయె ఏమిచేతుము ॥రఘు॥
నిన్నువీడక మేము పూజ చేతుమయ్య సరోజాక్ష రామ
సర్వమంగళ రామ ॥రఘు॥

## 366

వదలను నిన్ను శ్రీరామ నీ పాదాలుపట్టి విడువను నేను శ్రీరామ ॥వ॥
భరతుని కన్నా గట్టిగ పట్టేను నీ పాదధూళే నా భాగ్యము రామ ॥వ॥
అహల్య పట్టిన పాదాలు కాదా ఇంకా గట్టిగ పట్టేను రామా ॥వ॥
సీతమ్మ పూజించిన పాదాల నేను సదా పూజించెద
సరోజ పుష్పాలతో ॥వ॥

## 367

రామ రామ శ్రీరామ జయరామ శ్రీ రామ జయరామ ॥రా॥
వీరాధివీరా శ్రీరామ విజయీభవ శ్రీ జయరామ ॥రా॥
రావణసంహార శ్రీరామ విశ్వపాల శ్రీ జయరామ ॥రా॥
వాలి సంహార శ్రీరామ వారధి నిర్మాత శ్రీ జయరామ ॥రా॥
రాక్షస సంహార శ్రీరామ రణధీరవీర శ్రీ జయరామ ॥రా॥
తాటక సంహార శ్రీరామ దుష్టశిక్షక శ్రీ జయరామ ॥రా॥
సర్వమంగళ శ్రీరామ శిష్టరక్షక శ్రీ జయరామ ॥రా॥
సర్వపాలక శ్రీరామ సరోజపూజిత శ్రీ జయరామ ॥రా॥

## 368

నిన్ను చూడలేని అంధులము రామా మా కళ్ళు తెరిపించు
శ్రీరామ మా మొరలు వినుమా శ్రీరామ ॥ని॥
నీ పిలుపు వినలేని చెవిటివారము రామా మా చెవుడు పోగొట్టు
శ్రీరామా మా మొరలు వినుమా శ్రీరామా ॥ని॥
పోగొట్టు శ్రీరామా మా మొరలు వినుమా శ్రీరామా ॥ని॥
శ్రీరామా సీతారామా సరోజాక్షా శ్రీరామా ॥ని॥

# 369

నీకై వేచి నన్ను కానలేక ఏమౌతామో శ్రీరామా
దయచూడుము శ్రీరామ ॥నీ॥
నీ దయ ఎప్పుడు కలుగునో రామా నిన్నే నమ్మితిని శ్రీరామ ॥నీ॥
సీతమ్మ తల్లి నీవైన చెప్పు దయతోటి మమ్ము కాపాడవలెనని ॥నీ॥
సరోజాక్షుడు మా రాముడు స్మరించేము సదారామ రామయని ॥నీ॥

# 370

శాంతి లేనిదే సౌఖ్యము లేదని తెలియవే మనసా
శాంతిని సాధించవే మనసా ॥శాం॥
చదువులు చదివిన శాంతి కలుగదు యజ్ఞాలు చేసిన కలుగదు శాంతి
రామ స్మరణలు చేయవే మనసా శాంతి సాధించవే మనసా ॥శాం॥
రామ జపమే శాంతి నామస్మరణే శాంతని తెలియవే మనసా
శాంతిని సాధించవే మనసా ॥శాం॥
శాంతి సౌఖ్యము కొన్న శబరిని తెలియవే మనసా సరోజాక్షుని
పూజించవే మనసా శాంతిని సాధించవే మనసా ॥శాం॥

# 371

జై జై జై జై శ్రీరామ జగదభి రామ శ్రీరామ ॥జై॥
రాముని కన్న కౌసల్య పరమానంద మొందెను సత్యపాలునిచూచి ॥జై॥
రాముని కన్న దశరథరాజు పరమానంద మొందెను
సత్యపాలుని చూచి ॥జై॥
రాముని చేపట్టిన సీతమ్మతల్లి పరమానంద మొందెను
సత్యపాలుని చూచి ॥జై॥

రాముని పాదాలు పట్టిన భరతుడు పరమానంద మొందెను
సత్యపాలుని చూచి ॥జై॥
రాముని తోడైన లక్ష్మణుడు పరమానంద మొందెను
సత్యపాలుని చూచి ॥జై॥
రాముని బంటైన మారుతి పరమానంద మొందెను
సత్యపాలుని చూచి ॥జై॥
సాష్టాంగాలు చేయండి సత్యపాలునకు పూజలు చేయండి
సరోజ పుష్పాలతో ॥జై॥

## 372

రామచంద్రా ఓ రామచంద్ర రామచంద్ర శ్రీరామచంద్ర ॥రా॥
రామ రామ రామ రామయని పిలువగానే పలుకవేమయ్యా ॥రా॥
రామ రామ రామ రామయని తలపగానే తృప్తి చేయవయ్యా ॥రా॥
రామ రామ రామ రామాయని భజించగానే బాధ తీర్చవేమయ్యా ॥రా॥
రామ రామ రామ రామాయని స్మరించగానే వరవర రావేమయ్యా ॥రా॥
రామ రామ రామ రామయని పూజించేను సదా సరోజదళాల ॥రా॥

## 373

ఇక్ష్వాకు కుల తిలక ఇంతేనా దయ మాపై ఏమిటయ్యా ॥ఇ॥
నీవు దయ చూపకున్న మాకెవ్వరు దిక్కయ్యా సరోజాక్షా ॥ఇ॥
సీతమ్మ నీవైన చెప్పమ్మా రామునికి, హనుమంతా నీవైనా
చెప్పయ్యా రామునికి భక్తులంతా నిన్నే తలచుచున్నారని ॥ఇ॥
మాపై దయచూపి చెప్పరండి ॥ఇ॥

## 374

శ్రీరామ జయ శ్రీరామ అని పలుక మనము కూడా పలుకుదమా
ఆంజనేయునితో కలిసి భజనలు చేయుదమా ॥శ్రీ॥
ఆంజనేయుడు పరమభక్తుడు భక్తులకెల్లా దారి చూపు
దయామయుడు ॥శ్రీ॥
రామ రామ శ్రీరామ రామ రామ జయరామ రామ రామ
సరోజాక్షా అని పలికి ఆంజనేయునితో కలసి భజనలు చేయుదమా ॥శ్రీ॥

## 375

సిరిమల్లె పూచింది సిరివెన్నెల కురిసింది శ్రీరాముడు ఒరిగెను
సీతమ్మ ఒడిలో ॥సి॥
ఓలమ్మో ఓలమ్మ వినరండమ్మా పవిత్ర దంపతుల దాంపత్యము ॥సి॥
ఆనందంతో శ్రీరాముడు చెప్పెను సీతమ్మ తల్లికి భక్తులంతా
తనప్రేమ పాత్రులని ॥సి॥
అహల్యదేవి కథ అద్భుతముగా చెప్పె తన పాదాలుపట్టి
పూజించినదని ॥సి॥
శబరితల్లి కథ విచిత్రముగా చెప్పె తనకొరకు తల్లి ఫలములతో
వేచున్నదని ॥సి॥
భక్తుల పాలిటి ప్రేమమూర్తులకు సరోజకుసుమాలు అర్పించెదము
సాష్టాంగాలు చేసేదము ॥సి॥

## 376

రామ రామ రామ రామ రామ రామ శ్రీరామ ॥రా॥
ఎంతమంది నిన్ను పిలిచారు రామ ఎంతమంది నిన్ను
తలిచారు రామ ॥రా॥

ఎంతమంది నిన్ను పుణ్యమూర్తి అన్నారు రామ ఎంతమంది
నిన్ను పురాణ పురుషుడన్నారు రామ ॥రా॥
ఎంతమంది నిన్ను భజించారు రామ ఎంతమంది నిన్ను భక్తితో
కొలిచారు రామ ॥రా॥
ఎంతమంది నిన్ను కీర్తించారు రామ ఎంతమంది నిన్ను
కరుణాకరుడన్నారు రామ ॥రా॥
ఎంతమంది నిన్ను ధర్మప్రభువన్నారు రామ ఎంతమంది
నిన్ను దయకలవాడన్నారు రామ ॥రా॥
ఎంతమంది నిన్ను సర్వపాలకుడన్నారు రామ ఎంతమంది
నిన్ను సర్వమంగళుడన్నారు రామ ॥రా॥
అందరిని ఆదరించే ఆనందరామ సాష్టాంగాలు చేసేము రామ
సరోజాక్షా శ్రీరామచంద్ర ॥రా॥

# 377

బిడ్డలులేని దశరథరాజు పుత్రకామేష్టి చేయ పురాణ పురుషుడై
జన్మించావు శ్రీరామ॥ నీకు జోహారులు శ్రీరామ
జోహారులు శ్రీరామ ॥నీ॥
కౌసల్య తల్లికి జన్మ సార్ధకముచేయ సత్యపాలుడై ఆనంద
పరిచావు శ్రీరామ ॥ శ్రీ ॥
ముగ్గురు తల్లులకు మురిపాలు చూపి ముద్దుల కొమరుడైనావు
శ్రీ రా మ ॥నీ॥
భరత లక్ష్మణ శత్రుఘ్నులతో సోదర భావము పెంచి ఐక్యము
కలిగించావు శ్రీరామ ॥నీ॥
సీతమ్మను పెండ్లాడి జగమెల్ల ఏలి ధర్మరాజ్యము స్థాపించావు
శ్రీరామ ॥నీ॥

నిన్ను కొలిచిన భక్తులనందరా ప్రేమించి మమ్ము క్షమించిన
కరుణామయాద్రి శ్రీరామ ॥నీ॥
సర్వము నీవేలే సర్వేశ్వర సరోజా శ్రీరామ మమ్మేలు
పలుకో భక్తపాల శ్రీరామ ॥నీ॥

# 379

రాముడు వస్తున్నాడు రావణుని చంపి విజయుడై విజయుడు
వేస్తున్నాడు స్వాగతమివ్వండి సుస్వాగతమివ్వండి ॥రా॥
అయోధ్య ప్రజల ఆనందపరచ సీతా సమేతుడై ॥రా॥
దుష్టుల శిక్షించి శిష్టుల రక్షించి అయోధ్య ప్రజల ఆనందపరచ ॥రా॥
ఆకాశమంతా పందిరివేసి మొగ్గలంతా అలంకరించాలి
అద్భుతముగా ఆనందపరచండి ॥రా॥
సీతాపతి శృంగార రాముడు శుభముగ వస్తున్నాడు సరోజ
పుష్పాల పూజలు చేయండి ॥రా॥

# 379

చింతలు చింతలు చింతలు పలసే మనసా రాముని తలచిన
చింతలు చింతలు వేయవు మనసా ॥చిం॥
శాంతము శాంతము శాంతము కావాలి మనసా
రాముని తలచిన మనస్సున శాంతి స్థిరముగు మనసా ॥శాం॥
మరువకు మరువకు మరువకు శ్రీరాముని మరువకు మనసా
రాముని తలచిన చింతలుపోయి శాంతి ఏర్పడు మనసా ॥చిం॥
శ్రీరామ శ్రీరామ శ్రీరామ నీవే మాకు శరణని నమ్ముము
మనసా సరోజపుష్పాల పూజలు చేయ స్వరానందమే మనసా ॥చిం॥

## 380

భద్రాచల రాముని భద్రముగా చేకొన్న [illegible] సీత మ్రొక్కేము
తల్లి హారతులందుకోవమ్మా ॥ప॥
శ్రీరామునితో కూడిన సౌభాగ్యరాశి [illegible] సీత మ్రొక్కేము
తల్లి హారతులందుకోవమ్మ ॥ప॥
అత్తమామలకు సేవలు చేసి ఆనందమొందిన ఆదర్శ[illegible] నీకు
మ్రొక్కేము తల్లి హారతులందుకోవమ్మ ॥చ॥
[illegible] వేళల నీకు సేవలు చేసేము [illegible] నీకు
మ్రొక్కేము తల్లి హారతులందుకోవమ్మ ॥చ॥

## 381

భద్రాది కొండపై భద్రముగా నెలకొన్న భద్రాద్రి శ్రీరామా
రామా భద్రత నీకు తెలియదా శ్రీరామా ॥ప॥
మా కష్టాలు తీర్చేది నీ భద్రతా కాదా శ్రీరామ మాపై కృప
లేకున్న మాగతి ఏమి శ్రీరామ ॥చ॥
నిన్ను వేడేమయ్యా నీ చరణాలు పట్టేము నిన్ను వీడమయ్యా
శ్రీరామచంద్ర ॥చ॥
మా విన్నపాలు విని మమ్ము భద్రముగా కాపాడు సరోజాక్ష
నీకు మ్రొక్కేమయ్య మనసార ॥చ॥

## 382

దిగులెందుకయ్యా ప్రభు మామీద దిగులెందుకయ్యా ॥ప॥
మా పిలుపు వినవా స్వామి మా పిలుపు వినవా ॥ప॥
నిన్ను పిలిచి పిలిచి స్వామి నా నోరెండుతున్నది కదా ॥చ॥
జాలి చూపుము స్వామి జానకీ పతి ॥చ॥
రామ రామ రామ రామ అని ఎన్నిసార్లు పిలిచేను దారిచూపుము
సరోజాక్ష శ్రీరామ ॥చ॥

## 383

పెద్రుగ విగించకు ఎవరితో మొరపెట్టేది నీవే చెప్పయ్యా శ్రీరామ
నీవే చెప్పయ్యా ॥పు॥
నీవు కాక దిక్కేలేదు నీవు కాక శరణే లేదు ॥పు॥
సడలుము శ్రీరామా మాపై కరుణామృతము శ్రీరామ ॥పు॥
మా మొరలు వినుమా మనోహర మము మన్నించుమా సరోజాక్షా ॥పు॥

## 384

హారతులందుకో సీతమ్మతల్లి మంగళహారతి లక్ష్మీ జానకీదేవి ॥హా॥
జనకరాజు నిన్ను రామునకిచ్చె శ్రీరామునికి తగిన పత్నివి తల్లి ॥హా॥
దశరథరాజుకు తగిన కోడలివి నీవు కౌసల్యాదేవికి
ముద్దుల కోడలివి ॥హా॥
సరోజాక్షి తల్లి మా కల్పవల్లి చల్లగా చూడమ్మ మా భాగ్యరాశి ॥హా॥

## 385

దివ్యతేజా దివ్యప్రభూ దివ్యరూప దారి చూపుము మాకు దశరథ
తనయ॥ రామ రామ రామ రామ రామ రామ రామ రామ ॥రా॥
కారుణ్యలోల కృపానిధి కృపాతేజా కాపాడుమయ్యా
మమ్ము కౌసల్యా తనయా ॥రా॥
భక్తపాల భాగ్యరాశి బ్రహ్మతేజా పాలించవయ్యా
మమ్ము పురాణపురుషా ॥రా॥
సత్యపాల సరోజాక్షా సర్వతేజా సంరక్షించు మమ్ము సర్వేశ్వర ॥రా॥

## 386

నిన్నేమి కోరలేదయ్యా శ్రీరామచంద్ర నీ స్మరణే చాలదా రామ ॥ని॥
పిలిచేము తలచేము మనమున నిలువమని రామ
రామ రామ రామ శ్రీరామచంద్ర ॥పి॥ని॥
దయార్ద్ర హృదయుడవని ధర్మపాలుడవని మనమున నిలుపుమని
శ్రీరామచంద్ర ॥ద॥ని॥
రోమ రోమ మంత రామ రామ అనిపలుక ఆనందిమించేము
ఆపద్బాంధవ మేము ॥రో॥ని॥
సరోజ పుష్పాలతోటి పూజలు చేసేమయ్య సర్వవేళల నిన్నే
తలచేము రామచంద్ర ॥స॥ని॥

## 387

రామ రామ శ్రీరామ రామ ॥రా॥
నీ స్మరణే చాలు స్వర్గానంద మొందుటకు ॥రా॥
నీ భజనే చాలు భక్తితో పరవశించుటకు ॥రా॥
నీ కీర్తనే చాలు కైవల్య సాధనకు ॥రా॥
నీ నామమే చాలు నన్ను నేను మరచిపోవుటకు ॥రా॥
నీ పూజేచాలు పూర్తి తన్మయత్వ మొందుటకు ॥రా॥
నీ పదములే చాలు పరమ పదము గెలుచుటకు ॥రా॥
నీవే చాలు సరోజాక్ష సదా కొలుచుటకు ॥రా॥

# 388

రామ చంద్రులు నా ఇంటిలో దాగారమ్మ కంటికి రెప్పగా
కాచునోయమ్మ ॥రా
రామచంద్రులు నా నాలుకతో నిలిచారమ్మ నాలుకలో నామాన్ని
గట్టిగా దిద్దారమ్మ ॥రా॥
రామచంద్రులు నా మనసును పట్టారమ్మ నిలకడలేని
మనసును ధృఢముగా చేశారమ్మ ॥రా॥
దిగులు నాకెందుకు దివ్య తేజోమయుడు దీనరక్షకుడమ్మ
సరోజాక్ష సుందరుడు ॥రా॥

# 389

రామ రామ జయరామ రామ రామ జగదభిరామ ॥రా॥
వేగముగా రావయ్య విశ్వామిత్ర ప్రియ కోదండమును పట్టి
తాటకిని చంప ॥వే॥రా॥
వేగముగా రావయ్య విశ్వామిత్ర ప్రియ అహల్య కాచున్నది
నిను భక్తితో పూజింప ॥వే॥రా॥
వేగముగా రావయ్య విశ్వామిత్ర ప్రియ సీతమ్మ నీ
చేపట్ట గౌరిపూజలో ఉంది ॥వే॥
వేగముగా రావయ్య విశ్వామిత్ర ప్రియ కోడలితో
చూడ కొమరుని కొరకు కౌసల్య ॥వే॥రా॥
వేగముగా రావయ్య విశ్వామిత్ర ప్రియ సరోజపుష్పాల
పూజింప భక్తులు పరుగిడేరు ॥వే॥రా॥

## 390

వ్యాపకము వ్యామోహము వికారము ఇవి తీరేదెట్లు రామా
ఇవి ఎవరు తీర్చేరు రామా ॥వ్యా॥
తపనతో తాళలేకున్నాము కాపాడుమయ్య కరుణానిధీ ॥వ్యా॥
దారి చూపుము దయానిధి దశరథరామ ధర్మప్రభూ ॥వ్యా॥
నీవే కదా సర్వప్రభుడవు నీవేకదా సర్వాత్ముడవు ॥వ్యా॥

## 391

శ్రీరామ నామము అమృతనామము ఆనందమొసంగు నామము ॥శ్రీ॥
శ్రీరాముడు ద్భవించ ఆనందముతో ప్రజలు పలికిన నామము ॥శ్రీ॥
తాటకను వధింప విశ్వామిత్రుడు ఆనందముతో పలికిన నామము ॥శ్రీ॥
రాతినాతిగా మారిన అహల్య ఆనందంతో పలికిన నామము ॥శ్రీ॥
గుహరాజు భక్తితో పూజించి పలికిన ఆనంద నామము ॥శ్రీ॥
భక్తులంతా పరవశించి ఆనందముతో పలికిన
సరోజాక్షుని నామము ॥శ్రీ॥

## 392

వెడలెను కోదండపాణి దుష్టశిక్షణ చేయ ॥వె॥
పురజనులెల్ల ఆనందముతో పొగడ ॥వె॥
విశ్వామిత్రుడు తోడుకొనిపోవ ॥వె॥
సోదర సౌమిత్రితో కూడి ॥వె॥
తాటకను చంపి ఋషుల కాపాడ ॥వె॥
సరోజపుష్పాల పూజలు చేకొని ॥వె॥

## 393

జో కొట్టెము జోలల్లు పాడేము జగదేకవీర జగదోద్ధారా
లాలి లాలి ॥జో॥
భక్తుల ఏలాలి చల్లగా నిద్రపో చక్కని రాజ చంద్రవదన
లాలి లాలి ॥జో॥
నిన్ను వేడేము ఏలుకోమని నీరజాక్ష కాపాడుమయ్యా
కరుణతో మమ్ము లాలి లాలి ॥జో॥
భక్తులు కాచున్నారు సరోజ పుష్పాల నిను పూజించ తీయని
కలలు కనవయ్యా శ్రీరామ లాలి లాలి ॥జో॥

## 394

దశరథ తనయా ధర్మపాల శ్రీరామ నమస్కారము
నమస్కారము నమస్కారము ॥ధ॥
కౌసల్య తనయ ముద్దుల పట్టి శ్రీరామ నమస్కారము
నమస్కారము నమస్కారము ॥కౌ॥
జానకీపతి జగదోద్ధార శ్రీరామ నమస్కారం నమస్కారము
నమస్కారము ॥జా॥
గుహరాజ పూజిత గుణఖనిరాయ శ్రీరామ నమస్కారం
నమస్కారం నమస్కారం ॥గు॥
శబరి పూజిత శాంతి ప్రదాత శ్రీరామ నమస్కారం
నమస్కారం నమస్కారం ॥శ॥
హనుమంత పూజిత ఆనందరాయ శ్రీరామ నమస్కారం
నమస్కారం నమస్కారం ॥హ॥
సరోజాక్షా రామ సర్వమంగళ శ్రీరామ నమస్కారం
నమస్కారం నమస్కారం ॥స॥

## 395

శ్రీరాముడు మా రాముడు మా తల్లి సీతమ్మను చేకొన్న
శృంగార రాముడు ॥శ్రీ॥

శ్రీరాముడు మా రాముడు దుష్టుల శిక్షించి శిష్టుల రక్షించిన
కోదండరాముడు ॥శ్రీ॥

శ్రీరాముడు మా రాముడు దశరథ కౌసల్యల ముద్దులపట్టి
అయోధ్యరాముడు ॥శ్రీ॥

శ్రీరాముడు మా రాముడు దశకంఠుని దునుమాడి ధర్మస్థాపన
చేసిన పట్టాభిరాముడు ॥శ్రీ॥

శ్రీరాముడు మా రాముడు భక్తుల పాలించి పరమ పద
మొసగిన పురాణ పురుషుడు ॥శ్రీ॥

శ్రీరాముడు మా రాముడు సత్యపాలన చేసిన మంగళుడు
సరోజాక్షుడు ॥శ్రీ॥

## 396

సర్వం సత్యపాలన సర్వం అని నిరూపించాడు శ్రీరాముడు
శ్రీరాముని కొలవండి ॥స॥

ధర్మం ధర్మపాలన ధర్మం అని నిరూపించారు శ్రీరాముడు
శ్రీరాముని కొలవండి ॥ధ॥

న్యాయం న్యాయపాలన న్యాయం అని నిరూపించాడు శ్రీరాముడు
శ్రీరాముని కొలవండి ॥న్యా॥

సత్య ధర్మ న్యాయపాలన స్థాపించిన శ్రీరాముని కొలవండి
సరోజ కుసుమాలతో ॥స॥

## 397

ఏమని కొలిచేది మా రాముని ఏమని కొలిచేది ॥ఏ॥
దీనబంధు రాముని దివ్యతేజోనిధి రాముని ॥ఏ॥
పాదముల పూజ చేదమంటే గుహుండు పట్టి విడువడాయె ॥ఏ॥
హృదయములో దాగియుండే హనుమంతుడు గానైనాడె ॥ఏ॥
దిక్కు తోచదాయె రామా దారిచూపు దయామయా ॥ఏ॥
సరోజ పుష్పాల పూజచేసి ప్రహ్లాదా నిను తలచేను ॥ఏ॥

## 398

నిర్మలాకారా నీరజాక్షా నిర్వికారా నిత్యానందా మా శ్రీరామా
॥రామ రామ శ్రీరామ రామ రామ శ్రీరామ॥
పురాణ పురుషా పద్మదళాక్షా పరమ పావన పరమానందా
మా శ్రీరామా ॥రా॥
కరుణాకరా కమల పత్రాక్షా కైవల్యనాధా మము కన్నతండ్రి
మా శ్రీరామ ॥రా॥
సర్వేశ్వరా సరోజాక్షా సత్యపాలుడా సర్వమంగళకరా
రామా శ్రీరామా ॥రా॥

## 399

శ్రీరామా శ్రీరామా మము కావుమయ్య శ్రీరామా ॥శ్రీ॥
అంజనీ సుతునకు ఆనందమిచ్చి హృదయంలో దాగిన
శ్రీరామా మము కావుమయ్యా శ్రీరామా ॥శ్రీ॥
విభీషణునకు నీ నామ స్మరణ మనమున నిల్పిన శ్రీరామా
మము కావుమయ్యా శ్రీరామా ॥శ్రీ॥

శబరి తల్లికి శరణొసగి శాంతి నొందిన శ్రీరామా మము
కావుమయ్యా శ్రీరామా ॥శ్రీ॥
సర్వపాలక శ్రీరామా సరోజాక్షా శ్రీరామా సర్వమంగళ
శ్రీరామా మము కావుమయ్యా ॥శ్రీ॥

# 400

కొలువై యున్నాడు శ్రీరామచంద్రుడు కొలువను రారండి ॥కొ॥
సీతా లక్ష్మణ భరత శత్రుఘ్న హనుమంతులతో
కొలువై యున్నాడు ॥కొ॥
సుగంధ సుమములు సుందరముగ అమర్చి తీయనిపండ్లు
తట్టతో పెట్టి శ్రీరాముని కొలవను రారండి ॥కొ॥
సంతోషముగా సరోజాక్షునికి సాష్టాంగాలు చేసి సర్వము
అర్పించి శ్రీరాముని కొలవను రారండి ॥కొ॥

# 401

శ్రీరామా శ్రీరామా శ్రీరామా శ్రీరామా అయోధ్యరామ
ఆదరించుమయ్య ॥శ్రీ॥
కౌసల్యరామ కనికరించుమయ్య ॥శ్రీ॥
దశరథరామ దయతో చూడుమయ్య ॥శ్రీ॥
జానకిరామ జాగు చేయకుమయ్య ॥శ్రీ॥
కోదండరామ కరుణతో చూడుమయ్యా ॥శ్రీ॥
పట్టాభిరామ పాలించుమయ్య ॥శ్రీ॥
సరోజాక్షరామ సంరక్షించుమయ్య ॥శ్రీ॥

## 402

రారండి అమ్మలారా రారండి పెట్టాపట్టా వేసుకొని
పూజలు చేయను రారండి ॥రా॥
శ్రీకాంత పూలతోటి శ్రీరామచంద్రునకు సిరిమల్లె పూలతోటి
సీతమ్మ తల్లికి పూజలు చేయను రారండి ॥రా॥
పొగడ పూలతోటి పవనకుమారునకు సీతా రామాంజనేయులకు
సరోజ పుష్పాలతో పూజలు చేయను రారండి ॥రా॥

## 403

రామ రామ రామ శ్రీరామ అని అనరాదా శ్రీరాముని
కనుగొన దారి చూపు మనరాదా ॥రా॥
రామ రామ నిను కనుగొన శక్తి చాలదనరాదా శ్రీరాముని
ఆదరించు మనరాదా ॥రా॥
రామ రామ నిన్నే నమ్మినా మనరాదా శ్రీరాముని భక్తిమార్గము
చూపు మనరాదా ॥రా॥
రామ రామ నీవు సర్వమంగళ కరుడ వనరాదా శ్రీరామా
నిన్ను సరోజపుష్పాల పూజించెద మనరాదా ॥రా॥

## 404

రామ రామ శ్రీరామ నిన్నే కొలిచేము శ్రీరామా ॥రా॥
పాదుకల స్వీకరించి ధర్మపాలన చేయ భరతుడు నిన్ను
కొలిచిన లాగా ॥రా॥
పంచవటిలో పర్ణశాల నిర్మించి నీ తోడుగా నిలిచి లక్ష్మణుడు
నిన్ను కొలిచిన లాగా ॥రా॥

లంకలోని సీతను కనుగొని ఆనందపరచి మారుతి
నిన్ను కొలిచిన లాగా ॥రా॥
సరోజపుష్పాల పూజించి సేవలచేసి ముక్తి పొందిన భక్తులు
నిన్ను కొలిచిన లాగా ॥రా॥

# 405

శ్రీరామ నామము రమ్యమైన నామము శ్రీరామ నామము
రమ్యమైన నామము ॥శ్రీ॥
అందరు ఆనందముతో భజించే అమృత నామము ॥శ్రీ॥
భక్తులంతా భజించి పరమ పదమొందిన నామము ॥శ్రీ॥
త్యాగరాజు తులసీదాసు భక్తరామదాసు భజించిన నామము ॥శ్రీ॥
సర్వజనులు సదా భజించెడి నామము సరోజాక్షుని నామము ॥శ్రీ॥

# 406


శ్రీరామా శ్రీరామా శ్రీరామా జయ శ్రీరామా ॥శ్రీ॥
నీవు కాక మాకెవరయ్యా శ్రీరామా నిన్నుకాక ఎవరినయ్యా
తలచేది శ్రీరామా ॥శ్రీ॥
కావుకావు మనగానే కాచేవాడవు నీవేగా ॥నీ॥శ్రీ॥
చల్లగా చూచే చక్కని వాడవు నీవేగా ॥నీ॥శ్రీ॥
దయతో పాలించు ధర్మప్రభువు నీవేగా ॥నీ॥శ్రీ॥
నీవే మాకు సంరక్షకుడవు నీవే మా సరోజాక్షుడవు
నిన్నే మేము తలచేము ॥నీ॥శ్రీ॥

## 407

నీవే కాదా రక్షకుడవు నిన్నే కాదా కొలిచేది నిన్నే కాదా తలిచేది
నిన్నేకాదా పూజించేది ॥నీ॥
నీవేకాదా రక్షకుడవు నిన్నేకాదా నమ్మాము నిన్నేకాదా
స్మరించేము శ్రీరామా నిన్నేకాదా భజించేము ॥నీ॥
నీవేకాదా రక్షకుడవు నీ పాదములే కాదా పట్టాము ఆ పాదాలకే
సదా పూజించేము సరోజపుష్పాలతో కాదా ॥నీ॥

## 408

రామ రామ నమస్కారము
సీతా సీతా నమస్కారము
ఆంజనేయ నమస్కారము
లక్ష్మణస్వామి నమస్కారము
మీ పాదాలకు నమస్కారము
భక్తితోటి నమస్కారము
మంగళ కరులకు నమస్కారము
సరోజపుష్పాలతో నమస్కారము



రామ రామ నమస్కారం

# 409

రావయ్య రామయ్య నీ భక్తుల బ్రోవను రావయ్య ॥రా॥
నీ భక్తుల బ్రోచుటే నీ సంతోషము ॥రా॥
నిను కొలిచే భక్తులే కదా నీవారు ॥రా॥
నిను వీడరు నీ భక్తులు నిన్నే నమ్మారు ॥రా॥
సరోజపుష్పాల నీ పాదాలు పూజించేరు ॥రా॥

# 410

దాసులము నీ దాసులము నీవే దిక్కని నమ్మిన దాసులము ॥దా॥
భక్తులము నీ భక్తులము నీ పాదాలు పట్టిన భక్తులము ॥దా॥
శరణార్థులము నీ శరణార్థులము ఎల్లవేళల నీ శరణార్థులము ॥శ॥
పూజించెదము నిన్ను పూజించెదము సరోజపుష్పాలతో
పూజించెదము ॥పూ॥

# 411

రామా ఓ శ్రీరామ నిన్నెందు వెదికేమయ్యా ॥రా॥
ఎక్కడైనను నీవే ఉన్నావంట మాకెందుకు కానరావు
కరుణాకర రామా ॥రా॥
చల్లని చూపుల చక్కని స్వామి నిన్ను అడిగేమయ్యా
మమ్మాదుకోమని రామా ॥రా॥
ఎక్కడ నీవున్నావో నీవే చెప్పాలయ్యా ఏమి తెలియని మాకు
దారి చూపించు రామ ॥రా॥
సరోజాక్షుడవే నీవు సర్వేశ్వరుడవే నీవు కాక
మాకింకెవరు స్వామీ ॥రా॥

# 412

రామ రామ రఘురామ రామ రామ కరుణానిధి ॥రా॥
పదములు పట్టి వీడక పూజించ రక్షణ ఇచ్చునే రాముడు
రాఘవుడు రఘుపతి ॥పి॥
కరములు జోడించి కనికరించ మనరక్షణ ఇచ్చునే రాముడు
శ్రీరాముడు రఘుకుల తిలకుడు ॥రా॥
భక్తితో కొలిచి పాడి స్మరించ రక్షణ ఇచ్చునే రాముడు
రాఘవుడు రఘు వంశోద్ధారకుడు ॥రా॥
సరోజ కుసుమాలొసగి సాష్టాంగము వేయ రక్షణ ఇచ్చునే రాముడు
రాఘవుడు రవికులచంద్రుడు ॥రా॥

# 413

రాముని వారము ఎల్లపుడు సీతారాముల తలచే వారము
॥రామ రామ శ్రీరామ రామ రామ సీతారామ ॥రా॥
రాముని వారము సీతారాముల పాదాలు వీడని వారము ॥రా॥
రాముని వారము సీతారాముల భక్తితో భజనలు చేసేవారం ॥రా॥
రాముని వారము సీతారాముల దీవెన పొందను కీర్తించే వారము ॥రా॥
రాముని వారము సీతారాముల సరోజపుష్పాల పూజించే వారం ॥రా॥

# 414

రామా నీవు ఉద్భవించ రఘుకులమంతా ఆనందపడిరి కదా
ధర్మస్థాపన కల్గునని ఆనందపడిరి కదా ॥రామ రామ శ్రీరామ
నీవే మా ధర్మప్రభుడవు శ్రీరామ ॥రా॥
రామా నీవు తాటకను చంప మునులంతా ఆనందపడిరి కదా
ధర్మస్థాపన కల్గునని ఆనందపడిరి కదా ॥రా॥

రామా నీవు వనవాసము చేసి అయోధ్య [illegible]
సత్యపాలన కల్గునని అని[illegible] కదా ॥రా
రామా సరోజాక్ష సత్య ధర్మ పాలకా [illegible] పాదము
ధర్మప్రభూ మా సాష్టాంగాలందుకో ॥రా

# 415

రామ రామ జయ రామ రామ శ్రీరామా ॥రా॥
పాలించమని అడిగేము నీ పాదాలుపట్టి మా తప్పులు
క్షమించమని అడిగేము ॥రా॥
కరుణించమని అడిగేము కరములు జోడించి మా తప్పులు
క్షమించమని అడిగేము ॥రా॥
దయచూపుమని అడిగేము దండాలు పెట్టి మా తప్పులు
క్షమించమని అడిగేము ॥రా॥
సంరక్షించుమని అడిగేము సరోజ పుష్పాల పూజించి తప్పులు
క్షమించమని అడిగేము ॥రా॥

# 416

జానకిదేవి చల్లగ చూడమ్మా జగమెల్ల ఏలేటి జగదేకరాణి ॥జా॥
మైధిలీదేవి మమ్మేలు తల్లి మా కొసగవా వరాలు మహారాణి ॥మై॥
వందనము చేసేము పాలించరావమ్మ భక్తితో వేడేము
మా భూపుత్రి ॥వం॥
సీతమ్మ తల్లి సిరిమల్లె పూవా సాష్టాంగ మందుకో సరోజ
దళాలతో ॥సీ॥

# 417

శ్రీరామ చంద్రుడు సీతామనోహరుడు మా వెంతనుండ కొరత
లేదుకదా మాకు కొరతలేదు కదా ॥శ్రీ॥
నమ్మినవారిని వెంట చేర్చుకొనే శ్రీరాముడు వెంటనుండ
కొరతే లేదుకదా మాకు కొరతలేదుకదా ॥శ్రీ॥
భక్తులందరిని వెంట చేర్చుకొనే శ్రీరాముడు వెంతనుండ
కొరతలేదుకదా మాకు కొరతే లేదుకదా ॥శ్రీ॥
సరోజాక్షుడు శ్రీరాముడు సర్వజనులను సదా పాలించ
వెంతనుండ కొరతలేదు కదా మాకు కొరతలేదు కదా ॥శ్రీ॥

# 418

శ్రీరామ చంద్ర సూర్యవంశోద్ధార రఘుకుల తిలక ధర్మప్రభూ ॥శ్రీ॥
దశరధ తనయా కౌసల్య కుమారా సీతాపతి నీకు నమస్కారం ॥శ్రీ॥
సత్య ధర్మ న్యాయ నీతికల గుణఖని రామ నీకు నమస్కారము ॥శ్రీ॥
గుహరాజ సేవిత శబరి పూజిత కపి కొలచిన నీకు
నమస్కారము ॥శ్రీ॥
భక్తపూజిత సరోజ పూజిత సర్వమంగళ నీకు నమస్కారము ॥శ్రీ॥

# 419

కుడుములు రుచి చూచి మమ్ము కరుణించవయ్యా కోటి దేవులలో
మొదటి గణనాయక ॥కు॥
బిల్వపూజలందుకొని మాకు వరములీయవయ్యా వీచేమయ్యా
నీకు వింజామరలు ॥కు॥
సర్వపాలకా ఈశ్వరపుత్రా సరోజ పుష్పాల పూజించేము
ఏలుకోవయ్యా ఏకదంతా ॥కు॥

## 420

దండాలు పెట్టేము దశరథ తనయునికి ॥దం॥
వందనాలు పెట్టేము విభీషణ రక్షకునికి ॥వం॥
కరముల జోడించేము కౌసల్య తనయునికి ॥క॥
శరణని వేడేము శబరి పూజితునికి ॥శ॥
శిరస్సు వంచేము సీతాపతికి ॥శి॥
పాదాలు పట్టేము హనుమంత సేవితునికి ॥పా॥
సాష్టాంగము చేసేము సరోజ పూజితునకు ॥సా॥

## 421

రాముడు మా రాముడు మమ్ము ప్రేమతో పాలించు దేవుడు ॥రా॥
రాముడు మా రాముడు మమ్ము ఎల్లప్పుడు ఏలేటి దేవుడు ॥రా॥
రాముడు మా రాముడు కరుణతో కాచేటి దేవుడు ॥రా॥
రాముడు మా రాముడు సర్వావస్థల సంరక్షించు దేవుడు ॥రా॥
భక్తులారా పూజించండి సరోజపుష్పాల సదా పూజించండి ॥రా॥

## 422

పూజలు చేయండి పుణ్యపురుషునికి భక్తితోటి పూలుతెచ్చి
పూజలు చేయండి ॥పూ॥
మల్లెజాజి సంపంగి పూలు గులాబి చామంతి కనకాంబరాలతో ॥పూ॥
మాలలు కట్టండి సుగంధ పూలతో రంగు రంగుల అందమైన
మాలలు కట్టండి ॥పూ॥
సరోజ పుష్పాల పూజలుచేసి అందమైన మాలలువేసి
శ్రీరామచంద్రుని భక్తిని కోరండి ॥పూ॥

# 423

శ్రీరామ శ్రీరామ మా పూజలందుకో శ్రీరామ రంగు రంగుల
సుగంధ పూలతో సంతోషముగా పూజించేము పూజలందుకో
శ్రీరామా ॥శ్రీ॥
చందన ధూప దీపాలొసగి సంతోషముగా పూజించేము
పూజలందుకో శ్రీరామా ॥శ్రీ॥
రుచిగల పండ్లు తాంబూలాలొసగి సంతోషముగా
పూజించేము పూజలందుకో శ్రీరామా ॥శ్రీ॥
గణ గణ గణ గణ గంటలు వాయించి ముదముతో మంగళ
హారతులివ్వ సరోజాక్షుడు మమ్ము సంరక్షించు ॥శ్రీ॥

# 424

రాముని నమ్మిన భక్తిమార్గము శాంతిమార్గము దొరికెనని
తెలియండి భక్తులారా తెలియండి ॥రా॥
శబరికి దొరికెను భక్తిమార్గము శాంతిమార్గము తెలియండి
భక్తులారా తెలియండి ॥రా॥
మారుతికి లభించే భక్తిమార్గము శాంతిమార్గము తెలియండి
భక్తులారా తెలియండి ॥రా॥
విభీషణునకు ప్రాప్తించె భక్తిమార్గము శాంతిమార్గము
తెలియండి భక్తులారా తెలియండి ॥రా॥
సర్వవేళల సరోజాక్షుని నమ్మిన సఫలమౌ మనోరథమని
తెలియండి భక్తులారా తెలియండి ॥రా॥

## 425

తన్మయత్వము పొందవే మనసా శ్రీరాముని తలచి తలచి
తపనను తీర్చుకో మనసా ॥త॥
శాంతిని పొందవే మనసా శ్రీరామ రామ అని అని అని
పొందవే మనసా ॥శాం॥
తృప్తిని పొందవే మనసా శ్రీరామ జయశ్రీరామ అని
జన్మతరించుకో మనసా ॥తృ॥
సాధన చేయవే మనసా సరోజాక్షా శ్రీరామా అని అని
సంతృప్తిని పెంచవే మనసా ॥సా॥

## 426

రామ శ్రీరామా నిను కొలిచేము మము కావుము శ్రీరామా ॥రా॥
నిను కొలిచేమయ్యా రామా కోటివిధాల నిను తలచి శ్రీరామా ॥రా॥
కౌసల్య రామ కోదండరామ జానకిరామ జగదభిరామా
భక్తపాల పట్టాభిరామా అని అని ॥రా॥
సరోజాక్షా సర్వపాల నిను మరువము మము పాలించు
మనోనాధా ॥రా॥

## 427

శ్రీరాముని పాదాలే మనుజ మన పెన్నిధి తెలియుము మనుజా ॥రా॥
అహల్య పట్టి పూజించిన ॥శ్రీరాముని॥
సీతమ్మ మదిలో నిలిచిన ॥శ్రీ॥
గుహరాజు కడిగిన ॥శ్రీ॥
భరతుడు శిరమున ధరించిన ॥శ్రీ॥
హనుమంతుడు విడువని ॥శ్రీ॥
విభీషణుడు శరణన్న ॥శ్రీ॥
సరోజ పుష్పాల పూజించు ॥శ్రీ॥

# 428

దైవము నాదైవము శ్రీరామచంద్రుడే నా దైవము ॥దై॥
తీయని ఫలముల నొసగి తీయగా శ్రీరాముని మెప్పించిన
శబరి ఎంచిన ॥దై॥
సీతను చూచితినని తెల్పి శ్రీరాముని ఆనందపరచిన
ఆంజనేయుడు ఎంచిన ॥దై॥
సేతువుపై ఇసుకరాల్చి శ్రీరాముని మన్నన పొందిన చిన్న
ఉడుత ఎంచిన ॥దై॥
సేవలు చేసి సాష్టాంగాలు చేసి సరోజాక్షుని పూజించిన
భక్తులు ఎంచిన ॥దై॥

# 429

ప్రేమతో పిలిచిన పలుకడా నారాముడు రామ రామ
సీతారామా అని ॥ప్రే॥
భక్తితో భజించిన పలుకడా నా రాముడు జై జై రామా
జానకిరామా అని ॥ప్రే॥
సర్వము నీవని స్మరించ పలుకడా నారాముడు రామ రామ
రామ రామ రామ రామని ॥ప్రే॥
సరోజాక్షుని స్మరించి భజించి పిలిచిన సదా పలికి శాంతి
నొసగును నమ్మండి ॥ప్రే॥

# 430

రామ రామ నీ నామము స్మరించ స్మరించ స్వర్గానందమే కాదా
రామ రామ శ్రీరామా అనిన చింతలు తీరును కాదా ॥రా॥

రామ రామ జగదభి రాముడవు నీవే కావా నన్ను తలచను
తలవను తరింపచేతువు కాదా ॥రా॥
స్వర్గానందమే రామ నామము కాదా సరోజాక్షుడే మనసెంతయు
తీర్చి తరింప చేయును కాదా ॥రా॥

## 431

ఎంతెంత వెదికేము శ్రీరామా నిన్నెంతని వెదికేమురా ॥ఎం॥
ఎంతవేడినాను ఎంత పిలిచినాను పలుకవైతివేమి శ్రీరామా ॥ఎం॥
పిలచి పిలచి మాకు అలసటాయెనయ్యా ఎందు దాగినావో
తెలుపవేమి రామా ॥ఎం॥
రామ రామ రామా శ్రీరామా అని పిలిచిన నీకు
వినదాయెనయ్యా ॥ఎం॥
సర్వ మెరింగిన సరోజాక్షుడవు కాదా నిన్ను నమ్మిన మా
పిలుపు వినరావా ॥ఎం॥

## 432

రాముడు వచ్చాడు సీతాదేవిని చేకొని అయోధ్యకు రాముడు
వచ్చాడు ॥రా॥
స్వాగతమివ్వండి సీతారాములకు స్వాగతమివ్వండి ॥రా॥
ఆకాశమంతా పందిరి వేయండి రంగురంగుల ముత్యాల
ముగ్గులు పెట్టండి ॥ఆ॥రా॥
పూజలు చేయండి సరోజపుష్పాల సంతోషముగా పూజలు
చేయండి ॥పూ॥రా॥
హారతి పట్టండి జానకి రామునకు మంగళహారతి పట్టండి ॥హా॥రా॥

## 433

సీతమ్మతల్లి అందాల బొమ్మ మా రాములు కోరిన కోమలాంగి ॥సీ॥
జానకి దేవి జగదేకరాణి జనకరాజుకు ప్రియమైన పుత్రి ॥జా॥
సూర్యవంశపు రాణి సుకుమారి కౌసల్యాదేవికి ముద్దులకోడలు ॥సూ॥
నీ పాదాల నెప్పుడు సౌమిత్రి పూజించే మేము పూజించేము
సరోజ పుష్పాల ॥సా॥

## 434

శ్రీరామా జయరామా నీ చరణాలు కావాలి శ్రీరామా నీ
చరణాలే కావాలి శ్రీరామ ॥చ॥
అహల్య పట్టి పవిత్రురాలైన ॥చరణాలు కావాలి శ్రీరామా
నీ చరణాలేకావాలి శ్రీరామా ॥అ॥చ॥
గుహరాజు పట్టి ముక్తుడైన ॥చ॥
భరతుడు పట్టి ఆనందమొందిన ॥చ॥
సీతమ్మ తల్లి సదా పూజించు ॥చ॥
హనుమంతుడు హృదయంలో దాచిన ॥చ॥
విభీషణుడు విశ్వాసముతో నమ్మిన ॥చ॥
నీ చరణాల మించిన పెన్నిధిలేదు భక్తులకు సదా పూజించేము
సరోజ పుష్పాలతో ॥చ॥

## 435

నమ్మినవారిని భద్రముగా పాలించు భద్రగిరీశ శ్రీరామచంద్ర ॥న॥
నిన్ను నమ్మినాను శ్రీరామచంద్ర భద్రగిరీశ భక్తపాల ॥న॥
బ్రహ్మాండమంతా నీదేనయ్యా నీపాలనచే వెలుగుతున్నదయ్యా ॥న॥
నిన్నే నమ్మినాము సరోజాక్షా సర్వపాలక సాష్టాంగము ॥న॥

# 436

ఎందరో నిన్ను కొలిచారు ఎందరో నీ మహిమ తెలుసుకొన్నారు
వారిలో నన్ను చేర్చుకో రామా ॥ఓ రామ శ్రీరామ నీలో చేర్చుకో॥
ఏమి తెలియని నాకు నీ మహిమను తెలుపుము రామ ॥ఏ॥
ఎంతని వేడేది ఎంతని పిలిచేది నా పిలుపు వినవా రామా ॥ఓ॥
నిన్నే నమ్మిన నాపై దయచూపుము సరోజాక్ష శ్రీరామ ॥ఓ॥

# 437

రామ నామమే ఆనందం శ్రీరామ నామమే ఆనందం ॥రా॥
గుహుడు ఏరుదాటించి తన ఆశ తీరెనని ఆనందంతో పల్కిన ॥రా॥
శబరి తియ్యని పండ్లనొసగి కోరిక తీర్చుకొని
ఆనందంతో పల్కిన ॥నా॥
హనుమంతుడు సీతను కనుగొని పొంగిన ఆనందంతో పల్కిన ॥రా॥
భక్తులంతా సరోజాక్షుని పూజించి భజించి తన్మయతతో పల్కిన ॥రా॥

# 438

నీ పాదములను భక్తితో పూజించే భాగ్యము నాకివ్వు రామయ్య
॥శ్రీరామ రావయ్య॥
నీ నామాన్ని స్మరించి కీర్తించే భాగ్యము నాకివ్వు రామయ్య
॥శ్రీరామ రావయ్య॥
నిన్ను తలచి తలచి తన్మయమయ్యే భాగ్యము నా కివ్వురామయ్య
॥శ్రీరామ రావయ్య॥
సరోజాక్ష సర్వమంగళం అని పిలిచేభాగ్యము నాకివ్వు రామయ్య
॥శ్రీరామ రామయ్య॥

## 439

వినరండమ్మ వినరండి మా రాముని కళ్యాణము వినరండి ॥వి॥

గౌరమ్మ పూజకు పూలు కోయగా రామయ్య చూచెను సీతమ్మను ॥వి॥

సీతమ్మ మదిలో శ్రీరాముడు నిల్చెను పరుగున పోయెను
గౌరమ్మ పూజకు ॥వి॥

నిండు సభలో విల్లు విరచి సీతమ్మను చేకొనె ఆనందంతో
మా రాముడు ॥వి॥

సరోజ కుసుమాల మాలను చేకొని శ్రీరాముని మెడలో
వేసెను సీతమ్మ ॥వి॥

శ్రీరామ కళ్యాణ వైభోగమే సీతారామ కళ్యాణ వైభోగమే
అనిపాడండి ॥వి॥

## 440

శ్రీరామ శ్రీరామ కౌసల్య తనయ శ్రీరామ ఉగ్గుపెట్టి రామునికి
ఊయల లూపెను ఉత్సాహముగా కౌసల్య తల్లి ॥శ్రీ॥

జో జో కన్నయ్య అని జోలపాడేను నిద్రపోరా తండ్రి
నిర్మలాకారా ॥శ్రీ॥

కమ్మని కలలువచ్చు భక్తుల పాలింప నిద్రపో నా తండ్రి
నిర్మలాకారా ॥శ్రీ॥

సూర్యోదయ మాయెను సరోజాక్షా స్వాగతము పాడెదరు
సుందరాంగనలు నీకు ॥శ్రీ॥

# 441

మమ్ము విడిచి కదిలపోకయ్యా సీతామనోహర కరుణాలవాలా
భక్త పరిపాలా ॥మ॥
నిన్నే మేము నమ్మినాము నిన్నే దైవమని కొలిచేము
భక్త పరిపాలుడవు నీవు ॥మ॥
మాపైన దయచూపు ఎందరినో బ్రోచినవాడా కరుణచూపి
కాపాడుము కరుణా కటాక్ష ॥మ॥
సదా నిన్నే పూజించేము సదా నిన్నే స్మరించేము సరోజాక్ష
సుందరాంగ సదా మమ్ము ఏలుమయ్యా ॥మ॥

# 442

ఎందరో నిన్ను ఎన్నోవిధాల కనుగొన్నారు కరుణాసాగర॥
నేనెట్లు కనుగొనేది శ్రీరామ ॥ఎం॥
త్యాగరాజు నిన్ను కీర్తించి కనుగొన్నారు ॥నే॥
రామదాసు నిన్ను భక్తితో ప్రార్థించి కనుగొన్నారు ॥నే॥
తుకారాము నిన్ను భజించి కనుగొన్నారు ॥నే॥
నాకు దారిచూపు దయాసాగరా సరోజాక్ష సర్వవేళల
నిన్ను స్మరించేను ॥నే॥

# 443

గుడిలో గంటలు రామ రామయని నా హృదయాన నిల్చెను
శ్రీరామ నామము ॥గు॥
నిర్మలమైన రామ నామము గట్టిగనిల్చెను నా మదిలో ॥గు॥
హారతి పట్టగ నా రామునికి నామది పొంగెను ఆనందంతో
నిర్వికారుడైన నా రాముడు నిశ్చలమాయెను నామదిలో ॥గు॥
సరోజాక్షునికి సాష్టాంగమువేయ స్వర్గానంద మొందెను నామది ॥గు॥

# 444

రామ రామ శ్రీరామ యని అనరండి శ్రీరాముని మదిలో
తలవండి ॥రా॥
సీతారాముని భక్తితో తలవండి ॥రా॥
కోదండ రాముని భక్తితో కొలవండి ॥రా॥
జగదభిరాముని భక్తితో జపించండి ॥రా॥
పట్టాభిరాముని భక్తితో ప్రార్థించండి ॥రా॥
సరోజాక్షుని భక్తితో సదా పూజించండి ॥రా॥

# 445

రామ రామ శ్రీరామ జయరామ జయరామ ॥రా॥
ఆ రాముడే నా రాముడు అహల్య పూజించిన రాముడే
నా రాముడు ॥రా॥
నేను పూజించే రాముడు నా మదిలోని రాముడు ఆ రాముడే
నా రాముడు శబరి చేతిఫలాలు తిన్నరాముడే నా రాముడు ॥రా॥
ఆ రాముడే నారాముడు సదా భక్తులుపూజించే సరోజాక్షుడే
నా రాముడు ॥రా॥

# 446

ఇంతకన్న నాకేమి భాగ్యము॥ శ్రీరాముని తలచి తన్మయ
మగుటకన్న ఏమి భాగ్యము ॥ఇం॥
ఇక్ష్వాకు కుల తిలకుడు శ్రీరామచంద్రుడు భక్తుల ఏలేటి భక్త
పాలుని తలచి తన్మయమగుటకన్న ఏమి భాగ్యము ॥ఇం॥
రామ రామ శ్రీరామ శ్రీరామ నన్ను నీలో చేర్చుకో అనుట
కన్న నాకేమి భాగ్యము ॥శ్రీ॥ఇం॥
సరోజాక్షుని నమ్మి సదా పూజించుటకన్న ఏమి భాగ్యము ॥శ్రీ॥ఇం॥

## 447

ఈ రామ నామమేకదా రఘుకుల తిలకుని నామము మారుతి
మదిలో నిల్చిన నామము ॥ఈ॥
ఈ రామ నామమేకదా సూర్యవంశజుని నామము శబరి
భక్తితో తలచిన నామము ॥ఈ॥
ఈ రామ నామమేకదా రణధీరుని నామము విభీషణుడు
విడువక జపించిన నామము ॥ఈ॥
ఈ రామ నామమేకదా భక్తులంతా ఎన్నిననామము సదా
తలచే సరోజాక్షుని నామము ॥ఈ॥

## 448

ఉత్సవము చేద్దామా శ్రీరామునికి పట్టాభిషేకోత్సవం చేదామా ॥ఉ॥
ఉత్సవమునకు ఊరంతా ఉత్సాహంగా ఊగుతుండగా ॥ఉ॥
పట్టాభిరామునికి సుగంధ పూలపల్లకి కట్టుదామా ॥ఉ॥
అందరు మెచ్చ పూల పల్లకి కట్టుదామా ॥ఉ॥
బంగారు సింహాసనము అమర్చుదామా సీతారాములకు
బంగరు సింహాసనము అమర్చుదమా ॥ఉ॥
శృంగారముగా కూర్చున్న సీతారాములకు పూజలు వేయుదమా
సరోజపుష్పాల పూజలు వేయుదమా ॥ఉ॥

## 449

కనికరముంచుము మాపైన కరుణాకర శ్రీరామ కావవేమయ్యా
కమలదళాక్షా కౌసల్యా తనయ శ్రీరామ ॥క॥
దయచూపుము మాపైన దయామయ శ్రీరామ దయలేదాయె
దివ్యమూర్తి దశరధ తనయా శ్రీరామ ॥ద॥

ప్రేమ చూపయ్య మాపైన ప్రేమపూరిత శ్రీరామ
ప్రేమించవేమయ్య పుణ్యమూర్తి పట్టాభిరామ శ్రీరామ ॥ప్రే॥
సాష్టాంగాలే చేసేము సర్వపాలక శ్రీరామ పుష్పాల పూజించేము
సర్వవేళల శ్రీరామ ॥స॥

# 450

ఊగేనమ్మ ఊగేను శ్రీరామచంద్రుడు బంగారు ఉయ్యాల
లూగేను ॥ఊ॥
లాలమ్మ లాలి సూర్యవంశ సోమునకు లాలి ॥లా॥
ఊచరమ్మ ఊచరే రఘుకుల నందనునకు ఊయలలూచరే ॥ఊ॥లూ॥
సరోజాక్షుడు శాంతి స్వరూపుడు కౌసల్య దశరథుల ముద్దుల
బిడ్డడు ॥ఊ॥లూ॥

# 451

ఎంతటి వాడమ్మ ఏమని చెప్పేది మా రాముడే కాదమ్మా
ఎందరికో భక్తిని ప్రసాదించిన భగవంతుడు ॥ఎం॥
అహల్య శబరి తారాదులకు భక్తిని ప్రసాదించి ముక్తి
నొసగినది ॥మా॥ఎం॥
గుహ మారుతి విభీషణాదులకు భక్తిని ప్రసాదించి
ముక్తి నొసగినది ॥మా॥ఎం॥
సర్వజనులు సరోజాక్షుని పూజచేయ భక్తిని ప్రసాదించి
ముక్తి నొసగినది ॥మా॥ఎం॥

## 452

ఏమిటయ్యా రామయ్యా నా కథను వినవా రామయ్య ॥ఏ॥
నిన్నే నమ్మి వేచివున్న నాకథను వినవయ్యా రామయ్య ॥ఏ॥
నీవే దిక్కు రామయ్య నిన్ను విడువను రామయ్య ॥ఏ॥
ఎల్లవేళల నిన్నే స్మరించి నిన్నే శరణన్న నా కథను
వినవా రామయ్య ॥ఏ॥
నా మదిలో నిన్ను నిలుపుమని భక్తితో నిన్ను కోరే నా కథను
వినవా రామయ్య ॥ఏ॥
నరోజ పుష్పాల పూజించేను సదా నిన్నే తలచేనయ్యా ॥ఏ॥

## 453

ఒక మాట ఒక బాణము ఒక దారా వ్రతుడని పేరొందిన
రాముడు నా రాముడు ॥ఒ॥
ఒకసారి మనసార భజనచేసి ప్రార్థించిన పలుకును
రాముడు మా రాముడు ॥ఒ॥
ఒక తియ్యని పండుతిని శబరమ్మకు కైవల్యమిచ్చిన రాముడు
మా రాముడు ॥ఒ॥
ఒకసారి సాష్టాంగము చేసి నరోజపుష్పాల పూజించిన పలుకును
రాముడు మా రాముడు ॥ఒ॥

## 454

రాముడూ రాముడూ ఎక్కడైనా రాముడు మైథిలినాథుడు
రాముడు నా మదిలో వున్న రాముడు ॥రా॥
కరుణాకరుడు రాముడు నా కలలోనున్న రాముడు ॥రా॥

అహల్య పూజిత రాముడు నే పాదాలు పట్టిన రాముడు ॥రా॥
దయామయుడు రాముడు నే దండాలు పెట్టిన రాముడు ॥రా॥
శబరి పూజిత రాముడు నే శరణన్నట్టి రాముడు ॥రా॥
మారుతి నేలిన రాముడు నే సాష్టాంగం చేసే రాముడు ॥రా॥

# 455

రామ రామ శ్రీరామా రామ రామ పావన రామా ॥రా॥
పవనకుమారుడు పట్టిన పాదాలు పట్టాభి రామునివి ॥రా॥
విభీషణుడు పట్టిన పాదాలు వీరాధి వీరునివి ॥రా॥
ఉడుత పూజించిన పాదాలు ఉదార స్వరూపుడివి ॥రా॥
శబరమ్మ పట్టిన పాదాలు శాంతమూర్తివి ॥రా॥
తాపసులు పట్టిన పాదాలు తత్వవిజ్ఞుడివి ॥రా॥
భరతుడు పట్టిన పాదాలు బ్రహ్మతేజుడివి ॥రా॥
అహల్య పట్టిన పాదాలు ఆనంద భరితుడివి ॥రా॥
ధర్మ తనయుని పాదాలు ధర్మపాలుడివి ॥రా॥
సరోజ పూజిత పాదాలు సత్య సంధుడివి ॥రా॥

# 456

ఆశలు లేనివాడే మనుజా ఆత్మానందమొందువాడు ॥ఆ॥
ఈ మర్మము తెలుసుకో మనుజా శ్రీరాముని తలపవే మనసా ॥ఆ॥
శ్రీరాముని తలచి తలచి తన్మయత్వ మందవే మనసా ॥ఆ॥
తన్మయతలో శాంతి వున్నది శాంతిలోనే సౌఖ్యమున్నది ॥ఆ॥
సదా సరోజాక్షుని స్మరించవే మనసా శాంతిని సాధించవే మనసా ॥ఆ॥

# 457

నిన్నేమని అడిగేది నిన్నెంతని అడిగేది నీకు తెలియనిదేదేమి ॥ని॥
భక్తితో పూజలుచేసి ప్రార్థనలుచేసి స్మరణలు చేయ కలనేగాని ॥ని॥
ఎంతో దయామయుడవని భక్తులపాలి భాగ్యరాశివని అనగలనే ॥ని॥
సరోజ పుష్పాల పూజలుచేసి సర్వపాలుడవని నమ్మగలనేగాని ॥ని॥

# 458

రామ రామ శ్రీరామా రామ రామ జయరామా ॥రా॥
రామ రామ ఋషి జనపూజిత ॥రా॥
రామ రామ దశరథ తనయ ॥రా॥
రామ రామ సూర్యవంశోద్ధార ॥రా॥
రామ రామ రఘుకుల తిలక ॥రా॥
రామ రామ ధర్మ సంస్థాపక ॥రా॥
రామ రామ సత్యపాలక ॥రా॥
రామ రామ భక్త పరిపాల ॥రా॥
రామ రామ సరోజ పూజిత ॥రా॥

# 459

దేవ గంధర్వులు పొగడిరి రాముని రావణసంహారము చూసి ॥దే॥
శ్రీరామ శ్రీరామ రామ రామ అయోధ్యరామ అని ॥దే॥
కపివరుడు కుప్పిగంతులువేసె రావణ సంహారం చూసి శ్రీరామా
శ్రీరామా రామ రామ అయోధ్యరామా అని మునులందరు
మునిగిరి ఆనందంలో రావణ సంహారం చూసి శ్రీరామ శ్రీరామ
రామ రామ రామ అయోధ్యరామా అని ॥ము॥

దండాలుపెట్టిరి జనులు రావణ సంహారంచూసి ధర్మస్థాపన
కల్గెనని శ్రీరామ శ్రీరామ రామ రామ అయోధ్యరామ అని ॥దం॥
అయోధ్య ప్రజలు సాష్టాంగంచేసిరి సత్యపాలునికి సరోజాక్షునికి
శ్రీరామ శ్రీరామ రామ రామ అయోధ్య రామా అని ॥అ॥

# 460

శృతి కలపండి అందరు కూడి సీతారాముల భజనలు చేయ
శృతి కలపండి ॥శృ॥
రామ రామ శ్రీరామా రామ రామ జానకిరామా
అని భజనలుచేయ ॥శృ॥
చిటికెలు వేసి చప్పట్లు కొట్టి శృంగారంగా జానకిరామా
అని భజనలు చేయ ॥శృ॥
రామ రామ సరోజాక్ష రామా రామ రామ సీతారామ
అని భజనలు చేయ ॥శృ॥

# 461

రామ్ రామ్ రామ్ రామ్ రామ్ లోకాభిరామ రామ్ రామ్ ॥రా॥
రామ రామ రఘురామ రామ రామ సీతారామ
రామ రామ పట్టాభిరామ ॥రా॥
రామ రామ ధర్మపాల రామ దుష్టశిక్షక రామ రామ శిష్టరక్షక॥రా॥
రామ రామ భక్తపరిపాల రామ రామ పురాణపురుష
రామ రామ పుణ్యమూర్తి ॥రా॥
రామ రామ స్వరపాల రామ రామ సత్యపాల రామ రామ
సరోజాక్షా ॥రా॥

## 462

అంతులేని ఆనందం॥ ఉపదేశిస్తే తెలుస్తుము శ్రీరామా మాకు
తేటగా తెలుపు శ్రీరామా ॥అం॥అంతు॥
ఎందరో మహాత్ములు పొందిన ఆనందం ॥అం॥అంతు॥
భక్తులంతా పరవశించి పొందిన ఆనందం ॥అం॥అంతు॥
నిన్ను నమ్మిన వారు పొందిన ఆనందం ॥అం॥అంతు॥
సరోజాక్షా సర్వపాల నిన్నే నమ్మేము ॥అం॥అంతు॥

## 463

యోగానందమే శాంతిమార్గమని తెలియండి శ్రీరాముని
తలవండి ॥యో॥
శ్రీరామ స్మరణే యోగానందమని తెలియండి శ్రీరాముని
తలవండి ॥శ్రీ॥యో॥
శ్రీరాముని తలచి తలచి తన్మయత్వమొందండి శ్రీరాముని
తలవండి ॥శ్రీ॥యో॥
సరోజాక్షుడే సర్వపాలకుడని తెలియండి శ్రీరాముని
తలవండి ॥స॥యో॥

## 464

రామ రామ శ్రీరామ భక్తపాల శ్రీరామా ॥రా॥
శ్రీరామచంద్రుడు శీతల మనస్సుకలవాడు విన్నారి ఉడుతపై
చేతి గురుతులు నిల్పిన వాడు ॥రా॥
శ్రీరామ చంద్రుడు కరుణామూర్తి పవన కుమారుని ఆదరముగా
పరవశింప చేసినవాడు ॥రా॥

శ్రీరామ చంద్రుడు శాంతి స్వభావుడు విభీషణుని శరణిచ్చి
కాపాడిన వాడు ॥రా॥
శ్రీరామచంద్రుడు దయామయుడు దుష్టశిక్షణ శిష్టరక్షణ
చేసి ధర్మసంస్థాపన చేసినవాడు ॥రా॥
శ్రీరామచంద్రుడు పితృవాక్యపాలుడు సత్యపాలన చేసి
ప్రజల కాపాడినవాడు ॥రా॥
సూర్యవంశోద్ధారకుడు సుగుణాల వాలుడు సదా పూజించండి
సరోజ పుష్పాలతో ॥రా॥

# 465

శ్రీరామా శ్రీరామా శృంగార గుణధామా ॥శ్రీ॥
నేనెవరితో చెప్పేది శ్రీరామా నా కోరిక తీర్చుమని నేనెవరిని
కోరేది ॥నే॥శ్రీ॥
నీకు మాపై దయరాకున్న ॥నే॥శ్రీ॥
నీ అర్ధాంగియైన సీతమ్మతో చెప్పేదా కాక నిన్ను
హృదయంలో దాచుకున్న హనుమంతునితో చెప్పేదా ॥నే॥శ్రీ॥
నీలో నన్ను చేర్చుకోమని ॥నే॥శ్రీ॥
సర్వపాలకుడవే సరోజాక్షా ॥నే॥శ్రీ॥

# 466

రామయ్య రామయ్య ఏమయ్య మా అయ్య మమ్మేల రావయ్య
నీకు మ్రొక్కేమయ్య ॥రా॥
మల్లెపూల మాలలు వేసేమయ్య సంపంగి పూలర్పించి
సాష్టాంగము చేసేము ॥రా॥
నిన్ను కీర్తించి కొలిచేమయ్య నిను భజించి తన్మయమయ్యేము ॥రా॥
మా మదిలో నిలువవయ్య మైధిలినాథా నిను సదా స్మరించేము
సరోజాక్షా ॥రా॥

# 467

సీతమ్మ పట్టిన పాదాలు పవిత్ర పాదాలు నా మదిలో నిలిచేటి
శ్రీరాముని దివ్యపాదాలు ॥సీ॥
పవనకుమారుడు పట్టిన పాదాలు పవిత్రపాదాలు నామదిలో
నిలిచేటి శ్రీరాముని దివ్యపాదాలు ॥ప॥
గుహరాజు కడిగిన పాదాలు పవిత్రపాదాలు నామదిలో నిలిచేటి
శ్రీరాముని దివ్యపాదాలు ॥గు॥
అహల్య పూజించిన పాదాలు పవిత్ర పాదాలు నా మదిలో
నిలిచేటి శ్రీరాముని దివ్యపాదాలు ॥అ॥
భరతుడు శిరాన నిడుకొన్న పాదాలు పవిత్రపాదాలు నా
మదిలో నిలిచేటి శ్రీరాముని దివ్యపాదాలు ॥భ॥
శబరి కళ్ళకద్దుకొన్న పాదాలు పవిత్రపాదాలు నా మదిలో
నిలిచేటి శ్రీరాముని దివ్యపాదాలు ॥శ॥
విభీషణునికి శరణొసగిన పాదాలు పవిత్ర పాదాలు నామదిలో
నిలిచేటి దివ్యపాదాలు ॥వి॥
శ్రీరాముని పాదాలు దివ్యపాదాలు నే సదా పూజించేను
సరోజ పుష్పాల ॥శ్రీ॥

# 468

రామ రామ శ్రీరామా నిన్నే నమ్మాము నిన్నే నమ్మాము
శ్రీరామా ॥రా॥
అంతులేని ఆనందం పొందినదెవరు నిన్ను నమ్మిన అహల్య
జానకి శబరమ్మలు కాదా ॥రా॥
అంతులేని ఆనందం పొందినదెవరు నిన్ను నమ్మిన విశ్వామిత్ర
లక్ష్మణ భరత శత్రుఘ్నులు కాదా

అంతులేని ఆనందం పొందినవెవరు నిన్ను నమ్మిన గుహరాజు
జటాయు హనుమంతులు కాదా ॥రా॥
భక్తులంతా నిన్ను నమ్మి పొందిన ఆనందం నా కెప్పుడు
కల్గునయ్యా సరోజాక్షా ॥రా॥

# 469

భజనలుచేయవే ఓ మనసా సీతారాముల భజనలు చేయవే
ఓ మనసా ॥భ॥
ఆనందం పొందవే ఓ మనసా ఆత్మానందం పొందవే
ఓ మనసా ॥భ॥
తలచి తలచి శ్రీరాముని తన్మయం పొందవే ఓ మనసా
ఆనందం పొందవే ఓ మనసా ॥భ॥
సరోజాక్షుని స్మరించవే ఓ మనసా స్మరణలోనే ఉంది
స్వర్గానందం మనసా ॥భ॥

# 470

ఎప్పుడిచ్చేవయ్యా శ్రీరామ హనుమంతుడి కిచ్చిన భాగ్యము
నాకు శ్రీరామా ॥ఎ॥
హనుమంతుడే కాదయ్య నిన్ను నమ్మింది శ్రీరామా నేనుకూడా
నిను నమ్మాను శ్రీరామా ॥హ॥ఎ॥
నిను విడిచేది లేదు శ్రీరామా నీ పాదాలే గట్టిగ పట్టాను
శ్రీరామా ॥ఎ॥
కరుణతో కాపాడు కరుణామయా నిన్ను పూజించేను సరోజాక్షా ॥ఎ॥

# 471

సర్వజనులు కోరేరు ఏమేమిటో నిన్ను శ్రీరామా నేకోరేను
నిన్ను నీ నామ స్మరణ ॥స॥
నీ నామ స్మరణ మించిన ఏమున్నది లేనేలేదు అందుకే కోరేను
నీ నామ స్మరణ ॥నీ॥స॥
నా కోర్కె తీర్చయ్య కోదండపాణి కోరి కోరి నిన్ను నా
మనస్సు మందగించక యుండే ॥నా॥స॥
సరోజ పుష్పాలతో నిన్ను పూజించేను స్వామి సర్వవేళల
నిన్నే స్మరణచేసేను స్వామి ॥స॥స॥

# 472

కోటి వెలుగుల దీపానివి నీవు నా మదిలోని దీపానికి
వెలుగివ్వవా శ్రీరామా ॥కో॥
నీవు తలచిన ఏమున్నది శ్రీరామా నా మది మెరయదా
నీ కాంతితో ॥నీ॥
కోటి దీపాలతో నిన్ను కొలిచేను సరోజాక్షా కరుణతో
కాంతివ్వు నా మదికి శ్రీరామా ॥కో॥

# 473

దయకలవాడవే దాశరధి దయతో చూడవా మమ్ము దయానిధి ॥ద॥
కరుణించుమా కమలా దళాక్షా కావవయ్య మమ్ము కరుణానిధి ॥క॥
పాలించుమా పాపహరణా ప్రేమించుమయ్యా మమ్ము
పురుషో త్తమా ॥పా॥
సంరక్షించు మా సరోజాక్షా సాష్టాంగాలయ్యా సర్వపాల ॥స॥

# 474

వినరయ్యా శ్రీరాముని కథను వీనుల విందుగ వినరయ్యా
మా రాముని కథను ॥వి॥
పితృవాక్య పాలనచేయ మా రాముడు వెడలె వనవాసమునకు ॥వి॥
పతి సేవే తన భాగ్యమని సీతమ్మ వెడలె మా రామునితో
వనవాసము ॥వి॥
భ్రాతృ సేవే తన పుణ్యమని లక్ష్మణుడు కుడిచేయిగా నిల్చె
రామునికి ॥వి॥
ఆంజనేయుడు ఆనందపడే సీతారామ లక్ష్మణుల పూజించే
సరోజ కుసుమా ॥వి॥

# 475

శ్రీరామా శ్రీరామా సీతాపతి శ్రీరామా ॥శ్రీ॥
నీ నామస్మరణే నిత్యానందము ॥శ్రీ॥
నీ పాద పూజే పుణ్యాలరా! ॥శ్రీ॥
నిను తలచుటే తన్మయత్వము ॥శ్రీ॥
నిను భజించుటే పారవశ్యము ॥శ్రీ॥
నిను కీర్తించుటే కొండెక్కుట ॥శ్రీ॥
నీ సరోజదళాల పూజే నా సర్వస్వము ॥శ్రీ॥

# 476

నిను తలచిన చాలదా శ్రీరామా తపనలు తీరునే శ్రీరామా ॥ని॥
నీ స్మరణలు చేసిన శ్రీరామా సంతోషమే కదా శ్రీరామా ॥నీ॥
నీ భజనలు చేసిన శ్రీరామా భక్తి కలుగునే శ్రీరామా ॥నీ॥

నిను కీర్తించిన శ్రీరామా బ్రహ్మానందమే శ్రీరామా ॥ని॥
నిను పూజలు చేసిన శ్రీరామా పరమానందము శ్రీరామా ॥పూ॥
సరోజాక్షా శ్రీరామా సాష్టాంగము చేసెద శ్రీరామ ॥స॥

## 477

ఏమి తెలియదు రామయ్య నాకేమి తెలియదు రామయ్య ॥ఏ॥
నిను కనుగొనేదెట్లా నీ వెంతటివాడవో ॥ఏ॥
కనులున్న అంధులము మనసున్న మూర్ఖులము ॥ఏ॥
దారిచూపవా ధర్మ ప్రభూ సరోజాక్ష సర్వపాల ॥రా॥

## 478

రామ రామ శ్రీరామ అని అనగా అనగా అలసట తీరును
మనసా ఓ మనసా ॥రా॥
రామ రామ శ్రీరామ అని తలపగా తలపగా తపనలు
తీరును మనసా ఓ మనసా ॥రా॥
రామ రామ శ్రీరామ అని కీర్తింవగ కీర్తింవగా సరోజాక్షునకు
కరుణ కల్గును ఓ మనసా ॥రా॥

## 479

శ్రీరామా శ్రీరామా జయరామా జయ జయ రామా ॥శ్రీ॥
సరోజాక్షా శ్రీరామా సాష్టాంగము శ్రీరామా ॥శ్రీ॥
సర్వపాల శ్రీరామా అనుగ్రహించు శ్రీరామా ॥శ్రీ॥
సీతాపతి శ్రీరామా శిష్టపరిపాలన శ్రీరామా ॥శ్రీ॥
సత్యపాల శ్రీరామా సంరక్షించు శ్రీరామా ॥శ్రీ॥

# 480

మధురాతి మధురము శ్రీరామ నామము మధురాతి మధురం
నా రామ నామము ॥మ॥
పలకండి రామ రామ శ్రీరామ రామ రామ రఘుకుల రామా
అని విడువక పలకండి ॥మ॥
పలకి పలికి పలుకులో నామము నిలపండి రామ రామయని
విడువక పలకండి ॥మ॥
సరోజాక్షుని నామములో మాధుర్యమున్నది భక్తులారా రామ
రామని విడువక పలకండి ॥మ॥

# 481

ఎందని వెదికేది శ్రీరామచంద్ర నిన్నెందని వెదికేది ॥ఎం॥
వెదికి వెదికి వేసారక మునుపే నా విన్నపము వినుము
శ్రీరామా ॥ఎం॥
ఎంతని పిలిచేది శ్రీరామచంద్ర నిన్నెట్లాగు పిలిచేది ॥ఎం॥
పిలిచి పిలిచి గొంతెండకమునుపే నా పిలుపులో నిలువుము
శ్రీరామా ॥ఎం॥
ఎంతని కొలిచేది శ్రీరామచంద్ర నిన్నెట్లాగు కొలిచేది ॥ఎం॥
నీ కొరకు వేచి వేచి నా కనులు కాయలు కాయక మునుపే
నా దృష్టిలో నిలువుము శ్రీరామా ॥ఎం॥
సర్వ వేళల సర్వావస్థల దర్శనమిచ్చే ధర్మప్రభూ నిను
పూజింపేము సరోజ పుష్పాల ॥ఎం॥

# 482

శ్రీరాముడు కరుణాకరుడు కృప కలవాడు కైవల్య
నాథుడు రాముని తలవండి శ్రీరాముని పూజించండి ॥శ్రీ॥
శ్రీరాముడు దయకలవాడు ధర్మప్రభువు దయానిధి రాముని
తలవండి శ్రీరాముని పూజించండి ॥శ్రీ॥
శ్రీరాముడు ప్రేమకలవాడు పుణ్య పురుషుడు పాపహరుడు
రాముని తలవండి శ్రీరాముని పూజించండి ॥శ్రీ॥
శ్రీరాముడు సత్యపాలుడు సరోజాక్షుడు స్వర్గానంద మిచ్చువాడు
రాముని తలవండి శ్రీరాముని పూజించండి ॥శ్రీ॥

# 483

రామ రామ శ్రీరామ రామ రామ శ్రీరామ ॥రా॥
శ్రీరాముడు స్వర్గానంద మొసగే సర్వరక్షకుడు ॥రా॥
శ్రీరాముడు న్యాయపాలుడు పావనమూర్తి ॥రా॥
శ్రీరాముడు భక్తులపాలిటి పరమ దైవము ॥రా॥
శ్రీరాముడు సత్య న్యాయ ధర్మముల ధర్మమూర్తి ॥రా॥
శ్రీరాముడు సరోజ పూజిత సత్యపాలుడు ॥రా॥
శ్రీరాముడు శాంతి నొసగు శాంతిమూర్తి ॥రా॥

# 484

రమ్యమైన నామము శ్రీరామ నామము పలుక పలుక
పరవశింపజేయు నీ నామము ॥ర॥
తేనెలొలుకు నామము శ్రీరామ నామము తలవ తన్మయత్వ
మొసగు నీ నామము ॥ర॥
నీ నామస్మరణే చాలునయ్యా సరోజాక్షి మన్నించి మది నిలువు
మైథిలినాథ ॥ర॥

## 485

నమో నమో శ్రీరామా నమో నమో ॥న॥
సాష్టాంగము చేసేము సంరక్షించుము సర్వపాలక ॥న॥
దండాలు పెట్టేము దయచూడుము ధర్మపాల ॥న॥
పాదాలు పట్టేము పాలించుము పాపహర ॥న॥
సమర్పించేము సరోజ పుష్పాలు సర్వమంగళం ॥న॥

## 486

శ్రీరామా ఎక్కడున్నావయ్యా నీ వెక్కడున్నావయ్యా ॥శ్రీ॥
ఎగిరి ఎగిరి ఎంత ఎగిరినా అందుకోలేకున్నాము ॥శ్రీ॥
హనుమంతు నడిగితే హృదయములో దాగున్నాడంటాడు ॥శ్రీ॥
శబరమ్మ నడిగితే తన మనమున దాగావంటుంది ॥శ్రీ॥
నా మనమున నిలిచేదెప్పుడు నా హృదయములో దాగేదెప్పుడు ॥శ్రీ॥
సరోజాక్షా సర్వదా నిను తలచేమయ్యా మా మనవిని
వినవయ్యా ॥శ్రీ॥

## 487

పరుగు పరుగున రావా పట్టాభిరామా పలుమారు పిలచేము
పరుగెత్తి రావా ॥ప॥
భక్తులంతా నిను పిలిచి పరవశింపలేదా నా పిలుపు
వినదాయె నా దివ్యమూర్తి ॥భ॥ప॥
దివ్యతేజుడవయ్యా ధర్మపాలుడవయ్యా నిన్ను నమ్మానయ్యా
సరోజాక్ష రామ ॥ప॥

# 488

రామప్రభో శ్రీరామప్రభో మము రక్షింపుము శ్రీరామప్రభో ॥రా॥
రామప్రభో శ్రీరామప్రభో మము కరుణింపుము శ్రీరామప్రభో ॥రా॥
రామప్రభో శ్రీరామప్రభో మము దయతోచూడుము
శ్రీరామ ప్రభో ॥రా॥
రామప్రభో శ్రీరామప్రభో మము పాలింపుము శ్రీరామప్రభో ॥రా॥
రామప్రభో శ్రీరామప్రభో మా మొరాలింపుము శ్రీరామప్రభో ॥రా॥
రామప్రభో శ్రీరామప్రభో మము విడువకుము శ్రీరామప్రభో ॥రా॥
రామప్రభో శ్రీరామప్రభో నిను నమ్మాము శ్రీరామప్రభో ॥రా॥
రామప్రభో శ్రీరామప్రభో సరోజపూజిత శ్రీరామప్రభో ॥రా॥
రామప్రభో శ్రీరామప్రభో సదా నమ్మేలు శ్రీరామప్రభో ॥రా॥

# 489

స్మరణ స్మరణ శ్రీరామ స్మరణ మము సంరక్షింపే
శ్రీరామ స్మరణ ॥స్మ॥
శ్రీరామ సీతాపతి కోదండపాణి అనాధరక్షక జానకీ పతి
దుష్టశిక్షక మైధిలినాధా ధర్మప్రభూ అని ॥స్మ॥
శ్రీరామా దశరధతనయా కౌసల్యకుమార లక్ష్మణప్రియ
భరతప్రాణ అంజనేయపూజిత భక్తపాల అని ॥స్మ॥
శ్రీరామ నీలమేఘశ్యామ అజానుబాహు సుందరాకారా
సరోజాక్షా సర్వేశ్వర సంరక్షింపుమా అని ॥స్మ॥

## 490

చేతులు జోడించి దండాలు పెట్టేను మమ్ము మన్నించుమా
మైథిలి నాథా ॥వే॥
పరమ పావనుని పాదాలు పట్టేము మమ్ము పాలించుమా
పట్టాభిరామా ॥ప॥ వే॥
సరోజ పుష్పాల మాలలు వేసేము మమ్ము పాలించుమా
సర్వపాలక ॥స॥ వే॥
సదా నిన్ను నమ్మి సర్వమర్పించేము మమ్ము పాలించుమా
సర్వేశ్వరా ॥స॥ వే॥

## 491


ఎల్లవేళల ఎన్నోవిధాల నిన్ను ఎంతో వేడేమయ్యా
శ్రీరామచంద్ర శ్రీరామచంద్ర ॥ఎ॥
ఎట్లావేడిన నీకు దయకలుగునో తెలియదు ఎంతని వేడేము
శ్రీరామచంద్ర శ్రీరామచంద్ర ॥ఎ॥
మమ్ము పాలించని మమ్ము కాపాడరావని మాపై దయచూపని
వేడేమయ్యా నిన్ను శ్రీరామచంద్ర శ్రీరామచంద్ర ॥ఎ॥
సర్వపాలకుడవే నీవు సర్వేశ్వరుడవే నీవు సంరక్షించు
శ్రీరామచంద్ర సరోజాక్షరామ ॥ఎ॥

# 492

నీవే మా రాముడివి నీవే శ్రీరాముడివి నీవే మమ్ము బ్రోచేటి
పట్టాభి రాముడివి ॥నీవే నీవే నీవే॥
నిన్నే మేము తలచేము నిన్నే మేము స్మరించేము నిన్నే
మేము పూజించేము ॥నీ॥
నీ నామమే మదిలోనిది నీ రూపమే మా కలలోనిది నీ స్మరణే
మా సర్వస్వము ॥నీ॥
నీ పూజే మా ఆనందము నీ భజనే మా పారవశ్యము
నిను కీర్తింపమటే కలవరము సరోజాక్షా ॥నీ॥

# 493

రామ రామ రామ రామ రామ రామ సీతారామ ॥రా॥
నిను పూజించేము సుగంధపూలతో నిను కొలిచేము
కైవల్యమివ్వని ॥రా॥
నిన్ను తలచేము తన్మయతతో నిను కొలిచేము కైవల్యమివ్వని ॥రా॥
నిను పాడేము పారవశ్యముతో నిను కొలిచేము కైవల్యమివ్వని ॥రా॥
నిను స్మరించేము సరోజాక్షా నిను కొలిచేము కైవల్యమివ్వని ॥రా॥



సీతమ్మ వచ్చెను అయోధ్యకు

## 494

సీతమ్మ వచ్చెను అయోధ్యకు శ్రీరాముని చేపట్టి వచ్చెనమ్మా ॥సీ॥
ఎర్రనీళ్ళు తారండి దృష్టి తీయను పసుపు పసుపుగను
రండి భామలంతా ॥సీ॥
మూడుపట్లూ త్రిప్పి దృష్టి తీయను టెంకాయ తారండి
భామలంతా ॥సీ॥
స్వాగత మివ్వండి సరోజాక్షికి సాష్టాంగాలు చేయండి
సీతారాములకు ॥సీ॥

## 495

ఆనందం ఆనందం అంతులేని ఆనందం ॥ఆ॥
శ్రీరామా నీ నామస్మరణ చేయ కల్గు ఆనందం అంతులేని
ఆనందం ॥ఆ॥
నీ నామస్మరణ చేయ కల్గె శబరికి ఆనందం అంతులేని ఆనందం ॥ఆ॥
నీ నామస్మరణ చేయ కల్గు భక్తులకు ఆనందం
అంతులేని ఆనందం ॥ఆ॥
సరోజాక్షుని నామమే సర్వజనులకు సదా ఆనందం
అంతులేని ఆనందం ॥ఆ॥

## 496

నన్ను పాలింప పావనరాముడు ఎప్పుడు వచ్చునో కదా
నాపై ఎప్పుడు కృపచూపునో కదా ॥న॥
కావు కావయ్యా అని కరుణచూపవా అని కనికరించు స్వామి అన ॥న॥
తప్పులు క్షమించయ్యా దయచూపవా ధర్మపాలుడవే
స్వామి అన ॥న॥
సదా స్మరించేమయ్యా సంరక్షించవా సరోజాక్షరామ స్వామి అన ॥న॥

## 497

ఎచ్చటి వాడమ్మా మా రాముడు ఎంతటి వాడమ్మా ॥ఎ॥
సూర్యవంశుడమ్మా మా రాముడు రణధీరుడమ్మా ॥ఎ॥
రఘువంశుడమ్మా మా రాముడు వీరాధివీరుడమ్మా ॥ఎ॥
ఎంతటివాడమ్మా మా రాముడు ఏమి చేసెనమ్మా ॥ఎ॥
ఆజానుబాహుడమ్మా మా రాముడు అయోధ్యపాలుడమ్మా ॥ఎ॥
నీలమేఘుడమ్మా మా రాముడు సీతావల్లభుడమ్మా ॥ఎ॥
వల్కధారియమ్మా మా రాముడు దుష్టశిక్షకుడమ్మా ॥ఎ॥
శాంతభావుడమ్మా మా రాముడు భక్తపాలుడమ్మా ॥ఎ॥
సత్యసంధుడమ్మా మా రాముడు సరోజ పూజితడమ్మా ॥ఎ॥

## 498

పూలను తెచ్చి పదములు పట్టి పావనమూర్తికి పూజలు చేయండి
రామ రామని స్మరణలు చేయండి ॥పూ॥
రామ రామ సీతారామా నీవే కదా మా పెన్నిధని ॥పూ॥
రామ రామ సీతారామా నీవే కదా మా దైవానివని ॥పూ॥
సరోజాక్షా శ్రీరామా సీతాపతి శ్రీరామా సర్వమంగళం
శ్రీరామా అని ॥పూ॥

## 499

కనకన రుచిరా శ్రీరాముని ఘనత వినగ రుచిరా ॥క॥
తలవ తలవ రుచిరా శ్రీరాముని రామ రామ అన రుచిరా ॥క॥
రాముని పూజించ రుచిరా శ్రీరాముని పాదాలు పట్ట రుచిరా ॥క॥
రాముని భజించ రుచిరా శ్రీరాముని పొగడ పొగడ రుచిరా ॥క॥
రామునికి నమస్కరించ రుచిరా శ్రీరాముని సరోజాక్షునన రుచిరా ॥క॥

## 500

దాసులము నీ పావన[illegible] రామ నిన్నే నమ్మిన [illegible] ॥రా॥

భక్తిని కోరి భజనలు చేసి పారవశ్యము పొందె ॥రా॥

స్మరణము కోరి సంకీర్తన చేసి సంతోషము పొందె ॥

సరోజాక్షి నీకు పూజలు చేసి హారతులిచ్చి బ్రహ్మానందం పొందె ॥రా॥

## 501


రామ పాదాలు పట్టిన సీతమ్మతల్లి పాదధూళి ఇవ్వవా
నేను తలదాల్చను ॥రా॥

రామ పాదాలు పట్టిన అహల్యతల్లి పాదధూళివ్వవా
నేను తలదాల్చను ॥రా॥

రామపాదాలు పట్టిన గుహరాజా పాదధూళివ్వవా
నేను తలదాల్చను ॥రా॥

రామ పాదాలు పట్టిన అంజనేయా పాదధూళివ్వవా
నేను తలదాల్చను ॥రా॥

నేను నీ భక్తురాలినే సరోజాక్షి నా తలమీద రాల్చవా
నీ పాదధూళి ॥రా॥



# తప్పు ఒప్పుల పట్టిక

| | | | | |
|---|---|---|---|---|
| 8 | | 10 | భజనలో తన్మయత్వం ఒకసారివాలు | |
| | | | పాటలు : | |
| 1 | 1 | 4 | మూషక | మూషిక |
| 3 | 2 | 12 | దళ సంపూజిత | దళముల పూజిత |
| 4 | 2 | 38 | విభీషణ రక్ష | విభీషణ రక్ష |
| 5 | 2 | 49 | పాలిటి | పాలిత |
| 17 | 31 | విదరి చరణము తర్వాత కలుపుకొనవలసినది | | |
| | | శ్రీరాముని సోదరునిగా చేరిన నీభాగ్యమేమని | | |
| | | పొగడగలను ॥ఏ॥ | | |
| | | ఏమిపూజలు చేసితివమ్మ శబరి తల్లి | | |
| | | శ్రీ రాముని భక్తులలో నిను చేర్చబడిన నీభాగ్యమేమని | | |
| | | పొగడ వలయు ॥ఏ॥ | | |
| | | ఏమి పూజలు చేసితివయ్యా హనుమంతా | | |
| | | శ్రీరాముని హృదయంలో చేరిపోవ నీ భాగ్యమేమని | | |
| | | పొగడవలయు ॥ఏ॥ | | |
| 23 | 44 | 5 | పారిలక | పాలక |
| 23 | 44 | 7 | రశరథరాము | దశరథరాము |
| 24 | 45 | 9 | వింబిన | ఎంబిన |
| 25 | 47 | 2 | వేడి | విడువను |
| 27 | 50 | 3 | నహరాజు | గుహరాజు |
| 32 | 59 | 5 | శృంగార వందన | శృంగార వదన |
| 34 | 63 | 2 | వనోజాక్షి | వనజాక్షి |

| పాట సంఖ్య | పేజీ సంఖ్య | పాటలో పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 37 | 71 | 7-12 | ఈ పంక్తులు లేవు | 7 నుండి 12 పంక్తి వరకు 72వ పాటలో కలిసినవి |
| 39 | 74 | 5 | ఏమి | ఏలి |
| 39 | 74 | 9 | వాలి చంపి | వాలిని చంపి |
| 40 | 76 | 8 | రత్నాలిన్ని | రత్నాలన్ని |
| 41 | 77 | 4 | రఘువంశ్య | రఘువంశ |
| 43 | 84 | 7 | సరోజపూజిత | శ్రీరామ |
| 43 | 85 | 2 | కలవరమాయె నన్ను | కలవరమాయెను |
| 44 | 87 | 2 | వేదికలేని | వెదకలేని |
| 47 | 94 | 5 | జోలలు పాడు | జోలలు పాడి |
| 48 | 96 | 9 | సరోజాక్షని | సరోజాక్ష |
| 50 | 101 | 1 | సీతరామ | సీతారామ |
| 50 | 102 | 3 | దీవెన లొసగ | ఈ మాటలు అవసరము లేదు |
| 50 | 102 | 4 | ప్రార్థన లందుకో పావన రామ | ఈ మాటలు అవసరము లేదు |
| 53 | 109 | 5 | సింహాసనము నవగ | సింహాసనమున సగ |
| 53 | 109 | 7 | పట్టిగ | పట్టుగ |
| 54 | 111 | 9 | పుణ్యరాశ్నియని | పుణ్యరాశిని |
| 55 | 114 | 6 | వేదము | వీడము |
| 58 | 122 | 12 | లేదు | రాముడయ్య రాముడు ధర్మ సంస్థాపకుడు రాముడు |

| పుట సంఖ్య | పాట సంఖ్య | పాటలో పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 58 | 122 | 13 | లేదు | రాముడయ్య రాముడు సరోజ పూజితుడు రాముడు |
| 64 | 136 | 2 | నా మనస్సు | నా మనస్సున |
| 71 | 148 | 7 | భక్తులారా | భక్తులంతా |
| 71 | 148 | 9 | శ్రద్ధగత లవంది | శ్రద్ధగ తలవంది |
| 71 | 150 | 2 | శ్రీరాముడురా | శ్రీరాముడు |
| 72 | 152 | 2 | ఈ అయోధ్యపాలక | అయోధ్య పాలక |
| 94 | 199 | 5 | గంగం | గణగణ |
| 95 | 202 | 3 | తొలికించావు | లాలికించావు |
| 96 | 205 | 11 | సరోజ పూలలో | సరోజ పూలతో |
| 98 | 201 | | 201 | 210 |
| 101 | 218 | 9 | సమర్పించిన | సమర్పించి |
| 101 | 219 | 8 | లేదు | సీతాపతియే కదా మము కరుణించేది |
| 101 | 219 | 9 | లేదు | సరోజ పూజితుడే కదా |
| 112 | 246 | 6 | వేగ | సదా |
| 112 | 246 | 8 | వేగ | సదా |
| 128 | 286 | 5 | నిలుపుకో | |
| 134 | 296 | 4 | కలుగగా | కలుగునుగా |
| 135 | 299 | 1 | కౌసల్య శ్రీరామ | కౌసల్యతనయశ్రీరామ |
| 136 | 301 | 3 | సుమాలను | కుసుమాలను |
| 138 | 305 | 8 | నీతే | నీవే |
| 144 | 323 | 6 | కట్టును | కట్టెను |

| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
|---|---|---|---|---|
| 153 | 346 | 6 | [illegible] | [illegible] |
| 155 | 352 | 1 | [illegible] | [illegible] |
| 157 | 357 | 9 | [illegible] | [illegible] |
| 158 | 359 | 5 | [illegible] | [illegible] |
| 161 | 367 | 1 | శ్రీ రా[illegible]యరా[illegible] | శ్రీ [illegible]యరామ |
| 161 | 367 | 5 | [illegible] | నన్ను తెలియలేని [illegible] రామ [illegible] |
| 167 | 381 | 2 | రామా | మా |
| 173 | 395 | 11 | మంగళుడు | సర్వమంగళుడు |
| 177 | 405 | 3 | అమృత్ | అమృత |
| 181 | 412 | 4 | మనరక్షణ | మన రక్షణ |
| 188 | 431 | 3 | అలసటాయెనయ్యే | అలసటాయెనయ్యా |
| 195 | 449 | 7 | పుష్పాల | సరోజ పుష్పాల |
| 197 | 454 | 7 | నే సాష్టాంగాలు వేసే రాముడు | నన్ను ఏలేటి రాముడు |
| 197 | 454 | 8 | లేదు | సరోజపూజితరాముడు నే సాష్టాంగము వేసే రాముడు |
| 199 | 461 | 4 | రామ | రామ రామ |
| 204 | 473 | 2 | కమలా | కమల |
| 206 | 479 | 4 | శిష్టపరిపాలన | శిష్ట పరిపాల |
| 215 | 497 | 8 | కాంతభావుడమ్మ | కాంత స్వభావుడమ్మ |